★★★★★★
ఆంధ్రజ్యోతి
20 అమరావతి కృష్ణా
బుధవారం 16 ఆగస్టు 2017


ప్రసంగిస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి యనమల రామకృష్ణుడు



ఉజ్వల భవిష్యత్

- జిల్లాలో వ్యవసాయానికి మరింత ప్రాధాన్యం
- పోర్టుతో పారిశ్రామికాభివృద్ధి
- ఉపాధి అవకాశాలు పెంపు
- సమష్టి కృషితో ప్రగతి
- మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం
- స్వాతంత్ర్య వేడుకలో మంత్రి యనమల

9 లో


మచిలీపట్నం పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జెండా ఆవిష్కరణ చేస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి యనమల రామకృష్ణుడు, చిత్రంలో మంత్రి రవీంద్ర, డిప్యూటీ స్పీకర్ బుద్ధప్రసాద్, చైర్‌పర్సన్ అనురాధ, కలెక్టర్ లక్ష్మీకాంతం, ఎస్పీ త్రిపాఠి తదితరులు



గౌరవ వందనం చేస్తున్న ఏఆర్ పోలీసులు

చిగురించని
వనం-మనం


- నాయకుల ఆర్భాటం...సంరక్షణ చర్యలు శూన్యం
- రోడ్ల విస్తరణలో మొక్కల నరికివేత
- విమర్శలకు గురవుతున్న పథకం

3 లో





నందిగామ ఏఎంసీ చైర్మన్‌గా చిరుమామిళ్ల ప్రమాణ స్వీకారం నేడు



19

కొల్లేటి కట్టుబాటులపై
కలెక్టర్ సీరియస్


ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

- విచారించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశం
- ముసుగు నుంచి బయటపడిన బాధితులు
- విచారణకు రంగంలోకి దిగిన పోలీసు, రెవెన్యూ

కొల్లేటిలంక గ్రామాల్లో కుల, గ్రామ కట్టుబాటుల ముసుగులో మండవల్లి మండలం కొవ్వాడలంక గ్రామంలో పెద్దల పెత్తనం శీర్షికతో మంగళవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై కలెక్టర్ లక్ష్మీకాంతం తీవ్రస్థాయిలో స్పందించారు. తక్షణమే విచారించాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని,పేదలను హింసిస్తున్న పెద్దలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.


విచారణకు హాజరైన కొవ్వాడలంక గ్రామ కుల పెద్దలు

19



తిరుపతిలో త్రివర్ణ శోభ





స్వతంత్ర స్ఫూర్తితో మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. తిరుపతి వేదికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు అంబరాన్నంటాయి. పోలీసు, ఎక్సైజ్, సైనిక్ స్కూలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు, రెడ్‌క్రాస్, మాజీ సైనిక బృందాల కవాతుతో ఎస్వీయూనివర్శిటీ స్టేడియం కొత్త శోభను సంతరించుకుంది. సంప్రదాయ నృత్యాలు, వాహన విన్యాసాలు ప్రేక్షకులను అలరించాయి.



చిగురించని వనం-మనం

● నాయకుల ఆర్భాటం...సంరక్షణ చర్యలు శూన్యం
● రోడ్ల విస్తరణలో మొక్కల నరికివేత ● విమర్శలకు గురౌతున్న పథకం

(ఆంధ్రజ్యోతి, గుడివాడ)

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం సంకల్పించిన వనం-మనం కార్యక్రమం నేతల ప్రారంభ ఆర్భాటానికే పరిమితమవుతోంది. తదుపరి నాటిన మొక్కలపై కనీసం శ్రద్ధ వహించకపోవడంతో పెరుగుతున్న మొక్కల లెక్కలు తేలడం లేదు. పెద్దఎత్తున మొక్కలు నాటినట్లు నివేదికలు చెబుతున్నా వాస్తవానికి వాటి అడ్రస్ తెలియడం లేదు. జిల్లావ్యాప్తంగా అటవీశాఖ వనం - మనం కార్యక్రమానికి 40 లక్షల మొక్కలను సిద్ధం చేసింది. ఇందులో ఇప్పటికే 7 నుంచి 8 లక్షల మొక్కలు నాటినట్లు గణాంకాలు చెబుతున్నాయి. మరోవైపు ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా 11.02 కోట్ల మొక్కలు పంపిణీ జరిగినట్లు లెక్కలున్నాయి. ఇందులో ప్రధానంగా పేపర్ మిల్లులు సుబాబుల్ తదితర రకాల మొక్కలను పంపిణీ చేశాయి. జిల్లాలోని మున్సిపాలిటీలు, మండలాల్లోని గ్రామ పంచాయతీల్లో సైతం 80 శాతానికి పైగా మొక్కలు కనిపించవు. ప్రభుత్వం రూపొందించిన కార్యక్రమానికి అనుగుణంగా రాజకీయ నాయకులు, అధికారులు ఆర్భాటం చేసి మొక్కుబడిగా మొక్కలు నాటడం తదుపరి కార్యాచరణ గాలికి వదిలేయడంతో దాదాపు 80 శాతానికి పైగా పట్టణ, గ్రామాల్లో నాటినట్టు చెబుతున్న మొక్కలు ఎక్కడా కనిపించవు. అటవీ శాఖ, ప్రైవేట్ ఏజెన్సీస్ అష్టకష్టాలు పడి మొక్కలు పెంచి సరఫరా చేస్తున్నా పెంపకం విధానంలో ఎటువంటి పారదర్శకత లేదు. నాటిన మరుసటి రోజుకే మొక్కలు కనిపించకుండా పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. ప్రైవేట్ ఏజెన్సీలు కాంట్రాక్ట్ పద్ధతిలో చేపడుతున్న మున్సిపాలిటీల్లోని గ్రీనరీలు సైతం నూరుశాతం ఫలితాలు ఇవ్వడం లేదు.

విస్తరణలో మాయం

గతంలో పెద్ద ఎత్తున ఉద్యమంలా నాటిన మొక్కలు పెరిగి నీడనిచ్చే సమయంలో రోడ్ల విస్తరణ పేరిట 60 శాతానికి పైగా అంతరించిపోయాయి. గుడివాడ మెయిన్ రోడ్డులలో అనేక వందల మొక్కలు రోడ్ల విస్తరణలో నాశనమయ్యాయి. వాటి స్థానంలో మళ్ళీ మొక్కలు నాటిన పాపాన పోలేదు. ప్రభుత్వ శాఖల సమన్వయం, గణాంకాలకు అనుగుణంగా సంరక్షణపై దృష్టి పెడితేనే వనం - మనం విజయవంతమవుతుంది.


పంపిణీకి సిద్ధంగా ఉన్న మొక్కలు

మచిలీపట్నం మెయిన్‌రోడ్డులోని గ్రీనరీ ఆకర్షణీయంగా ఉండగా గుడివాడ డివైడర్‌ల మీద గ్రీనరీ మట్టికొట్టుకుపోతోంది. గతంలో అనేకసార్లు ఇక్కడ మొక్కల పెంపకం చేపట్టినా ఫలితాలు శూన్యం. ప్రస్తుతం ప్రైవేట్‌సంస్థ గ్రీనరీ పెంపకం దిశగా చర్యలు చేపడుతోంది. పట్టణ, గ్రామాల్లోని ప్రభుత్వ సంస్థల్లో సైతం వనం - మనం డొల్లతనంగా తయారైంది. అక్కడ సంరక్షకులు ఉన్నప్పటికీ మొక్కలను గాలికి వదిలేయడంతో అవి ఎండిపోతున్నాయి. ఫలితంగా వనం - మనం లక్ష్యం ఎక్కువశాతం నీరుగారుతోంది.

సమన్వయ లోపం

వనం - మనం కార్యక్రమంలో ప్రధానంగా సమన్వయ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ప్రభుత్వం పిలుపునందుకొని కార్యక్రమాలు జరిపిన రోజు ఉన్న ఆర్భాటం తదుపరి కనిపించడం లేదు. ఉదాహరణకు విద్యాశాఖతోపాటు రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర ప్రభుత్వ శాఖలు వనం - మనంలో తమ లక్ష్యాలను అధిగమిస్తున్నట్టు చెప్పుకుంటున్నా వాస్తవంలో అలా జరగడం లేదు. ఉదాహరణకు పాఠశాలలో మొక్కలు నాటిన అనంతరం వాటి పోషణపై సంబంధిత శాఖ సూచనలు ఇస్తే ఉపయోగం ఉంటుంది. అలాగే జిల్లా విద్యా శాఖ ఆయా పాఠశాలలో నాటిన మొక్కలు, వాటి సంరక్షణపై గణాంకాలపరంగా దృష్టి పెడితే కొంతమేర అయినా ఫలితం ఉంటుంది. అలాగే పంచాయతీరాజ్, గ్రామ సచివాలయాల్లో నాటే మొక్కలపై దృష్టి పెట్టాల్సి ఉంది. ఇవి జరగకపోవడం వలన మొక్కల పంపిణీ సంఖ్య ఆర్భాటంగా కనిపిస్తున్నా సంరక్షణ విషయంలో పూర్తి నిర్లక్ష్యం నెలకొని ఉంది.

స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం....

జిల్లావ్యాప్తంగా అనేక స్వచ్ఛంద సంస్థలు, దాతలు, పర్యావరణ పరిక్షణ కోసం కృషి చేస్తున్నాయి. గతంలో అనేక సంస్థలు, వ్యక్తులు వ్యయ ప్రయాసల కోర్చి మొక్కల పెంపకానికి దోహదపడ్డారు. అనేకచోట్ల వేల సంఖ్యలో ట్రీగార్డుల ఏర్పాటు సంరక్షణకు కూలీలను పెట్టడం లాంటి కార్యక్రమాలకు సాయం అందించారు. ప్రస్తుతం వనం - మనంలో కొన్నిచోట్ల స్వచ్ఛంద సంస్థలను ప్రభుత్వ శాఖలు సక్రమంగా ఉపయోగించుకోలేక పోతున్నాయి. ఫలితంగా వనం- మనం మొక్కలు చిగురులు తొడగకుండానే మాడిపోతున్నాయి. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను, స్వచ్ఛంద సంస్థలను సమన్వయపరచగలిగితే నాటిన మొక్కల్లో కనీసం 50 శాతమైనా దక్కించుకునే అవకాశాలు ఉంటాయి. అలాగే జిల్లావ్యాప్తంగా వనం - మనంలో నాటిన మొక్కల పరిశీలన ఆరా తీయడానికి ఒక ప్రత్యేక బృందాన్ని కూడా నియమిస్తేనే ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయి. ఇప్పటికైతే వనం - మనం కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతం కావడం లేదనే చెప్పవచ్చు. దీనిని ప్రత్యేక కార్యక్రమంగా అధికారులు చిత్తశుద్ధితో దృష్టిపెట్టగలిగితే భవిష్యత్‌లో వనం - వనం ద్వారా పచ్చదనం పరిఢవిల్లుతుంది.

స్వాతంత్ర్యానంతర తొలి 'పది' బ్యాచ్ విద్యార్థికి సన్మానం


భట్లు నాగమల్లేశ్వరరావును సత్కరిస్తున్న హైస్కూల్ అధ్యాపకులు, ప్రజాప్రతినిధులు

ముదినేపల్లి: దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనం తరం ముదినేపల్లి మండలం పెద గొన్నూరు గ్రామంలో జిల్లాబోర్డు హైస్కూల్‌లో తొలి పదవ తరగతి బ్యాచ్ విద్యార్థి భట్టు నాగ మల్లేశ్వరరావు (80)ను ఆ హైస్కూల్ ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. అయన ఆ గ్రామంలోని వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ వ్యవస్థాపకులు కూడా. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయనను సర్పంచ్ నాగిరెడ్డి లలితకుమారి, కలిదిండి ఏఎంసీ డైరెక్టర్ బత్తుల వసంతరావు, హెచ్.ఎం. కె.నాగేశ్వరరావు, టీడీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి పరసా ఏడుకొండలు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు యార్లగడ్డ గంగయ్య సత్కరించారు.

అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి


కూచిపూడి లో జెండా వందనం చేస్తున్న కూచిభొట్ల తదితరులు

కూచిపూడి: దేశాభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కూచిపూడి నాట్యారామ ఛైర్మన్, సిలికానాంధ్ర అధ్యక్షుడు కూచిభొట్ల ఆనంద్ పేర్కొన్నారు. కూచిపూడి సంజీవని వైద్యశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రముఖ నాట్యాచార్యులు, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత వేదాంతం రాధేశ్యామ్ జెండాను ఆవిష్కరించారు. ఎంపీటీసీ సభ్యులు కావూరి భానుమూర్తి, కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర కళాపీఠం ప్రిన్సిపాల్ వేదాంతం రామలింగశాస్త్రి, జడ్పీ పాఠశాల హెచ్‌ఎం జగదీశ్వరరావు, బెల్లంకొండ వెంకటేశ్వరరావు, చిమటా రాఘవేంద్రరావు, పామర్తి శివకుమార్, పాల్గొన్నారు.

కాపుల అభివృద్ధికి సహకరించండి


ఛైర్మన్ రామాంజనేయులును కలిసి వినతిపత్రం అందిస్తున్న మండల కాపు నాయకులు

ఎ.కొండూరు: ఎ.కొండూరు మండల కాపు సంక్షేమ అభి వృద్ధికి సహకరించాలని అఖిల భారత కాపు సమాఖ్య మండల నాయకులు రాష్ట్ర కాపు కార్పోరేషన్ ఛైర్మన్ చలమలశెట్టి రామాంజనేయులును విజయ వాడలో ఆయన కార్యాలయం లో కలిసి వినతిపత్రం అంద జేశారు. ముఖ్యంగా ఎ. కొండూరు మండలానికి కాపు విద్యోన్నతి పథకం ద్వారా సహాయాన్ని అందించడంతో పాటు బ్యాంక్ రుణాలు, కాపు భవన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో మండల కాపుసంఘం నాయకులు శ్రీనివాసరావు, నాగరాజు, అక్కసాని రంగారావు, నరసింహారావు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఆశించిన అభివృద్ధి

స్వాతంత్ర్య దిన వేడుకల్లో జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ



జడ్పీలో జెండావిష్కరణ చేస్తున్న ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ

మచిలీపట్నం టౌన్ : గ్రామసీమల్లో తెలుగుదేశ ప్రభుత్వ హయంలో ఆశించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతన్నాయని జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ అన్నారు. జిల్లా పరిషత్‌లో స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా జెండా ఎగురవేసి ప్రసంగించారు. సాంకేతికపరంగా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నమన్నారు. కార్యాక్రమంలో సీఈవో ఎన్.వి.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో కలెక్టర్ బి.లక్ష్మీకాంత జాతీయ జెండాను గురువవేసి ప్రసంగించారు. ఉద్యోగులందరూ సేవా దృకపథంతో పని చేయాలన్నారు. కార్యాక్రమంలో జేసీ-2 మార్కొండేయులు, డీఆర్‌వో ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఏవో మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి, డీపీఆర్వో కార్యాలయంలో ఎం. భాస్కరనారాయణ జాతీయ జెండా ఎగుర వేశారు. విజయవాడ డివిజన్ పౌర సంబంధాల అధికారి ఎస్వీ మోహనరావు, ఏపీఆర్వో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛభారత్

గుడ్లవల్లేరు: స్పందన, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం గుడ్లవల్లేరు రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. గుడ్లవల్లేరు రైల్వే ప్లాట్‌పాం ఊచ్చి చెత్తను ఎత్తివేశారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసేందుకు డస్ట్‌బిన్‌ను స్పందన వాకర్స్ అసోసియేషన్ ద్వారా స్టేషన్ మాస్టర్‌కు అందజేశారు. అలానే విన్నకోట ఎస్‌పి కాలనీలో 1వ తరగతి నుంచి 6వ తరగతి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, పెన్నులు, స్కేల్‌లను గద్దె సోమరాజు ఆర్థిక సహాయంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పందన వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్తి శివకుమార్, కార్యదర్శి సి. ఈశ్వరరావు, కోశాధికారులు రామలక్ష్మీనారాయణ, సభ్యులు తుమ్మల పట్టాభి సీతారామయ్య, పెంటపాటి చిట్టిబాబు, గద్దె సోమరాజు, రవికుమార్, జంగం సతీష్‌కుమార్, బొప్పన సురేష్, వీరన్న పాల్గొన్నారు.

సినిమాలు

చల్లపల్లి: సాగర్: లై, **కోమల:** నేనే రాజు నేనే మంత్రి, **కమల్:** జయ జానకి నాయక, **అవనిగడ్డ: వెంకటేశ్వర:** జయ జానకి నాయక, **రామకృష్ణ:** లై

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: ఆగస్టు 19 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: ఆగస్టు 17న

(ఆగస్టు 16వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

దివిసీమలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

- వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం
- మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములకు ఘననివాళి
- ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండా ఆవిష్కరించిన నేతలు, అధికారులు



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగిస్తున్న న్యాయమూర్తి శ్రీనివాసరావు

అవనిగడ్డ: దివిసీమలో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో ఆయా శాఖల అధిపతులు, పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు జెండా ఆవిష్కరణ నిర్వహించి చిన్నారులకు మిఠాయిలు పంచారు. స్థానిక ఇందిరాచౌక్‌లో టీడీపీ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. ఎంపీపీ బి.కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, మత్తి శ్రీనివాసరావు, బచ్చు వెంకటనాథ్ ప్రసాద్ పాల్గొన్నారు. వైసీపీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ గావించారు. సింహాద్రి వెంకటేశ్వరరావు, నలుకుర్తి పృథ్వీరాజ్, బీసాబత్తిన విజయలక్ష్మి పాల్గొన్నారు. స్థానిక కోర్టుల ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాత్ముని చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అందె శ్రీరామకృష్ణమూర్తి, సీనియర్ న్యాయవాదులు మండవ వెంకటేశ్వరరావు, మత్తి వెంకటేశ్వరరావు, వల్లభనేని రామారావు, పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. జనసేన కార్యకర్త రాయపూడి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో స్థానిక ఫైర్‌స్టేషన్ వద్ద మహాత్మాగాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాముల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక రాజీవ్ చౌక్‌లో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మత్తి శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ ఇల్లా రవి, ప్రిన్సిపాల్ సనకా నాగమునేశ్వరరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. బీజేపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చిరువోలు బుచ్చిరాజు, దేసు మోహనరావు పాల్గొన్నారు.

త్యాగధనులు సదాస్మరణీయులు

భారతావనికి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేసిన త్యాగధనులు సదాస్మరణీయులని ఎంపీపీ బి.కనకదుర్గ కొనియాడారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మండల పరిషత్ కార్యాలయాల ఆవరణలో ఎంపీపీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రతిభా పురస్కారాలు పొందిన పదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను ఎంపీపీ పంపిణీ చేశారు. 2016 జరిగిన పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన కె.కృష్ణ (నారాయణ పాఠశాల), వి.లిఖిత, డి.గీతాశ్రీ (చైతన్య టెక్నో పాఠశాల), ఎం.గాయత్రి, డి.సౌమ్య (ఇండియన్ స్ప్రింగ్స్), కందుల గోపిరాజు (గురుకుల పాఠశాల -పులిగడ్డ)లకు ప్రతిభా పురస్కారాలు లభించాయి. జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు రాణి ధనలక్ష్మి, గాజుల మురళీకృష్ణ, ఎంపీడీవో సునీతాశర్మ, ఎంఈవో ఎస్.శివశంకరరావు పాల్గొన్నారు. స్థానిక పీఏసీఎస్ కార్యాలయం వద్ద సొసైటీ అధ్యక్షుడు మాదివాడ వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరించారు.

పులిగడ్డ గురుకులంలో...

పులిగడ్డ గురుకుల విద్యాలయంలో సర్పంచ్ మండలి లక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ జి.వెంకటేశ్వరరావు, వ్యాయామోపాధ్యాయుడు గుంటూరు వీరబాబు, విద్యార్థులు పాల్గొన్నారు. వేకనూరు అక్కారావు ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం పర్చూరి యుగంధర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సర్పంచ్ చాట్రగడ్డ నాంచారమ్మ వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ చాట్రగడ్డ నాంచారమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉపసర్పంచ్ తుంగల మురళీకృష్ణ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు..

చల్లపల్లి: చల్లపల్లి ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి, తహసీల్దార్ బి.భిక్షారావు, సీఐ జనార్ధనరావు, ఎస్సై దాడి చంద్రశేఖర్, సబ్‌రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ఎంఈవో వి.మురళీకృష్ణలతోపాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. మండల కార్యాలయ ఆవరణలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎండీవో పి.వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ తాతా భాగ్యలక్ష్మి, గోవాడ పావని, బెల్లంకొండ శారదాదేవి, మధిర సక్కుబాయి పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో డీటీ సతీష్, సీనియర్ అసిస్టెంట్ నీలిమ, ఆర్ఐ కిరణ్మయి, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు. ఎస్సార్‌వైఎస్పీ కళాశాలలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు అడపా గురవయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేయగా, కార్యదర్శి బుల్లా కిషోర్, ప్రిన్సిపాల్ టి.సాంబశివరావు పాల్గొన్నారు. నూకలవారిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో పూర్వ విద్యార్థులు, కస్తూరిబా ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకట రామారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి.

తెలుగు లోగిలి సంస్థ వ్యవస్థాపకులు పేర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలోని సంస్థ ప్రతినిధులు స్థానిక ఆదరణ అనాథ వృద్ధాశ్రమంలోను, చల్లపల్లిలో రోడ్డు వెంబడి నివసిస్తున్న సంచార జాతుల వారికి మిఠాయిలు పంచారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వృద్ధాశ్రమంలో వృద్ధులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అడపా రాంబాబు, ప్రేమ్‌సాగర్, యన్నం చంద్రయ్య, కిరణ్ పాల్, పఠాన్ కరీముల్లాఖాన్, సోమిశెట్టి శివ, కామిశెట్టి శివనాగేశ్వరరావు, మల్లేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



చల్లపల్లిలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు

ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాలు..

నాగాయలంక: ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జడ్పీటీసీ కన్నా నాగరాజు, ఎంపీడీవో ఏ.ఎల్.ఆర్.కె.ప్రసాద్ పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్.నరసింహారావు, మర్రిపాలెంలో ఇరిగేషన్ కార్యాలయంలో డీసీ చైర్మన్ అంబటి లక్ష్మణ ప్రసాద్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఏఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, టీసీలు, సిబ్బంది పాల్గొన్నారు. స్వచ్ఛ నాగాయలంక కార్యకర్తల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆర్యవైశ్య ప్రముఖులు చిట్టా సాంబశివరావు ఆవిష్కరించారు. పోలీసు స్టేషన్‌లో ఎస్సై టి.నాగేంద్రరావు, టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మువ్వన్నెల పతాకాన్ని ముంగి సూర్యప్రకాశరావు ఎగురవేశారు. బలుసుపల్లి శ్రీనివాసరావు, పలువురు దర్జీలు పాల్గొన్నారు. జడ్పీ పాఠశాలలో జాతీయ పతాకాన్ని హెచ్ఎం పద్యాల వెంకట నాగేశ్వరరావు ఆవిష్కరించారు. గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

తిరంగా యాత్ర..

కోడూరు: లింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 100 మీటర్ల పొడవు ఉన్న జాతీయ పతాకంతో తిరంగా యాత్ర నిర్వహించారు. కోడూరు ప్రధాన సెంటర్‌లో కాంగ్రెస్ నేత, ప్రముఖ న్యాయవాది మత్తి వెంకటేశ్వరరావు, వైసీపీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, పూతబోయిన చినవెంకటేశ్వరరావు, పీఏసీఎస్ కార్యాలయాల వద్ద అధ్యక్షులు కడవకొల్లు శ్రీనివాసరావు, కొక్కిలిగడ్డ శ్రీమన్నారాయణ, రేపల్లె పిచ్చేశ్వరరావు, బడే బాబురావు, బడే వెంకటరమణులు, పీహెచ్‌సీల వద్ద వైద్యాధికారులు నాగభవాని, రూబీన్నా మున్నాఫ్‌లు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మాచర్ల భీమయ్య, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ నారాయణరెడ్డి, ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవో రామదాసు, వివిధ పాఠశాలల్లో హెచ్ఎంలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. వాసవీక్లబ్ క్లబ్ ఆధ్వర్యంలో మద్దాలి ప్రసాద్ నరసింహపురం ప్రధాన రహదారిలో ఉన్న మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాముల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

మోపిదేవి మండలం..

మోపిదేవి : తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జె.విమలకుమారి, మండల కార్యాలయంలో ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, జడ్పీ పాఠశాలలో జడ్పీటీసీ సభ్యుడు మెడబలిమి మల్లికార్జునరావులు జాతీయ జెండాను ఎగురవేశారు. నాగాయితిప్ప పీఏసీఎస్‌లో కేడీసీఎంఎస్ డైరెక్టర్ మురాల సుబ్బారావు, పెదప్రోలులో నాదెళ్ల శరత్ చంద్రబాబు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నాదెళ్ల రమాదేవి, మోపిదేవిలో కె.పూర్ణచంద్రరావులు జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



నాగాయలంకలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణ



100 మీటర్ల జాతీయ పతాకంతో లింగారెడ్డిపాలెం పాఠశాల విద్యార్థుల తిరంగా యాత్ర

అభివృద్ధి, సంక్షేమమే టీడీపీ ధ్యేయం: 'తుమ్మల'

కొడాలి (ఘంటసాల): అభివృద్ధి, సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరిబాబు పేర్కొన్నారు. కొడాలిలో ఉన్న మొవ్వ మార్కెట్ యార్డులో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విభజన కారణంగా డెల్టా ఎడారిగా మారుతున్న తరుణంలో చంద్రబాబునాయుడు ముందుచూపుతో పట్టిసీమను ఏర్పాటు చేసి రైతాంగానికి సాగుపై భరోసా ఇచ్చారన్నారు. తొలుత గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. యార్డు డైరెక్టర్లు కొంతం శాస్త్రులు, రామ్మోహనరావు, వీరఅర్జునరావు పాల్గొన్నారు.

ఘంటసాల మండల కార్యాలయం వద్ద ఎంపీపీ అందె సూర్యభవాని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో వి.టి.రామ్‌కుమార్, అందె జగదీష్, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శివరామకృష్ణ, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై సత్యనారాయణ, కొడాలి, గోగినేనిపాలెం, శ్రీకాకుళం జడ్పీ హైస్కూళ్ల వద్ద జడ్పీటీసీ సభ్యురాలు వరలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

సీఐ మూర్తికి అభినందనలు

అవనిగడ్డ సీఐ ఎస్.వి.వి.ఎస్.మూర్తి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రాలు అందుకున్న నేపథ్యంలో డీఎస్పీ ఖాదర్‌బాషా, సర్కిల్ పరిధిలోని పలువురు ఎస్సైలు, ప్రజాప్రతినిధులు మంగళవారం సీఐను అభినందించారు. -అవనిగడ్డ



సీఐ మూర్తిని అభినందిస్తున్న ఎస్సై మణికుమార్

వీఆర్వోల సంఘం మండల అధ్యక్షుడిగా సాయిబాబు

నాగాయలంక: వీఆర్వోల (గ్రామ రెవెన్యూ అధికారులు) సంఘం మండల కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. స్థానిక సంఘ కార్యాలయంలో వీఆర్వోలు సమావేశమై కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా టి.జి.ఎస్.సాయిబాబు (సంగేగడ్డ), ఉపాధ్యక్షుడుగా జె.నాగదేవ్ (ఏటిమొగ), కార్యదర్శిగా జి.తిరుమలరావు (గణపేశ్వరం), సంయుక్త కార్యదర్శిగా కె.హరిబాబు (నాగాయలంక), కోశాధికారిగా ఎం.శ్రీనివాసరావు (టి.కొత్తపాలెం-2), మరో ఆరుగురిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

పంటకుంటలు.. ఆయకట్టుకు జీవం

పంటకుంటలు ఆయకట్టుకు జీవం పోస్తున్నాయి. 'ఉపాధి' కింద ప్రభుత్వమే పంట పొలాల్లో వీటిని ఉచితంగా తవ్విస్తుండడంతో అన్నదాతలు ఆసక్తి చూపుతున్నారు. అరకొరగా సాగునీరు అందుతున్న శివారు గ్రామాల్లో బహుళ ప్రయోజకారిగా ఉండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాలు కూడా వృద్ధిచెందడంతో పంటకుంటల తవ్వకాలపై మరింత దృష్టిసారించారు.

- భూగర్భ జలాలు వృద్ధి
- రైతుల ఆసక్తి
- బహుళ ప్రయోజనకారిగా..

(మోపిదేవి)

నీరు-చెట్టు పథకంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పంటకుంటలు రైతులకు బహుళ ప్రయోజనాలు చేకూరుస్తున్నాయి. ఉపాధి హామీలో భాగంగా పంట పొలాల్లో వివిధ సైజుల్లో ప్రభుత్వమే ఉచితంగా పంటకుంటలను తవ్విస్తోంది. మండలంలో 50 పంటకుంటలు తవ్వాలని లక్ష్యం నిర్దేశించగా 21 పంటకుంటలు తవ్వారు. ఉత్తర చిరువోలులంక, మెరకనపల్లి, మేళ్ళమర్తిలంక, వెంకటాపురం గ్రామాల్లో ఒక్కొక్కటి, పెదకళ్ళేపల్లిలో 10, పెదప్రోలులో ఏడు పంటకుంటలను తవ్వారు. మెరకనపల్లిలో ప్రభుత్వ భూమిలో తవ్విన పంటకుంటను పరిసర ప్రాంతాలకు చెందిన రైతులు పలు అవసరాల నిమిత్తం వినియోగించుకుంటున్నారు.


మెరకనపల్లిలో తవ్విన పంటకుంట

సాగునీరు రావటంతో పాటు భారీ వర్షాలు కురవడంతో పంటకుంటలు కళకళలాడుతూ ఆయకట్టుకు జీవం పోస్తున్నాయి. చివరి భూముల రైతులకు మరింత ప్రయోజనం చేకూరుస్తున్నాయి. పంట కుంటల వల్ల ఒనగూరే ప్రయోజనాలపై అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తుండడంతో మరింతమంది పంటకుంటలు తవ్వేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. పంటకుంటల వల్ల భూగర్భజలాలు వృద్ధి చెందడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అరకొర నీరు అందుతున్న సమయంలో పంటకుంటలు తమను ఎంతగానో ఆదుకుంటున్నాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



ఆసక్తి పెరిగింది..
యర్రంశెట్టి సుబ్బారావు

పంటకుంట వల్ల 50 ఎకరాల ఆయకట్టు జీవం పోసుకుంది. మరింత మంది రైతులు నీటికుంట తవ్వకానికి ఆసక్తితో ముందుకు వస్తున్నారు.



కూలీలకు ఉపాధి..
మెరకనపల్లి శ్రీనివాసరావు

నీటికుంటల తవ్వకం వల్ల కూలీలకు ఉపాధి లభించడంతో పాటు.. తవ్విన మట్టి ప్రభుత్వ స్థలాల మెరక, రైతులు తమ పొలాల్లో చదును చేసుకునేందుకు ఉపయోగపడింది. పంటకుంటల్లో నీరు నిల్వ ఉండడంతో భూగర్భ జలాలు వృద్ధి చెందాయి.


మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్న సాంబశివరావు, రంగనాథబాబు

అన్ని దానాల్లో విద్యాదానం గొప్పది

- 151 మందికి స్కాలర్‌షిప్‌లు పంపిణీ

చల్లపల్లి: అన్ని దానాల్లో కన్నా విద్యాదానమే గొప్పదని హైదరాబాద్‌కు చెందిన జెన్ సెక్యూరిటీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పాటిబండ్ల సాంబశివరావు పేర్కొన్నారు. గొర్రెపాటి వెంకట్రాయులు.. ఉదయ భాస్కరమ్మ విద్యాట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన విద్యార్థినీ, విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమం స్థానిక శ్రీవిజయ అకాడమీలో మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సాంబశివరావు మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నతస్థానాలకు ఎదగాలన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను, జన్మభూమిని, చదువుకున్న పాఠశాలను మరిచిపోవద్దని సూచించారు. ప్రతిభావంతులను ప్రోత్సహిస్తున్న రంగనాథబాబును అభినందించారు. ట్రస్ట్ ఛైర్మన్, ఎన్నారై రంగనాథబాబు మాట్లాడుతూ, విద్య ద్వారానే పేద కుటుంబాలు ఉన్నతస్థితికి చేరతాయనే ఆలోచనతో 1987లో ట్రస్ట్‌ను స్థాపించి ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్ నుంచి పీజీ వరకూ ప్రతిఏటా స్కాలర్‌షిప్ అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా 151మంది విద్యార్థినీ, విద్యార్థులకు రూ.6లక్షల మెరిట్ స్కాలర్‌షిప్‌లు చెక్కుల రూపంలో అతిథుల చేతులమీదుగా అందజేశారు. ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి, కరస్పాండెంట్ చంద్రశేఖరరావు, ప్రిన్సిపాల్ నాగళ్ళ భీమారావు, వెంకట రామకృష్ణ, లీలాకృష్ణయ్య, కోటేశ్వరి, మురళీ, రాజ్యలక్ష్మి, సెల్వం, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తొలుత జాతీయ పతాకాన్ని పాటిబండ్ల ఎగురవేశారు.

'కంఠమనేని' ట్రస్ట్ సేవలు అభినందనీయం

మోపిదేవి: కంఠమనేని అచ్యుత రామయ్య ట్రస్ట్ సేవలు అభినందనీయమని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. సీపీఐ నాయకుడు అచ్యుతరామయ్య మోపిదేవి సర్పంచ్‌గా సుదీర్ఘకాలం పనిచేసి బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ పాఠశాలలో అచ్యుతరామయ్య స్మారక విద్యాపురస్కారాలు, ప్రతిభా అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. హెచ్ఎం పరిశె వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతులు, ఆరో తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులకు సైకిళ్లను అందజేశారు. ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు ఎం.మల్లికార్జునరావు, విశాఖపట్నం కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ రాఘవేంద్రరావు, సర్పంచ్ కె.పూర్ణచంద్రరావు, ఎంపీటీసీ సభ్యులు ఎం.సురేష్, రావి రత్నగిరి, ఎంఈవో కె.రాజ్‌కుమార్, ట్రస్ట్ ప్రతినిధి కుటుంబరావు, పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షుడు రావి ప్రభుదాసు, పాలడుగు రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు సైకిళ్లు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

మెట్ట పంటల సాగుకు ప్రణాళిక

పులిగడ్డ (అవనిగడ్డ రూరల్): అవనిగడ్డ మండలంలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మెట్ట పంటలు వేయటానికి రంగం సిద్ధం చేసినట్లు ఏవో చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, ఇప్పటివరకు 14 ఎకరాల భూమిని ఇందుకోసం ఎంపిక చేశామన్నారు. ఇప్పటికే ఆరు ఎకరాల్లో జామ, మామిడి, పనస మొక్కలు నాటినట్లు చెప్పారు. పులిగడ్డ, పాత ఎడ్లంక, అవనిగడ్డ, వేకనూరు గ్రామాల్లో మరో ఏడు ఎకరాల్లో మెట్ట పంటలను సాగు చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు ఆయన తెలిపారు.

డిజిటల్ క్లాస్ రూమ్ ప్రారంభం

అవనిగడ్డ: స్థానిక జడ్పీ హైస్కూల్‌లో డిజిటల్ క్లాస్ రూమ్‌ను జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, ఎంపీపీ బి.కనకదుర్గలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు నిర్వహించటం మంచి పరిణామమని అన్నారు. ఎంపీటీసీ సభ్యుడు బెల్లంకొండ రాణీధనలక్ష్మి, హెచ్ఎం బచ్చు శివనాగేశ్వరరావు, వై.శ్రీనివాసరావు, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

'స్వచ్ఛభారత్ మిషన్' రాక 18న

నాగాయలంక: నాగాయలంకలో 679 రోజులుగా స్వచ్ఛ కార్యకర్తలు చేస్తోన్న సేవా, అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యక్షంగా వీక్షించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి స్వచ్ఛభారత్ మిషన్ బృందం ఈ నెల 18న నాగాయలంకకు రానున్నారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి

అవనిగడ్డ: శ్రీకృష్ణాష్టమి వేడుకలను వివిధ ఆలయాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గీతామందిరంలో శ్రీకృష్ణునికి నూతన వస్త్రాలు, పూలు, ఆకులతో ప్రత్యేక అలంకరణ చేయగా, పలువురు భక్తులు పూజలు నిర్వహించారు. ప్రత్యేక భజనలు, కృష్ణునికి స్తుతిస్తూ గీతాలు ఆలపించారు. స్థానిక కోర్టుల ప్రాంగణంలోని కృష్ణమందిరంలో బి.వి.శేషగిరి దంపతులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాసరావు, ఎంపీపీ బి.కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అందె శ్రీరామకృష్ణమూర్తి, లోక్అదాలత్ సభ్యులు కొండవీటి ఈశ్వరరావు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి..

కొడాలి (ఘంటసాల): కొడాలి వేణుగోపాలస్వామి దేవాలయంలో స్వామివారికి విశేష పూజలు చేశారు. మచిలీపట్నంకు చెందిన శనివారపు శిరీష ఆలపించిన అన్నమాచార్య కీర్తనలు, శ్రీకృష్ణుని గీతాలు ఆకట్టుకున్నాయి.


గీతామందిరంలో కృష్ణభగవానుడిని దర్శించుకుంటున్న భక్తులు

ప్రత్యేక పూజలు

వేకనూరు (అవనిగడ్డ రూరల్): వేకనూరులో మురళీ కృష్ణుడికి పలువురు భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు తమిరిశ ఆనందబాబు ఆధ్వర్యంలో శ్రీనివాస పెరుమాళ్ల దంపతుల ఆధ్వర్యంలో స్వామివార్లకు శాంతి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు, మహిళలు శ్రీకృష్ణుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

లక్ష్యాలను నిర్దేశించుకుని చదవాలి

గురుకులంలో సీఐ కుమారుడి పుట్టినరోజు వేడుకలు

పులిగడ్డ (అవనిగడ్డ రూరల్): పులిగడ్డ గురుకుల విద్యాలయంలో మంగళవారం అవనిగడ్డ సీఐ ఎస్.వి.వి.ఎస్. మూర్తి కుమారుడు ఆశిష్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి లక్ష్యాలను నిర్దేశించుకుని తదనుగుణంగా పురోగమించాలన్నారు. ఈ సందర్భంగా పదో తరగతి చదువుతున్న 73 మంది విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు పంపిణీ చేశారు. అనంతరం హైదరాబాద్‌కు చెందిన ఉల్లాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరుచూరి ఉపేంద్ర ఆధ్వర్యంలో 9వ తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.1000 చొప్పున సీఐ చేతులమీదుగా అందజేశారు. అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు ఎస్సైలు మణికుమార్, నాగేంద్రరావు, సుధాకర్, ప్రిన్సిపాల్ బి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు నగదు అందజేస్తున్న సీఐ మూర్తి, ఉల్లాస్ ట్రస్ట్ ప్రతినిధి ఉపేంద్ర



నర్సరీ ఎక్స్‌పోను తిలకిస్తున్న సందర్శకులు
ప్రారంభిస్తున్న మంత్రి యనమల తదితరులు

నవ్యాంధ్రలో సిరుల పంట

- రైతు అభ్యున్నతే సీఎం చంద్రబాబు ధ్యేయం
- మంత్రి యనమల రామకృష్ణుడు
- ఘనంగా రాష్ట్రస్థాయి సేంద్రియ, నర్సరీ ఎక్స్‌పో ప్రారంభం

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్: రైతుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవసాయరంగానికి బడ్జెట్ కేటాయింపులు ఏటా పెంచుతున్నారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. నగరంలోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానంలో రాష్ట్ర స్థాయి సేంద్రియ వ్యవసాయం, నర్సరీ ఎక్స్‌పోను మంగళవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఉద్యాన శాఖకు రూ.1463.3 కోట్లు బడ్జెట్ కేటాయించామని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్, మైక్రో ఇరిగేషన్ పథకాలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నామన్నారు. ఉద్యానశాఖ కమిషనర్ చిరంజీవిచౌదరి మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటలో ప్రాంతీయ కోకో పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సి.పి.సి.ఆర్.ఐ స్థల పరిశీలన చేస్తోందని వెల్లడించారు. కడియం వద్ద హార్టీకల్చర్ రీసెర్చి ఇనిస్టిట్యూట్‌ను ఏర్పాటు చేయడానికి రంగం సిద్ధమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి యనమల రైతు నేస్తం యాప్‌ను ఆవిష్కరించారు. సీఐఐ ఏపీ హెడ్, డైరెక్టర్ ఎస్.జ్యోతికుమార్ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు జాతీయస్థాయిలో బ్రాండింగ్ కల్పించడం ఎక్స్‌పో లక్ష్యమన్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వలన రైతులకు అధిక ఆదాయంతో పాటు ప్రజారోగ్యం మెరుగవుతుందని ఆకాంక్షించారు. మేయరు కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ ఉద్యానవన శాఖ అనుబంధ రంగాలతో కలిసి సదస్సులు, కార్యశాల నిర్వహించడం ముదావహమని అన్నారు. ఇంటర్నేషనల్ కాంపిటెన్స్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ ఫార్మింగ్ (ఐసిసిఓఏ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోజ్‌కుమార్‌మీనన్, ఎక్స్‌పో కన్వీనర్ సీఐఐ విజయవాడ రీజియన్ అధ్యక్షుడు జి.వెంకటేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. ప్రారంభ సమావేశంలో విజయవాడ డిప్యూటీమేయరు గోగుల రమణరావు, సీఐఐ విజయవాడ శాఖ ప్రతినిధి , ఎఫ్ట్రానిక్స్ అధినేత దాసరి రామకృష్ణ, మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డవలప్‌మెంట్ ఆఫ్ హార్టీకల్చర్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పావులూరి విజయలక్ష్మి, హార్టీకల్చర్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పి.హనుమంతరావు, విజయవాడ ఏడీహెచ్ వి.సుజాత, ఏపీ మైక్రోఇరిగేషన్ ప్రాజెక్ట్ కృష్ణాజిల్లా పి.డి రవికుమార్, ఏపీ రైతు సాధికారిత మిషన్, ఉద్యాన వన శాఖ అధికారులు, పలువురు ఆదర్శ ఉద్యాన రైతులు, ఫ్లోరీకల్చరిస్ట్‌లు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న స్టాల్స్

ఎక్స్‌పోలో భాగంగా మొత్తం 120 స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఆర్గానిక్ ఫార్మింగ్‌లో 42 స్టాల్స్ ఏర్పాటు చేయగా వాటిలో వ్యవసాయ ఉపకరణాలకు సంబంధించినవి అధికంగా ఉన్నాయి. నర్సరీ విభాగంలో 16, మైక్రో ఇరిగేషన్ విభాగంలో 9 స్టాల్స్ ఏర్పాటయ్యాయి. ఆదర్శరైతుల అనుభవాలు ఎక్స్‌పోలో ప్రదర్శితమై అందరిలోనూ స్ఫూర్తిని నింపాయి. పుష్పాలు, ఇతర అలంకరణ మొక్కల స్టాల్స్ ఆకట్టుకున్నాయి.



నర్సరీ ఎక్స్‌పోను తిలకిస్తున్న సందర్శకులు





కళాకారుల సాంస్కృతిక ప్రదర్శన

నేడే ఏపీ పోలీసు హెడ్‌క్వార్టర్స్ ప్రారంభం



ప్రారంభానికి సిద్ధమైన పోలీస్ హెడ్ క్వార్టర్స్

- ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- యుద్ధ ప్రాతిపదికన పూర్తయిన పనులు
- అధునాతన హంగులతో ముస్తాబైన నూతన భవనం

మంగళగిరి టౌన్: మంగళగిరి ఏపీఎస్పీ ఆరవ పటాలంలో అధునాతన హంగులతో రూపుదిద్దుకున్న రాష్ట్ర డీజీపీ కార్యాలయం, పోలీసు హెడ్‌క్వార్టర్స్ భవనం ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. సుమారు రూ.40 కోట్ల వ్యయంతో లక్షా పది వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అయిదు ఫ్లోర్లతో ఈ భవన సముదాయాన్ని నిర్మించారు. గత ఏడాది అక్టోబరులో హోమ్ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప పోలీసు హెడ్‌క్వార్టర్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులను జరిపించి కేవలం పది నెలల్లో భవన నిర్మాణాలను పూర్తిచేయడం విశేషం. డీజీపీ నండూరి సాంబశివరావు నిరంతరం పర్యవేక్షణ్లో నిర్మాణ పనులను దగ్గరుండి జరిపించారు. సుమారు 40 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వున్న గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తులను సీఐడీ విభాగానికి కేటాయించారు. రెండు, మూడు అంతస్తుల్లో పీ అండ్ ఎల్, పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు, శిక్షణాధిపతి, శాంతి భద్రతల ఏడీజీ, టెక్నికల్ సర్వీసెస్ తదితర ప్రధాన విభాగాలకు చెందిన అధికారుల కార్యాలయాలు వుంటాయి. ఐదో అంతస్తులో డీజీపీ కార్యాలయం, పేషీతోపాటు కాన్ఫరెన్సు హాలు, ఎస్పీలతో మాట్లాడేందుకు సాంకేతికపరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. భవన నిర్మాణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించారు. రాష్ట్రంలో ఎక్కడ శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నమైనా హెడ్‌క్వార్టర్స్ నుంచే సిబ్బందిని మానిటరింగ్ చేసే విధంగా రూపకల్పన చేశారు. ఒకవేళ డీజీపీ కార్యాలయంపై దాడి జరిగితే... ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై ఇప్పటికే పలుమార్లు మాక్‌డ్రిల్ కూడా నిర్వహించారు. అన్నింటి కన్నా పైఅంతస్తులో బుల్లెట్ ప్రూఫ్ అద్దాల గదిలో డీజీపీ కార్యాలయం ఏర్పాటు చేశారు.

ఈ భవనానికి పశ్చిమాన పచ్చని చెట్లతో ఆహాదకరమైన మంగళగిరి పర్వతం దర్శనమిస్తుంది. తూర్పు వైపున హెడ్‌క్వార్టర్స్‌ను ఆనుకునే జాతీయ రహదారి వుంటుంది. డీజీపీ పేషీకి ఎదురుగా కాన్ఫరెన్స్ హాలు వుంటుంది. కారిడర్ నుంచి డీజీపీ పేషీ వరకు చక్కటి కొటేషన్లతో పలు డిస్‌ప్లే బోర్డులు అమర్చారు. అలాగే జాతీయ రహదారి నుంచి ప్రధాన ద్వారం లోపల ఎకరం స్థలంలో పార్కింగ్‌కు ఏర్పాట్లు చేశారు. బెటాలియన్ కమాండెంట్ కార్యాలయానికి పోలీసు హెడ్‌క్వార్టర్స్‌కు మధ్యలో పూలమొక్కలు, గడ్డితో చక్కని పార్కును తీర్చిదిద్దారు. హెడ్‌క్వార్టర్స్‌కు వెళ్లేందుకు బీటీ రోడ్లను కూడా ఏర్పాటు చేశారు. కార్యాలయం ఆసాంతం ఎల్ఈడీ కాంతుల వెలుగుల్లో తళుకులీనుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా బుధవారం ఉదయం 11 గంటలకు భవన ప్రారంభోత్సవం జరుగనుంది.



పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బీటీ రోడ్డు

ఆరోగ్యనగరి.. అమరావతి

- అమరావతిలో మరో ప్రతిష్ఠాత్మక హెల్త్‌సిటీ
- రూ.వెయ్యి కోట్లతో ఇండో - యూకే హెల్త్‌సిటీ
- యర్రబాలెంలో ఏర్పాటుకు సన్నద్ధం
- నేడు సీఎం చంద్రబాబుచే శంకుస్థాపన


శంకుస్థాపన ప్రదేశంలో శరవేగంగా చేస్తున్న ఏర్పాట్లు

మంగళగిరి: రాజధాని అమరావతిలో మరో ప్రతిష్ఠాత్మక వైద్య ఆరోగ్యసంస్థ పురుడు పోసుకోనుంది. అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధి చెందిన ఇండో - యూకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సంస్థ అమరావతిలో తమ మెడిసిటీని నెలకొల్పబోతుంది. ఇందుకోసం ఇటీవలే ఆ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. యెర్రబాలెంలో ఆ సంస్థకు మూడు దశలుగా 150 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించనుంది. తొలిదశ కింద కేటాయించిన యాభై ఎకరాల విస్తీర్ణంలో ఇండో - యూకే సంస్థ హెల్త్ సిటీ ఏర్పాటుకు సన్నద్ధమైంది. సుమారు రూ.వెయ్యి కోట్ల వ్యయంతో ఏర్పాటు కాబోతున్న ఈ హెల్త్‌సిటీకి బుధవారం శంకుస్థాపన జరుగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రిమోట్ కంట్రోల్ సాయంతో ఉండవల్లి రెస్ట్‌హౌస్‌నుంచి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించనున్నారు.

రాజధాని అమరావతిని వివిధ రంగాలకు కేంద్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్య, వైద్య, ఐటీ రంగాల్లో అమరావతిని ప్రపంచ ప్రఖ్యాతి నగరంగా అభివృద్ధి చేయనున్నట్టు చెబుతున్నారు. ముఖ్యమంత్రి చెబుతున్నట్టుగానే పలు ప్రసిద్ధ ఐటీ కంపెనీలను రప్పించడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులున్న విద్యాసంస్థలను సైతం రప్పించి కొన్నింటిని ప్రారంభించారు. అదే ఊపుతో రాజధాని అమరావతికి పశ్చిమంగా బీఆర్ శెట్టి మెడికల్ ఫౌండేషన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టి.. వారం రోజులు గడువక ముందే రాజధాని తూర్పు శివారులో మరో అంతర్జాతీయ హెల్త్‌సిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. మరోవైపు మంగళగిలో రూ.1,680 కోట్ల భారీ వ్యయంతో ఎయిమ్స్ ఆసుపత్రిని ఏర్పాటుచేస్తున్నారు. ఈ మూడు సంస్థల ఆవిర్భావంతో రాజధాని అమరావతి భవిష్యత్తులో ఓ సుప్రసిద్ధ ఆరోగ్యనగరంగా అవతరించగలదన్న విశ్వాసం ప్రజల్లో ఏర్పడినట్టయింది.

ఇండో - యూకే సంస్థ దేశంలో మొత్తం 11 రాష్ట్రాల్లో రూ.17,600 కోట్ల భారీ వ్యయంతో 11 హెల్త్‌సిటీలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకుంది. నవ్యాంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, హరియాణా, తెలంగాణలలో ఆ సంస్థ హెల్త్‌సిటీలను ఏర్పాటు చేయబోతుంది. ప్రతిరాష్ట్రంలోనూ ఒక్కో హెల్త్‌సిటీని మూడు దశలుగా అభివృద్ధి చేస్తారు. ప్రతి హెల్త్‌సిటీలో వెయ్యి పడకల ఆసుపత్రితో పాటు నర్సింగ్, వైద్య కళాశాలలతో పాటు ఇతర అనుబంధ వైద్య సంస్థలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తారు. తాజాగా గత ఆదివారమే మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో హెల్త్‌సిటీ ఏర్పాటుకు శిలాఫలకాన్ని వేయించింది. ఇండో - యూకే 11 రాష్ట్రాల్లో ఏర్పాటు చేయనున్న ఈ హెల్త్‌సిటీల రూపేణా ఐదువేల మంది డాక్టర్లు, 25 వేల మంది నర్సులకు ఉద్యోగవకాశాలు లభించనున్నాయి. ప్రత్యక్షంగా.. పరోక్షంగా కానీ మరో మూడు లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి.

విజయవాడలో శంకుస్థాపన కార్యక్రమం..

విజయవాడలోని 'ద వెన్యూ కన్వెన్షన్ సెంటర్'లో బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య 'ఇండో-యూకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెడిసిటీ'కి శంకుస్థాపన జరగనుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి.నద్దా, సహాయమంత్రి అనుప్రియ పటేల్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్‌లతోపాటు బ్రిటిష్ హై కమిషన్‌లో అంతర్జాతీయ వాణిజ్య విభాగపు ఫస్ట్ సెక్రటరీ హెడెన్‌స్పెన్సర్, ఇంగ్లండ్ ఎంపీ ఆండ్రూ మిఛెల్, లండన్‌లోని కింగ్స్ కాలేజ్ హాస్టల్ ఛైర్మన్ లార్డ్ రాబర్ట్ కెర్స్‌లేక్ పాల్గొని, కీలకోపన్యాసాలు ఇవ్వనున్నారు. వీరితోపాటు ఏపీఈడీబీ సీఈవో జె.కృష్ణ కిషోర్, సీఆర్డీయే ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్, ఇండో-యూకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెడిసిటీ ప్రాజెక్ట్స్ ఎండీ అండ్ గ్రూప్ సీఈవో డాక్టర్ అజయ్ రాజన్‌గుప్తా, ఐయూఐహెచ్ ప్రతినిధి రాజ్‌దీప్‌సింగ్ చిన్నా, డాక్టర్ గౌతమ్ మార్వా, రుక్సానా చౌధురి, వినయ్ సింఘాల్, ప్రదీప్‌సూర్ తదితరులు పాల్గొననున్నారు.

విజయ్ డిజిటల్స్ గృహోపకరణాల షోరూం ప్రారంభం


షోరూంను ప్రారంభిస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు తదితరులు

గుంటూరు (కార్పొరేషన్): గత 35 ఏళ్లుగా గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాల ప్రజలకు ఉత్తమశ్రేణి ఎలక్ట్రానిక్ గృహోపకరణాలను అందిస్తున్న అగ్రశ్రేణి సంస్థ విజయ్ డిజిటల్ వారి అతి పెద్ద మెగా షోరూంను గుంటూరు మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్‌రోడ్డులో మంగళవారం శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ప్రారంభించారు. తొలుత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల మాట్లాడుతూ విజయ్ డిజిటల్ వారు తమ 14వ మెగా షోరూంను గుంటూరులో ప్రారంభించడం, ప్రపంచస్థాయి కంపెనీల ఎలక్ట్రానిక్ గృహోపకరణాలను రాజధాని సమీపంలో అందించడం అభినందనీయమని అన్నారు. విజయ్ డిజిటల్ అధినేత జవ్వాది గంగాధరరావు తనకు 50 ఏళ్లుగా తెలుసునని చెప్పారు. బెనారస్ యూనివర్సిటీలో చదువుకునే రోజుల నుంచి తనకు మిత్రులన్నారు. ఉన్నత ప్రమాణాలతో విజయ్ డిజిటల్ గ్రూప్ సంస్థలను నడుపుతూ అశేష ప్రజానీకం అభిమానాన్ని పొందుతున్నారని అన్నారు. విజయ్ డిజిటల్ మేనేజ్‌మెంట్ ప్రజా సేవ కూడా చేయాలని కోరారు. విజయ్ డిజిటల్ గ్రూప్ సంస్థల అధినేత జవ్వాది గంగాధరరావు మాట్లాడుతూ తమకు లాభాలే ధ్యేయం కాదని, నాణ్యమైన గృహోపకరణాలను విక్రయించి, నమ్మకమైన ఉత్తమ సర్వీసు అందించి కస్టమర్ల విశ్వాసాన్ని పొందుతున్నామన్నారు. స్పీకర్ కోరిక మేరకు తమ సేవా కార్యక్రమాలను మరింత విస్తృత పరచనున్నామని తెలిపారు. సంస్థ మరో అధినేత జవ్వాది ఉషాకిరణ్ మాట్లాడుతూ ఎల్‌జీ, శ్యామ్‌సంగ్, సోని, గోడ్రేజ్, హయిల్, పానాసోనిక్, విడియోకాన్, హిటాచి, ఓ జనరల్ తదితర కంపెనీల అన్ని రకాల గృహోపకరణాలు తమ షోరూంలో లభిస్తాయని అన్నారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జె.రాహుల్ మాట్లాడుతూ నూతన షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా కంపెనీల వారి సహకారంతో అన్ని రకాల గృహపకరణాలపై ప్రత్యేక ఆఫర్లు అందించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జవ్వాది జయశ్రీ, జవ్వాది గోకుల్, జవ్వాది శిరీషలు ప్రసంగించారు. ఈ ప్రారంభోత్సవంలో గుంటూరు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో కస్టమర్లు, వ్యాపార వేత్తలు, ప్రముఖులు, అన్ని గృహోపకరణాల ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, స్వాతంత్ర్య సమరయోధులు కర్నాటి లక్ష్మీనారాయణ, విజయ్ డిజిటల్ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు జవ్వాది గంగాధరరావు, జవ్వాది ఉషాకిరణ్, జవ్వాది రాహుల్, జవ్వాది జయశ్రీ, జవ్వాది గోకుల్, జవ్వాది శిరీష పాల్గొన్నారు.

అమరేశ్వరుని సేవలో ఎంపీ గిరిధర్ గమాంగ్



అమరావతి: అమరావతిలోని అమరేశ్వరస్వామి దేవస్థానాన్ని మంగళవారం ఒడిశా మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత బీజేపీ ఎంపీ గిరిధర్ గమాంగ్ సందర్శించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్.శ్రీనివాసరెడ్డి, అర్చకులు స్వాగతం పలికి ఆయన పేరున స్వామివార్లకు పూజలు నిర్వహించి ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ధ్యానబుద్ధ ప్రాజెక్టు సందర్శించి అమరావతిలోని చారిత్రక విశేషాలను అడిగి తెలుసుకున్నారు.

రాజధానిలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు


త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించిన సీఆర్డీయే చెన్నకేశవరావు

తుళ్లూరు: రాజధాని అమరావతి గ్రామాల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. వెలగపూడి తాత్కాలిక సచివాలయంలో స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తుళ్లూరు సీఆర్డీయే కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భూవ్యవహారాల డైరెక్టర్ చెన్నకేశవరావు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి రాజధాని రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు దేశభక్తి గేయాలను ఆలపించారు. కార్యక్రమంలో రాజధాని రైతు పరిరక్షణ సమితి అధ్యక్షుడు దామినేని శ్రీనివాసరావు, సీఆర్డీయే అడ్మిన్ తహసీల్దార్ కేశవనాయుడు, సోషల్ డెవలప్‌మెంటు అధికారి శ్రీనివసరావు, తుళ్లూరు తహసీల్దార్ సుధీర్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుల త్యాగం మరువలేనిది

ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు పి.అశోక్‌బాబు


జెండా వందనం కార్యక్రమంలో పాల్గొన్న అశోక్‌బాబు తదితరులు

ఆంధ్రజ్యోతి, అమరావతి : భారత స్వాతంత్ర్యం కోసం అనాడు త్యాగాలు చేసిన మహానుభావుల స్ఫూర్తితో నవ్యాంధ్ర నిర్మాణానికి ఉద్యోగులు పునరంకితం కావాలని ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు పి.అశోక్‌బాబు పిలుపునిచ్చారు. 71 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం విజయవాడలోని రాష్ట్ర ఎన్జీవో కార్యాలయంలో జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బ్రిటీష్ పాలకుల దాస్యశృంఖలాల నుంచి ప్రజలను విముక్తులను చేసేందుకు స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు ప్రాణత్యాగాలను, ఆస్తులను తృజించారన్నారు. వారు మనస్సులో ఎటువంటి స్వలాభాపేక్ష లేకుండా కేవలం భారతదేశ ఔనత్యాన్ని, ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యం సముపార్జించేందుకు అవిరళ పోరాటాలు చేశారన్నారు. అటువంటి త్యాగధనులను స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణ పట్ల అంకిత భావంతో సేవలు అందించాలన్నారు. నవ్యాంధ్ర నిర్మాణంలో అటుపోట్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రభుత్వ సంకల్పాన్ని మరింతగా ప్రజలకు అందించాల్సిన గురుతర బాధ్యత మనపై ఉందన్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతి ఒక్కరం అందిపుచ్చుకోవాలని, రాష్ట్రాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. పతాకావిష్కరణ కార్యక్రమంలో ఎపీఎన్జీవో అసోసియేషన్ నాయకులు ఎం.డీ ఇక్బాల్, డి.సత్యనారాయణరెడ్డి, కోనేరు రవి. డి.,సుజాత తదితరులు పాల్గొన్నారు.



ఆటో ప్రారంభిస్తున్న మంత్రి ప్రత్తిపాటి, ఎమ్మెల్యే చింతమనేని

రుణాలు సద్వినియోగం చేసుకోండి

మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

హనుమాన్‌జంక్షన్: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యున్నతి కోసం వివిధ కార్పొరేషన్‌ల ద్వారా మంజూరు చేస్తున్న రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం ఉదయం విజయవాడ నుంచి ఏలూరు వెళుతూ మార్గ మధ్యలోని హనుమాన్‌జంక్షన్‌లో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు పుల్లారావుకు స్వాగతం పలికారు. అనంతరం ప్రసిద్ధి చెందిన అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని మంత్రి సందర్శించారు. స్వామివారికి మంత్రి పుల్లారావు, ఎమ్మెల్యే ప్రభాకర్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ రుణంతో కొనుగోలు చేసిన ఆటోను మంత్రి పుల్లారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అట్లూరి రమేష్, వేమూరి శ్రీనివాసరావు, జాస్తి బసవారావు, ఎంపీపీ మోరు శ్రావణి, జడ్పీటీసీ సభ్యురాలు మార్తమ్మ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

● కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

విజయవాడ : జిల్లాలో గ్రామీణ గృహ నిర్మాణ పనులు వేగవంతం చేసే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని టెలి కాన్ఫరెన్సు ద్వారా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి టెలికాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణం, డీఆర్డీఏ, డ్వామా అధికారులతో మాట్లాడారు. గృహ నిర్మాణ పథకంలో లబ్ధిదారులను ప్రోత్సహించి పనులు వేగవంతంగా జరిగే విధంగా సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ నెల 18న గ్రామ సమైఖ్య సంఘాలతో సమావేశం నిర్వహించనున్నామన్నారు.

'నా దేశం - నా గీతం'

- ఏకేటీపీఎం విద్యార్థుల రికార్డు
- 1800 జాతీయ జెండాలను ధరించిన విద్యార్థులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ఏకేటీపీ మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్ విద్యార్థులు అరుదైన రికార్డును నమోదు చేశారు. జాతీయ జెండాల ప్రదర్శన, బ్యాడ్జీల ధారణ, జాతీయ గీతాలను చివరి నుంచి ముందుకు రాయటం వంటి పోటీల్లో మొత్తం 12 రికార్డులను నమోదు చేశారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 'నా దేశం - నా జెండా' నినాదంతో స్కోర్‌మోర్ ఫౌండేషన్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ (వీఎంసీ) సంయుక్తంగా మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ప్రముఖ రెప్లికా కళాకారుడు డాక్టర్ దార్ల నాగేశ్వరరావు 4.5, 6.5 సైజుతో స్వయంగా రూపొందించి, పంపిణీ చేసిన 1800 జాతీయ జెండాలను ఏకేటీపీ విద్యార్థులు ధరించి ప్రదర్శించారు. దీంతో పాటు జాతీయ గీతాన్ని వెనుక నుంచి ముందుకు అతి స్వల్ప కాలంలో రాసిన ఇద్దరు విద్యార్థులు రికార్డును నమోదు చేశారు. నగర కమిషనర్ జె.నివాస్ ప్రదర్శనను ఆసాంతం వీక్షించారు.

స్థానిక కార్పొరేటర్ గండూరి మహేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్కోర్‌మోర్ సంస్థ అధ్యక్షుడు తుర్లపాటి కుటుంబరావును కమిషనర్ అభినందించారు.


జాతీయజెండా చేతబూనిన విద్యార్థులు

ఫ్రెండ్లీ పోలీసింగ్

- అంతర్జాతీయ మార్పులకు అనుగుణంగా..
- స్వాతంత్ర్య దినోత్సవంలో సీపీ గౌతమ్ సవాంగ్


పోలీస్ గౌరవ వందనం స్వీకరిస్తున్న సీపీ గౌతమ్ సవాంగ్

ఆంధ్రజ్యోతి, విజయవాడ : సమాజంలో వస్తున్న మార్పులు, సంభవిస్తున్న పరిణామాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూనే అంతర్జాతీయ పోలీసింగ్‌ను విజయవాడలో అమలు చేస్తున్నామని, అందుకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ముందుకు సాగుతున్నామని నగర పోలీసు కమిషనర్ గౌతమ్ సవాంగ్ స్పష్టం చేశారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ స్నేహపూరిత పోలీసింగ్‌ను నిర్వహిస్తున్నామన్నారు. బందరు రోడ్డులోని పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఆర్మ్‌డ్ రిజర్వ్ నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి సవాంగ్ ప్రసంగించారు. నగరంలో అన్ని వర్గాలకు సేవలందించడానికి మహిళా మిత్ర, బాల మిత్ర, వృద్ధ మిత్రలను ప్రారంభించామన్నారు. నగరంలో నేరాల నియంత్రణకు, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో సంయుక్త కమిషనర్ బీవీ రమణ కుమార్, ఉప కమిషనర్లు టి.క్రాంతి రాణా, గజరావు భూపాల్, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, మాజీ ఎంపీ చెన్నుపాటి విద్య తదితరులు పాల్గొన్నారు.

సమర్థత, సేవకు గుర్తింపు


పోలీసుశాఖలో సమర్థవంతంగా పనిచేసిన అధికారులు, సిబ్బందితోపాటు సమాజానికి ఉత్తమ సేవలందిస్తున్న సిటిజన్లకు పోలీసు కమిషనర్ గౌతమ్ సవాంగ్ పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. పోలీసుశాఖలో 33 మంది అధికారులు, 24 మంది సిటిజన్లను ఎంపిక చేశారు.

మహాత్ములారా మన్నించండి

పూలదండలకు నోచని జాతి నేతల విగ్రహాలు


గాంధీజీ విగ్రహం


సుభాష్ చంద్రబోస్..


టి. ప్రకాశం పంతులు..


అమరజీవి పొట్టి శ్రీరాములు..

గన్నవరం : మహాత్ములారా మమ్ము మన్నించండి. స్వాతంత్ర్య సముపార్జన కోసం ప్రాణాలను అర్పించిన జాతి నేతలు మీరు. స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం నాడు గన్నవరం పట్టణంలో పూజ్య బాపూజీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు పూల దండ వేసిన వారు లేరు. అదే విధంగా రెవెన్యూ కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలను త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని కనీసం శుభ్రపరిచిన వారు లేరు. రెవెన్యూ కార్యాలయం ఎదుట నాలుగు రోడ్ల కూడలిలో టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానిది కూడా ఇదే పరిస్థితి. వాడవాడలా జెండా పండుగను చేసుకుంటున్నాం. ఆ పండుగకు కారణమైన స్వాతంత్ర్య సమరయోధులను, జాతి నేతల విగ్రహాలకు కనీసం పూల దండలు వేయకపోవటం శోచనీయం. నాటి తరం నేతల, త్యాగధనుల స్ఫూర్తిని నేటి తరానికి అందించాలంటే కనీసం స్వాతంత్ర్య, గణతంత్ర్య దినోత్సవాల్లో వారిని గౌరవించుకోవటం, వారి ఉన్నతిని మన తరాలకు అందించడం ఎంతైన అవసరం అని పలువురు పేర్కొంటున్నారు.

దేశాభివృద్ధికి జీఎస్టీ ఆదాయమే కీలకం

సెంట్రల్ జీఎస్టీ డీసీ రామనాథరెడ్డి


స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సెంట్రల్ ట్యాక్స్ అధికారులు

విజయవాడ: దేశాభివృద్ధికి జీఎస్టీ ఆదాయమే కీలకమని, ఉద్యోగులు శక్తిమేర కృషి చేసి భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని సెంట్రల్ జీఎస్టీ డీసీ వి.రామనాథరెడ్డి అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంజీ రోడ్డులోని సెంట్రల్ జీఎస్టీ డివిజన్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా డీసీ పాల్గొని జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి దేశాభివృద్ధే లక్ష్యంగా పని చేయాలన్నారు. ప్రభుత్వానికి రావాల్సిన ప్రతి రూపాయి ప్రభుత్వ ఖజానాకు జమ చేయటమే స్వాతంత్ర్య సమరయోధులకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.

నూతన జీఎస్టీ ద్వారా పన్ను చెల్లింపుదారులకు మెరుగైన సేవలతో, సరికొత్త ఆశయంతో పని చేయాలని సూచించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టి పరిసరాలను శుభ్రపరిచారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్లు ఎస్ఎస్ శాస్త్రి, యుగంధర్, జానకి రామయ్య, ఇన్‌స్పెక్టర్లు చక్రవర్తి, మంగమ్మ, రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉజ్వల భవిత

- వ్యవసాయానికి మరింత ప్రాధాన్యం
- ఉపాధి అవకాశాలు పెంపు
- స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి యనమల సందేశం



స్వాతంత్ర్య దినోత్సవ సందేశం ఇస్తున్న మంత్రి యనమల రామకృష్ణుడు

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం) జిల్లాకు ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. మచిలీపట్నం పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన జాతీయపతాకా విష్కరణ చేశారు. అనంతరం జిల్లా ప్రగతిపై సందేశమిచ్చారు. అభివృద్ధిలో విశాఖ మొదటి స్థానంలో ఉండగా, జిల్లా రెండోస్థానంలో ఉందనీ, మరింత అభివృద్ధి చేయడానికి సమష్టి కృషి అవసరమన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దోహదపడతాయన్నారు. పోర్టు నిర్మాణంతో మచిలీ పట్నంతో పాటు జిల్లాలో పారిశ్రామికీకరణ జరుగుతోందని, తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. మహనీయుల స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ నడుం కట్టాలన్నారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, ముఖ్యమంత్రి ఆ దిశగా ఆహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. . 70 ఏళ్ళు పూర్తి చేసుకుని 71వ స్వాతంత్ర్య భారతంలోకి అడుగుపెట్టిన మనమంతా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. మహనీయుల త్యాగాలను మననం చేసుకుంటూ పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య తదితరులను ఈ సందర్భంగా స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

రూ.65 వేల కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

లక్షా 50 వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 65 వేల కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నామని యనమల తెలియజేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ అభివృద్ధిలో వెనుకడుగు వేయడం లేదన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నామన్నారు. ఆర్థికాభివృద్ధి బాగానే మెరుగుపడుతోందని తెలిపారు. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేసి గత ఏడాది పట్టిసీమ ద్వారా వచ్చిన నీటితో డెల్టాను సస్యశ్యామలం చేశామన్నారు. కృష్ణా డెల్టాకు 49 టీఎంసీల గోదావరి నీరు అందించి 10 లక్షల ఎకరాలకు సాగునీరు పంపిణీ చేశామన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు కృషి జరగాల్సి ఉందన్నారు. ఆ దిశగా జిల్లా యంత్రాంగం సమష్టిగా పనిచేయాలని మంత్రి కోరారు.

ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, న్యాయశాఖ, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, బందరు ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ, శాసనమండలి సభ్యులు బచ్చుల అర్జునుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, కలెక్టర్ బి లక్ష్మీకాంతం, ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, జిల్లాజడ్జి వై లక్ష్మణరావు, ఇన్‌చార్జి డీఆర్వో ఎం వేణుగోపాలరెడ్డి, అధికారులు స్వాతంత్ర్య సమరయోధులు పాల్గొన్నారు.

పోర్టుతో పారిశ్రామీకరణ

బందరు పోర్టు నిర్మాణంతో జిల్లాలో పారిశ్రామికీకరణకు అవకాశం ఉందని మంత్రి యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. బందరు పోర్టు నవ్యాంధ్రప్రదేశ్‌కు తలమానికం కానున్నదని, సింగపూర్, దుబాయ్ వంటి చిన్నచిన్న దేశాలు పోర్టు నిర్మాణాల వల్ల అత్యధిక తలసరి ఆదాయంతో ముందంజలో ఉన్నాయన్నారు. మచిలీపట్నం పోర్టు రాజధాని అమరావతికి సమీపంలో ఉండటంతో ప్రపంచ గుర్తింపు పొందుతుందన్నారు. ఆ ఉద్దేశంతోనే పోర్టు నిర్మాణం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. పోర్టు, పరిశ్రమల పేరుతో వేలు, లక్షలాది ఎకరాలు తీసుకుంటారనే అసత్య ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. బందరుతో పాటు ఈ ప్రాంత అభివృద్ధికి మచిలీపట్నంఅర్బన్ డెవలప్‌మెంట్ ఏరియా (ఎంయేడీఏ)ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోర్టు నిర్మాణంతో పాటు తీర ప్రాంతంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. పోర్టు నిర్మాణం ద్వారానే ప్రాచీన చరిత్ర గల బందరుకు పూర్వ వైభవం వస్తుందన్నారు.

సేవకు ప్రశంస

260 మందికి పత్రాలు అందజేత

మచిలీపట్నం-టౌన్ : స్వాతంత్ర్య వేడుకల్లో జిల్లాలో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులు, పోలీసులకు 260 మందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. స్థానిక పోలీస్‌పెరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం ఇన్‌చార్జ్ మంత్రి యనమల రామకృష్ణుడు, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, జడ్పీ చైర్ ఎర్సన్ గద్దె అనురాధ, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, కలెక్టర్ లక్ష్మీకాంతం, ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అవార్డులు అందజేశారు.

జిల్లా అధికారులు 18 మందికి, రెవెన్యూ అధికారులు 21 మందికి, పోలీస్ కమిషనరేట్ పరిధిలో 30 మందికి, ఎస్పీ పరిధిలో 30 మందికి, వ్యవసాయశాఖలో నలుగురికి, పశుసంవర్ధకశాఖకు చెందిన నలుగురు, ఆడిట్ శాఖకు చెందిన ఒకరు, ఆయుష్‌కు చెందిన ఇద్దరు, బీసీ సొసైటీకి చెందిన ఇద్దరు, బీసీ వెల్ఫేర్‌కు చెందిన ముగ్గురు, నలుగురు బ్యాంక్ అధికారులు, ముగ్గురు సహకార సంఘ అధికారులు, నలుగురు పౌరసంబంధాల శాఖ ఉద్యోగులు, ఆరుగురు డీఆర్‌డీఏ, డ్రగ్ కంట్రోల్‌లో ఒకరు, డ్వామాలో ఆరుగురు, విద్యాశాఖలో నలుగురు, దేవాదాయ ధర్మాదాయ శాఖలో ఒకరు, ఫ్యామిలీ కౌన్సెలింగ్‌లో ఒకరు, అగ్నిమాపక దళానికి చెందిన ముగ్గురికి అందజేశారు. ఉద్యాన శాఖలో ఒకరు, ఆసుపత్రుల సర్వీసులో ముగ్గురు, పరిశ్రమల శాఖలో ఒకరు, ఇంటర్ విద్యలో ఒకరు, ఇరిగేషన్‌లో ఐదుగురు, జైళ్ళ శాఖలో ఇద్దరు, జ్యుడీషియల్ ఇద్దరు, వైద్య ఆరోగ్యశాఖలో ఎనిమిది మంది, మైనార్టీలో ఒకరు, మునిసిపల్ శాఖలో 14 మంది, ఎన్‌సీసీలో ఒకరికి ప్రశంసాపత్రాలు ఇచ్చారు. ఎన్ఆర్ఈడీ సీఏపీలో ఒకరు, పంచాయతీ రాజ్‌లో 8 మంది, ప్రొహిబిషన్ ఎక్సైజ్‌లో నలుగురు, పబ్లిక్ రిలేషన్‌లో ఒకరికి అవార్డులు ప్రదానం చేశారు. ఆర్అండ్‌బీలో ఇద్దరు, రిజిస్ట్రేషన్ శాఖలో నలుగురు, రెడ్‌క్రాస్‌లో ఇద్దరు, ఆర్టీసీలో ముగ్గురు, ఎస్సీ సొసైటీలో ఇద్దరు, సెరీ కల్చర్‌లో ఒకరు, సాంఘిక సంక్షేమ శాఖలో ముగ్గురు, ఎస్పీ డీసీఎల్‌లో ముగ్గురు, స్టేట్ టాక్స్‌లో 8 మంది, స్టెప్ కృషిలో ఒకరు, సర్వేశాఖలో ముగ్గురు, స్కౌట్స్‌లో ఇద్దరు, ఎస్ఎస్ఏలో ఇద్దరు, రవాణా శాఖలో ముగ్గురు, ట్రైబల్ వెల్ఫేర్‌లో ఇద్దరు, ట్రైనింగ్‌లో టీమ్‌లో ఒకరు, ట్రెజరీశాఖలో ఇద్దరు, విజిలెన్సు ఎన్‌ఫోర్సుమెంట్‌లో ఇద్దరు, విజిలెన్సు ఏపీటీఎస్‌పీఎస్ ఇద్దరు, మహిళా శిశు సంక్షేమంలో నలుగురు, జిల్లా పరిషత్‌లో ఏడుగురు అవార్డులు అందుకున్నారు.

ఆకట్టుకున్న మత్స్యశాఖ స్టాల్

పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో వివిధ శాఖల స్టాల్స్



మత్స్యశాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌లో రొయ్యలు, చేపలు పరిశీలిస్తున్న డిప్యూటీ స్పీకర్,

మచిలీపట్నం-టౌన్ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం వివిధ శాఖల అధికారులు తమ శాఖల స్టాల్స్ ఏర్పాటు చేశారు. మత్స్యశాఖ స్టాల్ అందర్నీ ఆకట్టుకుంది. వ్యవసాయశాఖ స్టాల్‌లో సేంద్రియ ఎరువుల వాడకం, పంట సంజీవని ప్రదర్శించారు. ఉద్యాన శాఖ ఏర్పాటు చేసిన శిబిరంలో అధిక ఫలసాయం ఇచ్చిన జామకాయలు, బొప్పాయి, నిమ్మ, సొరకాయలు ప్రదర్శించారు. పశుసంవర్ధక శాఖ స్టాల్‌లో అజోలాను లైవ్ షో చేశారు. వీటిని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ, కలెక్టర్ లక్ష్మీకాంతం, ఎస్పీ త్రిపాఠి తిలకించారు. డ్వామా స్టాల్‌లో వ్యర్థ పదార్థాలను ఎలా సద్వినియోగం చేసుకోవాలో వివరించారు. డీఆర్‌డీఏ స్టాల్‌లో చిలకలపూడి, కోన మహిళలు తమ యూనిట్లను ప్రదర్శించారు. కలంకారీ వస్త్రాలు ఇక్కడ ప్రదర్శించారు. వైద్య ఆరోగ్యశాఖ స్టాల్‌లో మహిళలు చేస్తున్న సేవలను ప్రదర్శించారు. గిరిజన సంక్షేమం, బీసీ సంక్షేమం, బ్రాహ్మణ కార్పొరేషన్, గృహ నిర్మాణ శాఖ, ఇంధన వనరుల శాఖ, బ్యాంకింగ్ స్టాల్స్, గ్రామీణ నీటి సరఫరా స్టాల్స్ ప్రదర్శించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2కోట్ల 50 లక్షల విలువ గల మూడు ట్రాక్టర్లను, నాలుగు ఆటోలను, నాలుగు ఇన్నోవాలను లబ్ధిదారులకు అందజేశారు.



జాతీయ జెండాను ఎగురవేసిన ఆంధ్రప్రదేశ్ స్టేట్‌వేర్ హౌసింగ్ చైర్మన్ ప్రసాద్

స్టేట్‌వేర్ హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

విద్యాధరపురం : కానూరులోని ఆంధ్రప్రదేశ్ స్టేట్‌వేర్ హౌసింగ్ కార్పొరేషన్ కేంద్ర కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. చైర్మన్ ప్రసాద్ మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండా ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ నీటి పారుదల ప్రాజెక్టులు ఎక్కువగా వుంటే రైతులకు గిడ్డంగుల అవసరం అంతగా వుంటుంద న్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్‌వేర్ హౌసింగ్ చైర్మన్ ఎల్.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ అన్నారు.

బుద్ధ ప్రాజెక్టుకు నిధులు మంజూరు

ఘంటసాలలో ఏర్పాటు

ఘంటసాల : ఘంటసాల జడ్పీ హైస్కూల్ పక్కనే గొర్రెపాటి రంగనాథ బాబు వ్యవసాయ క్షేత్రంలో బుద్ధ ప్రాజెక్టును నిర్మించ నున్నారు దీని నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు ఉత్తర్వులను పర్యాటకశాఖ డీడీ రేగుల్ల మలికార్జునరావు ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్, ఎన్ఆర్ఐ గొర్రెపాటి రంగ నాథ బాబులకు మంగళ వారం అందజేశారు. బుద్ధ ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని మంగళవారం ఎన్ఆర్ఐ రంగనాథబాబుతో కలసి ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పరిశీలించారు.

త్వరలో కలెక్టర్ ప్రాజెక్టు నిర్మాణ పనులను ప్రారంభిం చనున్నట్లు డీడీ మలి కార్జునరావు చెప్పారు. ప్రాజెక్టు నిర్మా ణం రూ. కోటి 25 లక్షలతో చేయనున్నట్లు డీడీ మల్లికార్జునరావు తెలిపారు. గొర్రెపాటి విద్యా ట్రస్ట్ నిర్వాహకులు గొర్రెపాటి చంద్రశేఖర్, గొర్రెపాటి లీలాకృష్ణయ్య,



స్థలాన్ని పరిశీలిస్తున్న ఉప సభాపతి బుద్ధప్రసాద్, రంగనాథబాబు

గొర్రెపాటి వెంకట రామకృష్ణ, చల్లపల్లి ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, బౌద్ధభిక్షువు బంతేజీ, కొండపల్లి రామకృష్ణ, వేమూరి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


స్కౌట్, రెడ్‌క్రాస్ విద్యార్థుల కవాతు...


దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్, జడ్పీ చైర్‌పర్సన్, కలెక్టర్, ఎస్పీ


స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న మంత్రి యనమల


ఉత్సవాలను తిలకిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం సతీమణి శోభాలత, కుమారుడు భవదీప్




పెరేడ్ ను తిలకిస్తున్న మంత్రి యనమల, చిత్రంలో కలెక్టర్, ఎస్పీ

ఉప్పొంగిన దేశభక్తి

● అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య దిన వేడుక ● అలరించిన విద్యార్థుల నృత్యప్రదర్శనలు ● ప్రగతికి దర్పణం పట్టిన శకటాలు

జిల్లా కేంద్రమైన మచిలీపట్నం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్య దిన వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఇన్‌చార్జి మంత్రి యనమల రామకృష్ణుడు జెండా ఎగురవేసి పోలీసు వందనం స్వీకరించారు. అనంతరం ప్రదర్శించిన వివిధ శాఖల శకటాలు ఆయా శాఖల ప్రగతికి దర్పణం పట్టాయి. ఈ ప్రదర్శనలో ఉత్తమ శకటంగా డీఆర్‌డీఏ శకటం ఎంపికైంది. ద్వితీయ బహుమతికి వ్యవసాయశాఖ, వైద్య ఆరోగ్యశాఖలు పోటీపడ్డాయి. రెండింటికి ద్వితీయ బహుమతి వచ్చింది. తృతీయ బహుమతిని ఎస్సీ కార్పొరేషన్ అందుకుంది. జిల్లాలో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులు, పోలీసులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు దేశభక్తిని ప్రబోధించాయి.


గుడివాడ ఏకేటీపీ మునిసిపల్ హైస్కూల్ విద్యార్థుల నృత్యం


మచిలీపట్నం రాజుపేట లిటిల్‌ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థుల ప్రదర్శన


ఉయ్యూరు శ్రీనివాస ఇన్‌స్టిట్యూషన్స్ విద్యార్థుల ప్రదర్శన


మచిలీపట్నం రాజుపేట లిటిల్‌ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థుల ప్రదర్శన


జెండావిష్కరణ చేసి వందనం చేస్తున్న మంత్రి యనమల, పక్కన మంత్రి కొల్లు రవీంద్ర, ఉపసభాపతి బుద్ధప్రసాద్, కలెక్టర్, ఎస్పీ


మొదటి బహుమతి అందుకున్న డీఆర్‌డీఏ శకటం


రెండవ బహుమతి అందుకున్న వ్యవసాయశాఖ శకటం


రెండవ బహుమతి అందుకున్న వైద్య ఆరోగ్యశాఖ శకటం


స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు తొలిసారిగా వచ్చిన వీఎంసీ శకటం


మంత్రులు యనమల రామకృష్ణుడు, కొల్లు రవీంద్ర నుంచి అవార్డు అందుకుంటున్న ముడా వీసీ, ఇన్‌చార్జి డీఆర్వో వేణుగోపాలరెడ్డి | ఎన్ వెంకట రాముడు, ఏఎస్‌వో, ఎంటీఎం | ఆనంద్‌బాబు డీసీవో | పి.జె.బెనర్జీ, డిస్ట్రిక్ట్ ఫారెస్టు ఆఫీసర్ | వినయ్‌కుమార్, ఏడీ సర్వే | యుగంధర్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ | డి.వి.సత్యప్రసాద్, ఎక్సైజ్ డీసీ, విజయవాడ | మీరా ప్రసాద్, డీటీసీ, విజయవాడ | చంద్రశేఖరరాజు, పీడీ, డీఆర్‌డీఏ | ఎస్.రాజగోపాలరావు, పీడీ, డ్వామా | టి.వి.ఎస్.ఎన్. శాస్త్రి, డీఎంహెచ్‌వో | యు.నరసింహారావు, జేడీ, వ్యవసాయశాఖ | కె.శ్రీనివాసరావు, నెడ్ క్యాప్ జిల్లా మేనేజరు | కె.డి.వి.ఎం. ప్రసాద్‌బాబు, పీవోఎస్ఎస్ఏ | కె. సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏడీ, మైన్స్, విజయవాడ | విజయలక్ష్మి, సూపరింటెండెంట్, కలెక్టరేట్ | వాసవి, సీఐ, మచిలీపట్నం | హబీబ్ బాషా, ఎస్సై, ఆర్‌పేట, మచిలీపట్నం | డా. ఆదినారాయణ, డీఎంవో | ఎ.రజనీకుమారి, గరల్స్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, విజయవాడ | నన్నపనేని రంగబాబు, జీఎం, కేడీసీసీ బ్యాంక్ రీజనల్‌ఆఫీస్, విజయవాడ | కె.రాంబాబు, చీఫ్ మేనేజరు, ఇండియన్‌బ్యాంక్ జోనల ఆఫీస్, విజయవాడ | జె.రవిచంద్రన్, ఎజీఎం, ఎస్‌బీఐ, ఎంటీఎం | పి.ఆర్.వి.రమణారెడ్డి, డివిజనల్ కో ఆపరేటివ్ ఆఫీసర్, విజయవాడ


అవార్డు అందుకుంటున్న సత్యనారాయణ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ | పి.వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్, డీఈవో ఆఫీస్ | టి.సౌజన్య, డీపీవో ఆఫీస్, ఎంటీఎం | ఎస్.వి. మోహనరావు, డివిజనల్ పీఆర్వో, విజయవాడ | కె. కైలాసపతి, జిల్లా సెక్రటరీ, స్కౌట్స్ | కె.గ్లోరీ, సీడీపీవో, చిల్లకల్లు | రమేష్, జూనియర్ రెడ్‌క్రాస్ | దారపు శ్రీనివాస్, సూపరింటెండెంట్, జడ్పీ | జి.వి .సూర్యనారాయణ, ఎమ్డీవో, బందరు | వెలగా జోషి, ప్రిన్సిపాల్, ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ విజయవాడ | ఎం.అర్జునరావు, కలెక్టర్ దఫేదార్ | వి.శేషాచార్యులు, హోంగార్డు, కమిషనర్‌ఆఫీస్, విజయవాడ | ఐ.రామారావు, కానిస్టేబుల్ | డా. వి.వి. రామకృష్ణమాచార్యులు, ప్రభుత్వ ఆయుర్వేద విభాగం, మచిలీపట్నం | కె.ఎల్.ఎన్.శెట్టి, సూపరింటెండెంట్, ఎండోమెంట్స్, విజయవాడ | కె.నగేష్, ఫైర్ ఆఫీసర్, మైలవరం | ఆర్.హేమ, హార్టికల్చర్ ఆఫీసర్ | కె.ఎం.ఎన్.ఆర్.వి. ప్రసాద్, డిప్యూటీజోనల్ మేనేజరు, ఏపీఐఐసీ లి. విజయవాడ | ఎస్‌కె.నూర్జహాన్, ఎఈఈ, ఇరిగేషన్, విజయవాడ | పి.రఘు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, మచిలీపట్నం | వి.ఎస్.వి. సన్యాసిరావునాయుడు, అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్, విజయవాడ | ఆర్.శివరావు, తహసీల్దార్, విజయవాడ అర్బన్ | అర్జా వీరరాఘవయ్య, సబ్ రిజిస్ట్రార్, అవనిగడ్డ | అశోక్, ఎఎస్‌వో, డీఈవో ఆఫీస్

అంకిత భావంతో కృషి

రైల్వే మినీ స్టేడియంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

విజయవాడ: స్వాతంత్ర్య ఉద్యమంలో భారతీయ రైల్వే చిరస్మరణీయమైన పాత్రను పోషించిందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. విజయవాడ రైల్వే డివిజన్ ఆధ్వర్యంలో 70వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని రైల్వే మినీ స్టేడియంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్ ఆర్.ధనుంజయులు, జీఎం వినోద్‌కుమార్ యాదవ్ సందేశాన్ని చదివి వినిపించారు. ప్రయాణికుల ఆకాంక్షలు నెరవేర్చటానికి రైల్వేశాఖ అంకిత భావంతో కృషి చేస్తోందని తెలిపారు. సౌకర్యాల కల్పనకు రూ. 67.77 కోట్లను కేటాయించామని ఇప్పటి వరకు 21.79 కోట్లను ఖర్చు చేసి, రైల్వే స్టేషన్‌లలో సౌకర్యాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జోన్ స్థూల ఆదాయం రూ. 4,320 కోట్లకు చేరి, గత ఏడాది కంటే 11.9 వృద్ధి సాధించిందని తెలిపారు. రైల్వే రక్షక దళం కవాతు, రైల్వే పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏడీఆర్‌ఎం వేణుగోపాల్, సీనియర్ డీఎస్‌సి గాంధీ, సీనియర్ డీసీఎం షఫాలీ, సీనియర్ డీపీవో నెహెమియా తదితరులు పాల్గొన్నారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఆర్‌ఎం ధనుంజయులు



రైల్వే పాఠశాల విద్యార్థుల ఆటా, పాటా

ప్రయాణికుల భద్రతే లక్ష్యం

రైల్వే ఎస్పీ కె.వి.మోహనరావు

విజయవాడ: ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా పని చేయాలని... విజయవాడ రైల్వే ఎస్పీ కె.వి.మోహనరావు పోలీసు సిబ్బందికి సూచించారు. 70వ స్వాతంత్ర్య దినోత్సవం ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా జరిగింది. సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ మోహనరావు విధి నిర్వహణ పట్ల ఎంత జాగ్రత్తగా ఉండాలో సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ సత్తిబాబు, సీఐలు రత్నరాజు, శ్రీనివాసరెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ మోహనరావు

వాలీబాల్ విజేత ఇంజనీరింగ్ జట్టు

డీఆర్‌ఎం కప్

విజయవాడ స్పోర్ట్స్: విజయవాడ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో జరుగుతున్న డీఆర్‌ఎం కప్ వాలీబాల్ టోర్నమెంట్‌లో ఇంజనీరింగ్ జట్టు విజయం సాధించి ట్రోఫీని గెలుచుకుంది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో మంగళవారం ఫైనల్స్ జరిగాయి. ఈ ఫైనల్స్‌లో ఇంజనీరింగ్ జట్టు 19-25, 25-21, 15-12 తేడాతో మెకానికల్ (సిఅండ్‌డబ్ల్యూ) పై విజయం సాధించింది. ఇంజనీరింగ్ జట్టులో ఎం.గురుమూర్తి, కె.రాజేష్‌లు అద్భుతమైన ఆట తీరు ప్రదర్శించగా మెకానికల్ జట్టులో రామారావు ప్రతిభ కనబరిచారు. అనంతరం జరిగిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డివిజనల్ రైల్వే మేనేజర్ ఆర్.ధనుంజయ్, అడిషనల్ డివిజనల్ రైల్వేమేనేజర్ ఎస్.వేణుగోపాలరావు, సీనియర్ డివిజనల్ సెక్యూరిటి కమిషనర్ (ఆర్‌పిఎఫ్) ఎస్.ఆర్.గాంధీ, చీఫ్ స్టాఫ్ అండ్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ ఎన్.అర్జునరావులు విజేత ఇంజనీరింగ్ జట్టుకు, రన్నర్‌గా నిలిచిన మెకానికల్ జట్టుకు మూడో స్థానంలో నిలిచిన డిఎల్ఎస్ జట్టుకు బహుమతులు అందజేశారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న రైల్వే అధికారులు

కాజ సీతారామచంద్రరావు, అన్నపూర్ణమ్మల జ్ఞాపకార్థం..

విద్యార్థులకు నగదు బహుమతులు

ముదినేపల్లి : సినీ నిర్మాత, దుర్గా ఆర్ట్స్ అధినేత డాక్టర్ కెఎల్ నారాయణ తన స్వగ్రామమైన ముదినేపల్లి మండలం పెదగొన్నూరులో మంగళవారం తన తల్లిదండ్రులు స్వర్గీయ కాజ సీతారామచంద్రరావు, అన్నపూర్ణమ్మల జ్ఞాపకార్థం విద్యార్థులకు నగదు అవార్డులు అందజేశారు. శ్రీ కాజ లక్ష్మీనారాయణ మెమోరియల్ జడ్పీ హైస్కూల్‌లో ప్రతిఏటా పదో తరగతిలో ప్రథమస్థానం సాధించే విద్యార్థులకు నగదు అవార్డు అందజేస్తారు. ఈ ఏడాది పదిలో ప్రతిభచూపిన పెరుమాళ్ళ జశ్వంత్‌సాయి, దాసరి శిరీషలకు పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం కె.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఓ కార్యక్రమంలో డాక్టర్ నారాయణ తరపున జడ్పీటీసీ సభ్యురాలు భూపతి నాగకళ్యాణి, సర్పంచ్ నాగిరెడ్డి లలితకుమారి, కలిదిండి ఏఎంసీ డైరెక్టర్ బచ్చుల వసంతరావులు ఒక్కో విద్యార్థికి రూ. 5 వేల చొప్పున నగదు అందజేశారు. గ్రామ ప్రముఖుడు, వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ వ్యవస్థాపకుడు బట్టు నాగమల్లేశ్వరరావు, టీడీపీ బీసీ సెల్ కార్యదర్శి పరసా ఏడుకొండలు, ఎస్‌బీఐ భీమవరం బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్, విశ్వనాద్రిపాలెంకు చెందిన పూర్వపు విద్యార్థి కాగిత సుబ్రహ్మణ్యం, గుడివాడ సీతారామయ్య, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి శివప్రసాద్ పాల్గొన్నారు.



విద్యార్థులకు నగదు అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు నాగకళ్యాణి, సర్పంచ్ లలితకుమారి

పైడమ్మకు స్వర్ణకిరీటాలంకరణ 18న

పెడన: భక్తులు విరాళంగా అందజేసిన రూ.25 లక్షలతో తయారు చేయించిన స్వర్ణకిరీటాన్ని ఈనెల 18న ఉదయం 10.55 గంటలకు మహిమాన్వితు రాలైన పైడమ్మకు అలంకరిస్తామని దేవస్థానం ట్రస్టుబోర్డు, అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం స్థానిక దేవాంగ కల్యాణ మండపంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, అదేరోజు ఉదయం స్థానిక కాపుల వీధిలోని ట్రస్టుబోర్డు చైర్మన్ తోట నాగేశ్వరరావు ఇంటి వద్ద నుంచి అమ్మవారి స్వర్ణకిరీటం ఊరేగింపు గా బయలు దేరుతుందన్నారు. అక్కడ నుంచి పురవీధుల మీదుగా ఊరేగింపు కొత్తపేటలోని పైడమ్మ దేవస్థానానికి చేరుకుంటుందన్నారు. అనంతరం 10.55 గంటలకు స్వర్ణకిరీటాన్ని అలంకరించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బందరు ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, ఎమ్మెల్యే కాగిత వెంకట్రావులు ముఖ్యఅతిథులు గా పాల్గొంటారని చెప్పారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించి జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో ఆలయ ట్రస్టుబోర్డు, అభివృద్ధి కమిటీ సభ్యులు బొడ్డు వేణుగోపాలరావు, కొసనం జగన్మోహనరావు, పడవల పైడేశ్వరరావు, వూటు కూరి ప్రకాశరావు, తోట పైడేశ్వరరావు, శ్రీకాకుళపు సుబ్బారావు, వూటుకూరి శ్రీగిరి, బళ్ళ ప్రసాద్, కొల్లూరి రాధాకృష్ణ, తోట రామారావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ ట్రస్టు బోర్డు, అభివృద్ధి కమిటీ సభ్యులు





భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంతమంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ❖ ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- ❖ హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- ❖ కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ❖ ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిట లాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు
సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND FOR FUN CAME CAN CAR AND ARE TOO WHAT

జతపరచండి



చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?


రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

రాంబాబు : !!!!!!!!

దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
చెప్పగలరా? : వధువు

నిమ్మకూరులో పైలట్ ప్రాజెక్టు

శరవేగంగా భూగర్భ డ్రైయినేజి పనులు


గ్రామంలో జరుగుతున్న భూగర్భ డ్రైయినేజి పనులు

పామర్రు: ఏపీలో పైలట్ ప్రాజెక్టుగా నిమ్మకూరులో చేపట్టిన భూగర్భ డ్రైయినేజి పనులు వేగంగా జరుగుతున్నాయి. సోమవారం పంచాయతీరాజ్ అధికారులు పనులను పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు మంత్రి నారా లోకేష్ ప్రకటించిన నేపథ్యంలో నిమ్మకూరును పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. పంచాయతీ రాజ్ ఈఈ పి.అశోక్‌కుమార్, డీఈఈ గొట్టాపు రఘురామ్ పలు దఫాలు పనులను పరిశీలించి, సూచనలు చేశారు. ఏఈ బి.రామారావు గ్రామంలోనే ఉండి పనులను పర్యవేక్షిస్తున్నారు.

10.3 కిలోమీటర్ల పొడవు

కొత్త నిమ్మకూరు, పాత నిమ్మకూరు, ఎస్సీ కాలనీలను మూడు జోన్లుగా విభజించి పనులు నిర్వహిస్తున్నారు. తొలుత ఎస్సీ కాలనీలో పైపులైన్లు ఏర్పాటు చేస్తున్నారు. పాత నిమ్మకూరులో 2, కొత్త నిమ్మకూరులో 5, ఎస్సీ కాలనీలో ఒక అవుట్‌లెట్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

మంత్రి నారా లోకేష్ దత్తతతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు

రూ.2.50 కోట్ల వ్యయం

నిమ్మకూరులో భూగర్భ డ్రైయినేజికి రూ.2.50 కోట్ల వ్యయం అవుతోంది. ఎస్ఎన్ పీవీసీ పైపులను వాడుతున్నారు. సబ్‌లైన్లకు 160 మిల్లీమీటర్లు, మెయిన్‌లైన్లకు 200 మిల్లీమీటర్లు, గృహాలలోంచి డ్రైయిన్‌లో నీరు కలిపేందుకు 110 మిల్లీమీటర్లు డయా పైపులను వాడుతున్నారు.

మహారాష్ట్ర నుంచి నిపుణులు

మహారాష్ట్ర సుప్రీం పైప్సుకు చెందిన నిపుణుల పర్యవేక్షణలో పైపులను ఏర్పాటు చేస్తున్నారు. అక్కడి నుంచి ప్రత్యేకంగా బృందాలు వచ్చాయి.

గ్రామస్థుల్లో ఆనందం

డ్రైయినేజి పనులు వేగంగా జరుగుతుండడంపై గ్రామస్థుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. స్థానిక ప్రముఖులు పనులను పర్యవేక్షిస్తున్నారు. మంత్రి లోకేష్ దత్తతతో తమ గ్రామం దశ తిరిగిందని, అనేక పథకాలకు తమ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేస్తుండడం ఆనందదాయకమని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పరిశుభ్ర వాతావరణం



నిమ్మకూరులో భూగర్భ డ్రైయినేజితో మరింత మెరుగైన పరిశుభ్ర వాతావరణం ఏర్పడుతుంది. లోకేష్‌కు నిమ్మకూరు గ్రామం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాం

- కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, టీడీపీ మండలాధ్యక్షుడు

గర్వకారణం



మంత్రి లోకేష్ దత్తతతో నిమ్మకూరులో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. పంచాయతీ రికార్డుల డిజిటలైజేషన్, భూగర్భ డ్రైయినేజి మా గ్రామం నుంచే ప్రారంభించడం మా అందరికి గర్వకారణం **- జంపాని వెంకటేశ్వరరావు, సర్పంచ్, నిమ్మకూరు**

ఆదర్శ గ్రామం



అన్నీ సిమెంట్ రోడ్లు, భూగర్భ డ్రైయినేజీ, సంపూర్ణ పారిశుధ్యంతో నిమ్మకూరు ఆదర్శ గ్రామంగా నిలుస్తోంది. అనేక అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతుండడం రాష్ట్ర వ్యాప్తంగా నిమ్మకూరుకు ప్రత్యేక గుర్తింపునిస్తోంది

- అనగాని మురళీకృష్ణ, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి


పనులను పరిశీలిస్తున్న పీఆర్ ఏఈ రామారావు


ఆటపాకలో బోదెలోకి దూసుకుపోయిన ఆటో

అదుపుతప్పి బోదెలోకి దూసుకుపోయిన ఆటో

కైకలూరు: అతివేగంగా వెళుతున్న ఆటో అదుపుతప్పి బోదెలోకి దూసుకుపోయింది. కైకలూరు ఆటపాక వైపు వెళుతున్న ఆటో హోలీక్రాస్ స్కూల్ వద్ద కారును అధిగమించేందుకు ప్రయత్నించగా అదుపుతప్పి బోదెలోకి దూసుకుపోయింది. ఆ సమయంలో డ్రైవర్‌తో పాటు, ఆరుగురు ప్రయాణీకులు ఆటోలో ఉన్నారు. ఎవరికీ గాయాలు కాకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. వేగంగా నడిపిన ఆటో డ్రైవర్‌పై స్థానికులు ఆగ్రహాన్ని వ్యక్తం చేసి కైకలూరు టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బ్రిగేడ్ స్కూల్ విద్యార్థులకు కలెక్టర్ అభినందన

మచిలీపట్నం టౌన్: పట్టణంలోని పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో 71వ స్వాతంత్ర్య దిన వేడుకల్లో పోలీసు దళాలతో కలిసి మార్చ్ ఫాస్ట్ చేసి ప్రతిభ కనబరిచిన బ్రిగేడ్ స్కూల్ విద్యార్థులను జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, దేశభక్తిని అలవర్చుకొని విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదగాలన్నారు. జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ గద్దె అనురాధ, ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి విద్యార్థులను అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం, ఎస్పీ త్రిపాఠి, ఛైర్పర్సన్ గద్దె అనురాధ, డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్

దళితులపై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి

గుడివాడ టౌన్: దళితులపై దాడిచేసిన వారిని తక్షణం అరెస్టు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్.రఘు డిమాండ్ చేశారు. దొండపాడు దళితులపై జరిగిన దాడులను ఖండిస్తూ సంఘీభావ పోరాట సమితి ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చేపల చెరువుల పేరుతో రొయ్యలు సాగుచేయడం వలన కాలుష్యం పెరిగి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. దొండపాడు దళితులు ఆక్వా సాగు వల్ల ఉపాధి కోల్పోతున్నామని గగ్గోలు పెట్టినప్పటికీ అధికారులు పట్టించుకోలేదన్నారు. తవ్వుతున్న చెరువులను అడ్డుకున్న దళితులపై దాడులు చేసి 25 మందిని గాయపరిచారన్నారు. జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ర్యాలీ నిర్వహించేందుకు బయలుదేరిన దొండపాడు గ్రామ దళితులను పోలీసులు అడ్డుకున్నారని విమర్శించారు.

దాడులు చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు పెట్టి దోషులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మునిసిపల్ కార్యాలయం నుంచి కోతిబొమ్మ వరకు ర్యాలీ కొనసాగింది.


ర్యాలీ నిర్వహిస్తున్న దళిత సంఘాలు, సీపీఎం నేతలు

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నరసింహారావు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బి. రాయప్ప, సీపీఎం డివిజన్ కార్యదర్శి ఆర్.సి.పిరెడ్డి, వ్యకాస తూర్పు కృష్ణా కార్యదర్శి మురాల రాజేష్, సీఐటీయూ నాయకులు సుబ్బారావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్ బాబు, పి.వి.రావు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు జి.సూర్యవరప్రసాద్, ఎస్సీమాల, క్రిస్టియన్ మాల గౌరవ అధ్యక్షుడు గంజి వరప్రసాద్, కె.వి.పి.ఎస్.జిల్లా కార్యదర్శి సాల్మన్ రాజు, దళిత సంఘాల నాయకులు పొంగులేటి జయరాజు, రాంబాబు, జోజిబాబు, పంతగాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళపై దాడి

గుడివాడ టౌన్: అప్పు తీర్చలేదని మహిళను దూషించి దాడిచేసిన సంఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ ఎస్సై సోమేశ్వరరావు మంగళవారం కేసు నమోదు చేశారు. ఆర్‌సీఎం స్కూల్ వెనుక నివసిస్తున్న పామర్తి సువర్ల అదే ప్రాంత వాసి ఊరబాబు దగ్గర రూ.70 వేలు అప్పు తీసుకుంది. రూ.60 వేలు చెల్లించగా రూ.10 వేలు ఇవ్వవలసి ఉంది. ఈ క్రమంలో అప్పు తీర్చమని ఊరబాబు తన జుట్టు పట్టుకొని దాడిచేసి గాయపరచడమే కాక దుర్భాషలాడాడని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

పోలవరంలో పేకాటపై పోలీసుల దాడి

చాట్రాయి: చాట్రాయి మండలం పోలవరం గ్రామంలో మంగళవారం నిర్వహిస్తున్న పేకాటపై పోలీసులు దాడిచేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని రూ.7,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇదే గ్రామంలో జరుగుతున్న చిత్తులాటపై కూడా పోలీసులు దాడిచేశారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని రూ.1,900 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్సై పి.వి.కృష్ణారావు తెలిపారు.

పొలంలో నారు పీకుతుండగా పాము కాటు

అవనిగడ్డ: నాగాయలంక మండలం రేమాలవారిపాలెంకు చెందిన చేబ్రోలు నాగరాజు మంగళవారం పాముకాటుకు గురయ్యాడు. టి.కొత్తపాలెంలోని పొలంలో నారు పీకటానికి వెళ్లిన నాగరాజును పాము కాటు వేసింది. కుప్పకూలిపోయిన అతడిని తొలుత నాగాయలంక వైద్యశాలకు తరలించారు. అనంతరం అవనిగడ్డ ఏరియా వైద్యశాలకు తరలించి అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం మచిలీపట్నం తరలించారు.

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

16	1	18	20	14	15	18	3	18	5	1	20	15	18
P	A	R	T	N	E	R	C	R	E	A	T	O	R
-1	+1	-2	+1	-3	+1	-4	-1	+1	-2	+1	-3	+1	-4
O	B	P	U	K	F	N	B	S	C	B	Q	P	N
15	2	16	21	11	6	14	2	19	3	2	17	16	4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాసారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

1	2	3	4	5	6	6	4	2	1	3	5
C	O	U	S	I	N	N	S	O	C	U	I
1	2	3	4	5	6	6	4	2	1	3	5
R	E	A	S	O	N	N	S	E	R	A	O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRP గా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

19	13	9	12	5	12	1	21	7	8
S	M	I	L	E	L	A	U	G	H
+1	+2	+3	+4	+5	+1	+2	+3	+4	+5
T	O	L	P	J	M	C	X	K	M
20	15	12	16	10	13	3	24	11	13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

9	3	5	2	9	7
I	C	E	B	I	G
-1	-2	-3	-1	-2	-3
H	A	B	A	G	D
8	1	2	1	7	4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

20	1	2	12	5	3	8	1	9	18
T	A	B	L	E	C	H	A	I	R
+1	+3	+5	+7	+9	+1	+3	+5	+7	+9
U	D	G	S	N	D	K	F	P	A
21	4	7	19	14	4	11	6	16	27

గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : --------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. **20:44:: 35: ---------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: --------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. **3:27 :: 5: --------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ----------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయుల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూ్యరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడీబీఎంతోపాటు పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమవేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65

12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం

16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు


17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం


కొమ్ము సుందర్‌రాజు

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) అర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటలలోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సినిమాలు

నటరాజ్	: రతీమన్మధులు
రేవతి	: గౌతమ్‌నంద
మినీ రేవతి	: నిన్నుకోరి
వినాయక్	: జయజానకినాయక
సిరికృష్ణ	: లై
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రామ్‌శాంతి	: నక్షత్రం
బృందావన్	: దువ్వాడ జగన్నాధం
రామరాజు	: టాయిలెట్

బందరును అభివృద్ధి పథంలో నడుపుదాం

కోనేరు సెంటర్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి కొల్లు రవీంద్ర ● పట్టణంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

మచిలీపట్నం-టౌన్: బందరు పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కోనేరుసెంటర్‌లో మంగళవారం మంత్రి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సహకారంతో పోర్టును నిర్మిస్తామన్నారు. అమృత నిధులతో పట్టణంలో తాగునీటి రిజర్వాయర్లను అభివృద్ధి పరుస్తున్నామన్నారు. ఎంపీ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ, ఈ స్వాతంత్ర్య దినోత్సవం నాడు స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మునిసిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ మాట్లాడుతూ, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం, మునిసిపల్ కమిషనర్ ఎం. జస్వంతరావు, కౌన్సిలర్లు, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

విద్యాసంస్థలు, కార్యాలయాల్లో పతాకావిష్కరణలు

మచిలీపట్నం - రూరల్: పట్టణంలోని రామానాయుడుపేట జనసేన కార్యాలయంలో పార్టీ నాయకుడు వాలిశెట్టి మల్లి జాతీయ జెండాను ఎగురవేశారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకున్నారు. జిల్లాకు చెందిన పింగళి వెంకయ్య జాతీయ జెండాకు



రుస్తుంబాదలో గాంధీ విగ్రహానికి పూల మాలలు వేస్తున్న బాబాప్రసాద్

రూప కల్పన చేయడం మనందరికీ గర్వకారణమన్నారు. నేటి యువత దేశ భక్తి భావంతో అలనాటి మహనీయుల అడుగుజాడలలో నడవాలన్నారు. పార్టీ నాయకులు సాయిబాబు, శరత్, నిస్సార్, మౌలాలి, బాలు, సురేష్, శ్రీను,, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

14వ వార్డులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ దత్తత తీసుకున్న మునిసిపల్ స్కూల్‌లో త్రివర్ణ పతాకం ఎగుర వేశారు. రాష్ట్రపతి ప్రసంగాల స్ఫూర్తితో లయన్స్ క్లబ్ విద్యార్థులకు పుస్తకాలు, డైరీలు పంపిణీ చేస్తుందని బాలాజీ అన్నారు. కార్యక్రమంలో పంచపర్వాల సత్యనారాయణమూర్తి, కార్యదర్శి పుప్పాల శివరామకృష్ణ ప్రసాద్, గడ్డంరాజు, మాగంటి శ్రీనివాసరావు, ఏహెచ్ఎం అంజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

కృష్ణా విశ్వ విద్యాలయంలో..

కృష్ణా విశ్వవిద్యాలయంలో జాతీయ పతాకాన్ని ఉపకులపతి ఆచార్య సుంకర రామకృష్ణారావు ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పదన్నారు. దేశంలో అవినీతి, తీవ్రవాదాన్ని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. రిజిష్ట్రార్ వై.కె.సుందరకృష్ణ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో..

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా



కోనేరు సెంటర్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి రవీంద్ర. చిత్రంలో ఎంపీ కొనకళ్ల నారాయణరావు, ఛైర్మన్ బాబాప్రసాద్



పింగళి వెంకయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న లంకిశెట్టి బాలాజీ తదితరులు



ఎమ్డీవో కార్యాలయంలో పతాకావిష్కరణలో పాల్గొన్న ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, ఎమ్డీవో సూర్యనారాయణ, సిబ్బంది

నిర్వహించారు. బందరు అసెంబ్లీ ఇన్‌చార్జి రామిశెట్టి ప్రసాద్ త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. ప్రసాద్ మాట్లాడుతూ, ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే నేటి స్వాతంత్ర్యమన్నారు. 26వ వార్డులో స్వాతంత్ర్య సమరయోధుడు బాసం కోట మల్లయ్య స్మారక స్థూపం వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బుల్లెట్ ధర్మారావు, ఎండి.దాదా సాహెబ్, జాన్‌విక్టర్‌బాబు, పెయ్యలమధు, ఎన్.కుమారి, ఈవన మణిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆమ్‌ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో..

మల్కాపట్నంలోని ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకుడు ఆరిఫ్ జాతీయ జెండా ఎగుర వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. లెక్చరర్ రవిబాబు, గంగాధరరావు, తాజుద్దీన్, షాకత్, సూరి, బాజీ, నసీమా, తదితరులు పాల్గొన్నారు.

సర్కిల్ పేటలో..

సర్కిల్ పేటలోని సరస్వతీ ఏయూపీ పాఠశాలలో సాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ బి.శ్రీనివాస్, ప్రముఖ వ్యాపారవేత్త జంగాల హరనాథ్‌బాబు, బీజేపీ నాయకుడు పంతం గజేంద్ర పాల్గొన్నారు.

నోబుల్ కళాశాలలో...

నోబుల్ కళాశాలలో స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ పి.వి.వినీలా, జార్జ్ స్టీవెన్, తదితరులు స్వాతంత్ర్య ఉద్యమంలో మహనీయులు చేసిన త్యాగాలను విద్యార్థులకు వివరించారు.

వెంకటేశ్వర కాలేజీలో..

వెంకటేశ్వర కాలేజిలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సిహెచ్.వెంకటస్వామి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

స్టార్ కాలేజిలో..

స్టార్ కాలేజిలో స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా జరిగాయి. జయహో



ఎల్ఐసీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కొర్ల ప్రభాకర్‌ను సత్కరిస్తున్న ఎల్ఐసీ అధికారులు

కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు 117 మొక్కలు పంపిణీ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.బి. సతీష్‌కుమార్, హుస్సేన్, పి.శ్రీరాం, అయ్యప్పస్వామి తదితరులు పాల్గొన్నారు.

చల్లరాస్తా సెంటర్‌లో..

చల్లరాస్తా సెంటర్ వద్ద సామాజిక కార్యకర్త మైనంపూడి సాయిబాబు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గున్నయ్యశెట్టి జాతీయ పతాకాన్ని ఎగుర వేసి స్వాతంత్ర్య దిన విశిష్టతను తెలిపారు. ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి, వై.వి.ఆర్. రంగారావు, యుగంధర్, కొడాలి వెంకటేశ్వరరావు, చిలంకుర్తి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

టౌన్ హాలులో..

పట్టణంలోని టౌన్‌హాల్‌లో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో టీడీపీ నాయకుడు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో టౌన్‌హాల్ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ చిన్నం శివనాగేశ్వరరావు, మాణిక్యాలరావు, బొర్రా విఠల్, లంకిశెట్టి నీరజ, ఇలియాస్‌పాషా, మునిసిపల్ వైస్ ఛైర్మన్ పంచపర్వాల కాశీ విశ్వనాథం, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కుంచే నాని తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ కార్యాలయం వద్ద..

బందరు ఎల్ఐసీ కార్యాలయం వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో కొర్ల ప్రభాకర్‌ను ఎల్ఐసీ మేనేజర్ శ్రీనివాస్ తదితరులు బంగారు పతకంతో సన్మానించారు.

మునిసిపల్ ఉద్యోగులకు అవార్డులు

మచిలీపట్నం-టౌన్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన వేడుకలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు అవార్డులు ఇచ్చి సత్కరించారు.

మునిసిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, కమిషనర్ జశ్వంత్‌రావు ఈ అవార్డులు అందజేశారు. ఎల్.స్వామి అయ్యప్ప, బి.ఎన్.వి.లక్ష్మీ, వి.వి.రాజేంద్రప్రసాద్, ఎం.శ్రీనివాస్‌కుమార్, కె.ఆశా, ఉదయ భాస్కర్, రామశేఖర్, శేషుకుమార్, సుబ్రమణ్యం, ఏడుకొండలు, ప్రసాద్, సత్యనారాయణ, సుబాన్, కిరణ్‌బాబు, హనీఫ్, మెహబూబ్ బేగ్, నాంచారయ్య, నాగమల్లిఖార్జున రావు, నాగశ్రీనివాసరావు, కోటేశ్వరరావుకు అవార్డులు అందజేశారు.

నేడు గంగానమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట

నవీన్ మిట్టల్ కాలనీలో నూతనంగా నిర్మించిన గంగాన్మతల్లి ఆలయంలో బుధవారం ఉదయం గంగానమ్మతల్లి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం నిర్వహించనున్నట్టు మేకావాని పాలెం గ్రామ సర్పంచ్ జొన్నల పాండురంగారావు తెలిపారు. 16 నుంచి 20వ తేది వరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. చద్దినైవేద్యాలు, వేడి నైవేదాలు సమర్పిస్తారన్నారు - **మచిలీపట్నం-టౌన్**



పరిశుద్ధబాబు జన్మదిన వేడుకలు

మచిలీపట్నం-టౌన్: బిషప్ గాడెల్లి పరిశుద్ధబాబు జన్మదిన వేడుకలు మంగళవారం బందరులో జరిగాయి. 250 మంది సేవకులు, పాస్టర్లకు దుస్తులు, 200 మంది పిల్లలకు నోట్ పుస్తకాలు, మహిళలకు చీరలు పంపిణి చేశారు. అన్నదానం చేశారు. బీయూఐఎల్‌డీ సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5,7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	79, 86, 96
చికెన్ విత్ స్కిన్	154
చికెన్ స్కిన్‌లెస్	164

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (రూ.లలో)

ఫారం ధర	74
రిటైల్ ధర	88
చికెన్ విత్ స్కిన్	123
చికెన్ స్కిన్‌లెస్	145

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.3,00,000
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.27,900
వెండి (కిలో)	రూ40,300
వెండి (10 గ్రా)	రూ.403

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.57





కేశినేని భవన్‌లో మువ్వన్నెల జెండాను ఎగుర వేస్తున్న టీడీపీ అర్బన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుద్దా వెంకన్న, కొమ్మారెడ్డి పట్టాభి, జిల్లా కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దుర్గగుడి ఛైర్మన్ గౌరంగబాబు , గన్నే నారాయణ

స్వాతంత్ర్యోద్యమ లక్ష్యాలను సాధిద్దాం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

స్వాతంత్ర్యోద్యమ లక్ష్యాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేసేందుకు అహోరాత్రులు కృషి చేస్తున్నారని టీడీపీ నగర అధ్యక్షుడు బుద్దా వెంకన్న, ప్రధాన కార్యదర్శి కొమ్మారెడ్డి పట్టాభిలు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేశినేని భవన్‌లో మంగళవారం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం అనేక మంది వీరులు ప్రాణాలు అర్పించారని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దీర్ఘకాలిక లక్ష్యాలతో పనిచేస్తున్నారని చెప్పారు. పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేయటంలో రాష్ట్రం ముందుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తూమాటి ప్రేమ నాథ్, తాడి శకుంతల, జీవీ నరసింహారావు, ఉషారాణి పాల్గొన్నారు.

కేశినేని భవన్‌లో జెండా ఎగురవేసిన వెంకన్న, పట్టాభి

జిల్లా టీడీపీ కార్యాలయంలో ...

స్వాతంత్ర్యం కోసం అనేక మంది తమ ప్రాణాలను ఫణంగా పెట్టారని వారి ఆశయాలతో ముందుకు సాగుదామని దుర్గగుడి ఛైర్మన్ యలమంచిలి గౌరంగబాబు అన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆయన జాతీయ జెండా ఎగురవేశారు. అర్బన్ మాజీ కార్యదర్శి గన్నే వెంకటనారాయణ ప్రసాద్‌తో కలిసి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం మాట్లాడుతూ పార్టీలకతీతంగా అంతా చంద్రబాబుకు మద్దతు పలికి రాష్ట్రాభివృద్ధి దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్, ఎర్నేని వేదవ్యాస్, సొంగా సంజయ్ వర్మ, బోయిన సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

వాతావరణ సమతుల్యతకు మొక్కలు పెంచాలి



మొక్కలు నాటుతున్న ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ

గండిగుంట (ఉయ్యూరు): పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యతకు మొక్కలు నాటి సంరక్షించడం అందరు బాధ్యతగా గుర్తెరగాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ అన్నారు. మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెట్లను విచక్షణా రహితంగా నరికి వేయడం వల్ల వాతావరణంలో మార్పు లు గమనిస్తున్నామని, పట్టణాల్లో భవనాల నిర్మాణం వల్ల ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయన్నారు. ప్రతి ఇంటా ఖాళీ ప్రదేశంలో మొక్కలు నాటి పెంచడం వల్ల పర్యావరణ పరిరక్షణకు ఉపయోగ పడుతుందన్నారు. ప్రభు త్వం ప్రారంభించిన వనం - మనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యదర్శి వి.భాస్కరరావు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముంజులూరి కృష్ణకుమారి

స్వాతంత్ర్య స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి

ముంజులూరి కృష్ణకుమారి

విజయవాడ కల్చరల్: స్వాతంత్ర్య పోరాటంలో లక్షలాది మంది పాల్గొని ప్రాణత్యాగాలు చేశారని, వారు అందించిన స్వాతంత్ర్య స్ఫూర్తిని నేటి తరం యువత అందిపుచ్చుకోవాలని ఆకాశవాణి పూర్వ సంచాలకులు ముంజులూరి కృష్ణకుమారి అన్నారు. మొగల్రాజపురంలోని మధుమాలక్ష్మి చాంబర్స్‌లోని విజయవాడ కల్చరల్ సెంటర్‌లో విజయవాడ బుద్ధవిహార్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 'స్వాతంత్ర్యానికి ముందు రోజు' అన్న డాక్యుమెంటరీ వీడియో ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. 1947 ఆగస్టు 14న జరిగిన నాటకీయ, ఉత్కంఠ భరిత, చారిత్రాత్మక సంఘటనలకు ఈ ప్రదర్శన అద్దం పట్టిందన్నారు. కార్యక్రమంలో ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి గోళ్ల నారాయణరావు, కల్చరల్ సెంటర్ సీఈవో ఈమని శివనాగిరెడ్డి, బుద్ధ విహార్ కార్యదర్శి శుభాకర్ మేడసాని, డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ వెన్నా వల్లభరావు, మీనాక్షి క్రాఫ్ట్ ఛైర్‌పర్సన్ కె.మీనాక్షి పాల్గొన్నారు. అట్లూరి లవకుమార్ పర్యవేక్షణలో గాయకులు షానావాస్, రియాజ్, తస్లీన్, ప్రజ్ఞల సంగీత విభావరి ప్రేక్షకులు రంజింపజేసింది.



కొవ్వాడలంకలో విచారిస్తున్న తహసీల్దార్ మధుసుదనరావు, ఎస్సై మణికుమార్



బాధితుడు వెంకటేశ్వరరావు తదితరులు

‘కట్టుబాటు’పై కలెక్టర్ సీరియస్

● విచారించి చట్టప్రకారం చర్యలు తీసుకోండి ● తహసీల్దార్‌కు ఆదేశం

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

మండవల్లి(కొవ్వాడలంక): కొల్లేటిలంక గ్రామాల్లో కుల, గ్రామ కట్టుబాటుల ముసుగులో మండవల్లి మండలం కొవ్వాడలంక గ్రామంలో పెద్దల పెత్తనం అనే శీర్షికతో మంగళవారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంపై కలెక్టర్ లక్ష్మీకాంతం స్పందించారు. కట్టుబాటులు ఏమిటీ? పేదలను వేధించటం ఏమిటీ? అంటూ రెవెన్యూ అధికారులకు ఉదయాన్నే క్లాస్ తీసుకున్నారు. తక్షణం విచారించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందులో భాగంగా మంగళవారం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మధుసూదనరావు, మండవల్లి ఎస్సై మణికుమార్‌తో సమావేశమయ్యారు. కొల్లేటిలంకలో జరిగిన సంఘటనపై ఆరా తీశారు. నిన్నటి వరకు పెద్దల తీర్పుకు తలదించుకుని సుముఖత చూపిన బాధితులు ఒక్కసారిగా ‘ఆంధ్రజ్యోతి - ఏబీఎన్’ల ఎదుట మంగళవారం తమగోడును చెప్పుకున్నారు. పెద్దల చర్యలను వెల్లడించారు.

మండవల్లి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు, కొవ్వాడలంక మాజీ ఎంపీటీసీ సభ్యుడు, కొల్లేటి సంక్షేమ సంఘంనాయకుడు, ప్రస్తుతం ఎంపీటీసీ భర్త ఘంటసాల వెంకటేశ్వరరావు ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనం తనకు సంబంధించినదేనని ముందుకువచ్చారు. పెద్దలు చిత్ర హింసలకు గురిచేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. తహసీల్దార్ మదుసూధరావుకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనం వాస్తవమేనని స్పష్టంచేశారు. దాంతో తహసీల్దార్, ఎస్సైతో చర్చించారు. ఘంటసాల వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదును తీసుకుని కేసునమోదు చేయాలని, కులం కట్టుబాట్లు పేరుతో పెత్తనం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్సైని ఆదేశించారు.

అనంతరం కొవ్వాడలంకలో ఎస్సై మణికుమార్, తహసీల్దార్ మధుసూదనరావు పెద్దలతో మంగళవారం మధ్యాహ్నం సమావేశామయ్యారు. అదే సమయంలో మరో బాధితుడు అధికారుల ముందకు వచ్చి తన గోడు వినిపించాడు. భూమి వివాదంలో మాజీ ప్రజాప్రతినిధిని లింకు డ్యాంకుమెంట్స్ పేరుతో వేధింపులకు గురిచేస్తున్నట్లు పిర్యాదు చేశాడు. కొవ్వాడలంక మాజీ సర్పంచ్ ముంగర రాంబాబు అధికారులకు వివరించారు. దీంతో గ్రామ పెద్దలపై తహసీల్దార్, ఎస్సై ఆగ్రహం వ్యక్తంచేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. బాధితుల జోలికి వెళ్లినట్లు సమాచారం తెలిస్తే, చర్యలు తీవ్రస్థాయిలో ఉంటాయని వారు హెచ్చరించారు.

కౌతవరం పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం

జాతీయ జెండాను అవనతం చేయని వైనం

గుడ్లవల్లేరు : జాతీయ జెండా ఎగురవేసే నియమనిబంధలను కౌతవరం పంచాయతీ సిబ్బంది ఉల్లంఘించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉదయం ఆవిష్కరించిన జాతీయజెండాను ఎట్టి పరిస్థితులోను సాయంత్రానికి అవనతం చేయాలి. కాని కౌతవరం పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంగా వదిలేశారు. అలాగే కౌతవరంలోని గాంధీ మందిరంలోను ఎగురవేసిన జాతీయజెండాను ఊడా అవనత చేయలేదు. సిబ్బంది తీరుపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



రాత్రివేళ కూడా జాతీయజెండా..



కీసర టోల్‌గేట్ వద్ద బారులు తీరిన వాహనాలు

ముగిసిన సెలవులు.. రహదారిపై రద్దీ

కంచికచర్ల: విజయవాడ - హైదరాబాదు మార్గంలో మంగళవారం ట్రాఫిక్ రద్దీ పెరిగింది. హైదరబాదు నుంచి కోస్తా జిల్లాలకు వచ్చిన వారందరూ నాలుగు రోజుల సెలవులు ముగియటంతో మంగళవారం తిరుగు ప్రయాణమయ్యారు. జాతీయ రహదారిపై వాహనాలు చీమల్లా బారులు తీరాయి. కంచికచర్ల మండలం కీసర టోల్‌గేట్ వద్ద టోల్ రుసుం చెల్లించేందుకు వాహనాలు బారులు తీరాయి. వందల సంఖ్యలో వాహనాలు వస్తుండటంతో రుసుం చెల్లింపునకు ఆలస్యం జరుగుతుండడంతో వాహనాల రద్దీ పెరిగింది.

నెమలి వేణుగోపాలస్వామి ఆలయంలో

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నెమలి-గంపలగూడెం: నెమలి వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలను మంగళవారం ఘనం గా నిర్వహించారు. ఆలయ అర్చకుడు తిరునగరి గోపాలచార్యులు ఆధ్వర్యంలో హోమం నిర్వహించి భక్తులకు అన్నదానం, ప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం సమయంలో ఆలయ ప్రాంగణంలో యువకులకు ఉట్టికొట్టే పోటీలు నిర్వ హించారు. వేడుకలకు ఖమ్మం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ జి.కవిత హాజరయ్యారు.



ఊటుకూరులో ఉట్టికొడుతున్న యువకులు

ఊటుకూరు కోదండరామాలయంలో కృష్ణాష్టమి పురస్కరించుకుని పూజలు, ఉట్టి కొట్టే ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వడ్లమూడి రాజశేఖర్, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శివరామయ్య, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, సర్వేశ్వరరావు, ఆలయ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంకిత భావానికి గుర్తింపు

నందిగామ ఏఎంసీ ఛైర్మన్‌గా ‘చిరుమామిళ్ల’ ప్రమాణ స్వీకారం నేడు

నందిగామ: తెలుగుదేశం పార్టీలో మూడు దశాబ్దా లుగా అంకిత భావంతో పని చేస్తూ అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్న చిరుమామిళ్ల శ్రీనివాసరావుకు ఏఎంసీ ఛైర్మన్ పదవి దక్కింది. 1985 సంవత్సరంలో క్రియాశీల రాజకీయాల్లో ప్రవేశించిన ఆయన తెలుగు విద్యార్థి, తెలుగుయువత నాయకుడిగా పని చేశారు. 1991లో తొలి సారిగా నందిగామ మండల పార్టీ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. 1994లో దేవినేని వెంకటరమణ రాజకీయ రంగ ప్రవేశంనుంచి క్రియాశీల నేతగా ఎదిగారు. రమణ అడుగుజాడల్లో ముందుకు సాగారు. రమణ మరణానంతరం ఎమ్మెల్యేగా ఎన్నికైన దేవినేని ఉమామహేశ్వరరావుకు ఆయన అత్యంత సన్నిహితంగా మెలిగారు. పార్టీకి విధేయుడిగా గుర్తింపు పొందారు. నియోజకవర్గ పునర్విభజన తరువాత తంగిరాల ప్రభాకర రావుకు, ప్రస్తుత ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు ప్రధాన అనుచరుడిగా పని చేస్తూ వచ్చారు. సుబాబుల్, పత్తి ఇతర వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరలు కావాలంటూ పలు పోరాటాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై పోరాటాలు సాగించారు.

సుమారు 25 సంవత్సరాలుగా మండల టీడీపీ అధ్యక్షుడివగా పని చేసిన చిరుమామిళ్ల సాధారణ కార్యకర్తను సైతం ఆప్యాయంగా పలకరిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. జిల్లాలోని అందరు ఎమ్మెల్యే, ఎంపీలు, రాష్ట్రస్థాయి నేతలతో మంచి సంబంధాలున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, సినీ నటులు బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్‌తో పరిచయాలు ఉన్నాయి.



మీకోసం పాదయాత్రలో చంద్రబాబుతో చిరుమామిళ్ల శ్రీనివాసరావు (పాతచిత్రం)



ఎన్టీఆర్‌తో.. (పాతచిత్రం)

అంకిత భావం..

పార్టీపట్ల చిరుమామిళ్ల నిబద్దతను దృష్టిలో పెట్టుకుని జలనవరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఛైర్మన్ పదవికి ఎంపికచేశారు. ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరామ్‌రాజగోపాల్‌లతో సంప్రదించి నందిగామ ఏఎంసీ ఛైర్మన్‌గా శ్రీనివాసరావును నియమించారు. అంకిత భావానికి దక్కిన అందలంగా పార్టీ కార్యర్తలు భావిస్తున్నారు. ఆయన ఎంపికపై పలువురు హర్షం వ్యక్తంచేస్తున్నారు. నేడు ప్రమాణస్వీకారం చేయనున్నారు.

స్వాతంత్ర్య సమరయోధులను కీర్తిస్తూ...

దేశభక్తిని ప్రబోధించిన విద్యార్థుల నృత్యాలు


స్కూల్ విద్యార్థులతో మంత్రులు, ఉపసభాపతి కలెక్టర్, ఎస్పీ , జడ్పీ చైర్‌పర్సన్ తదితరులు

మచిలీపట్నం-టౌన్ : స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు దేశభక్తిని ప్రబోధించాయి. తెలుగుగడ్డపై జన్మించిన పలువురి స్వాతంత్ర్య సమరయోధులను కీర్తిస్తూ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఉయ్యూరు శ్రీనివాస విద్యాసంస్థలు నమో నమో జనని, బల్లిపర్రు ఏపీ రెసిడెన్షియల్ హైస్కూల్ విద్యార్థులు వచ్చింది ఆగస్టు 15 అంటూ, బందరు జవహర్‌పబ్లిక్ స్కూలు విద్యార్థులు మత సామరస్యాన్ని తెలిపే శాంతినికేతన్ గీతంకు నృత్యం చేశారు. గుడివాడ మునిసిపల్ హైస్కూలు విద్యార్థులు స్వాతంత్ర్య ఉద్యమ కాలం నాటి సన్నివేశాలను జ్ఞాపకం చేస్తూ నృత్య ప్రదర్శన నిర్వహించారు. మచిలీపట్నం ప్రభుత్వ రాంజీ హైస్కూల్ విద్యార్థులు మతసామరస్యాన్ని తెలిపేలా, రెడ్డిగూడెం ఎ.కొండూరు కెజిబివి విద్యార్థులు నృత్యరూపకం అమరావతి ప్రాభవాన్ని చాటి చెప్పింది. బందరు నారాయణ హైస్కూల్ విద్యార్థులు మాతుఝేసలాం అంటూ భరతమాతను స్తుతిస్తూ నాట్యాన్ని ప్రదర్శించారు. విద్యార్థులకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి యనమల రామకృష్ణుడు, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ళనారాయణరావు, తదితరులు బహుమతులు అందజేశారు.

పోలీసుల జాగిలం విన్యాసాలు



అల్లూరి సీతారామరాజు వేషధారణలో ఉయ్యూరు శ్రీనివాస ఇన్‌స్టిట్యూషన్స్ విద్యార్థి

అలరించిన డాగ్ షో

పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసు జాగిలాలు అపురూపమైన ప్రదర్శననిచ్చాయి. వాసన చూసి వస్తువును పసిగట్టాయి. ఒక బాక్సులో ముందస్తుగా ఉంచిన వస్తువును పలుమార్లు తారుమారు చేసినా గుర్తించగలిగాయి. నేరస్థుని పట్టుకోవడంలో జాగిలాలు చూపిన నైపుణ్యం అందరినీ అబ్బురపరిచింది. మండుతున్న రింగుల లోంచి జాగిలాలు దూకి తమ తెగువను ప్రదర్శించాయి. నేరస్థుల వాసనను పసిగట్టి దారిలో వారు పడేసిన వస్తువులను తీసుకుని రావడంపై రాజా అనే జాగిలం ఇచ్చిన డెమో ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.

శకటాలపై ప్రగతి సూచికలు

మచిలీపట్నం-టౌన్ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం వివిధ శాఖలకు చెందిన శకటాలు ఆయా శాఖల ప్రగతికి దర్పణం పట్టాయి. శకటాలపై వినూత్న రీతిలో ప్రగతిసూచికలు ప్రదర్శించారు. ముందుగా అక్షరకృష్ణ సమితి ఆధ్వర్యంలో శకటాలు ప్రదర్శించారు. ఇల్లాలు చదువు ఇంటికి వెలుగు, రాతనేర్చుకో-తలరాత మార్చుకో అంటూ శకటం కొనసాగింది. రాష్ట్రంలో కృష్ణాజిల్లా అక్షరరాస్యతలో ప్రథమస్థానంలో ఉన్నట్టు శకటంపై గణాంక వివరాలు ప్రకటించారు. వ్యవసాయశాఖ శకటం పై రైతేరాజు అంటూ రైతును ప్రోత్సహిస్తూ శకటం ప్రదర్శించారు. రెయిన్‌గన్లు, వెదజల్లే వరి వంగడాలను శకటంపై ప్రదర్శించారు. ఎస్సీ కార్పొరేషన్ ముందు కళాకారులు డప్పులు వాయిస్తూ శకటం నడిచింది. అంబేద్కర్, బాబూ జగజ్జీవన్‌రామ్ వేషాలతో కళాకారులు ఆకట్టుకున్నారు. కుట్టుపనులు చేసే వారు, లాబరేటరీ నడిపే వారు, చెప్పులు కుట్టే వారు శకటంపై లైవ్ షోలో కనబడ్డారు. విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జి+3 ఇళ్ల నిర్మాణాలను ప్రదర్శించే శకటం అభివృద్ధికి సూచికగా నిలిచింది. ఎన్టీఆర్ హౌసింగ్, పచ్చని చెట్లుతో ఈ శకటం సాగింది. తొలిసారిగా విజయవాడ శకటం ఇక్కడ ప్రదర్శించారు. జలవనరులశాఖ శకటం పట్టిసీమ జలాలను కృష్ణాడెల్టాకు ఎలా వినియోగించింది ప్రదర్శించింది. గ్రామీణ నీటి సరఫరా శకటంపై గ్రామీణ ప్రాంతాల్లో ఆర్‌డబ్ల్యుఎస్ స్కీంలు ఎలా నిర్వహించేది ప్రకటించారు. మరుగుదొడ్ల నిర్మాణ ఆవశ్యకతను తెలిపే స్వచ్ఛభారత్ శకటం అందర్నీ ఆకట్టుకుంది. పశుసంవర్ధక శకటంలో ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు నెలకొల్పాలని సూచించింది. సర్వశిక్షా భియాన్ శకటం ముందు కూచిపూడి కళాకారుల నృత్యప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. ఆనందలహరి డిజిటల్ తరగతుల ఆవశ్యకతను శకటం పై ప్రదర్శించారు. 108, చంద్రన్న సంచార చికత్సలు వరుసగా కదిలాయి. వైద్య ఆరోగ్య శాఖ శకటంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో ఏఎన్ఎంలు గర్భిణిలకు, బాలింతలకు సేవలందించే కార్యక్రమాలను ప్రదర్శించారు. అనంతరం రెడ్‌క్రాస్ శకటం నడిచింది. నీటి యాజమాన్య సంస్థ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ చేస్తున్న సేవలను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల వివరాలను ప్రదర్శించింది. పట్టాభిరెడ్‌క్రాస్, స్త్రీశక్తి భవనాలు శకటాలు కదిలివెళ్ళాయి. సాంఘిక సంక్షేమశాఖ శకటం కోలాటాలతో కదిలింది. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థశకటంపై కిరాణాషాపులు, పచ్చళ్ళు, పిండిమరలు ప్రదర్శించారు. గిరిజన సంక్షేమశాఖ శకటంపై గిరిపుత్రిక, కల్యాణాలు ప్రదర్శించారు. గృహ నిర్మాణ సంస్థ శకటం అందర్నీ ఆకట్టుకుంది. ఉత్తమ శకటంగా డీఆర్‌డీఏ శకటం ఎంపికైంది. ద్వితీయ బహుమతికి వ్యవసాయశాఖ, వైద్య ఆరోగ్యశాఖలు పోటీపడాయి. రెండింటికి ద్వితీయబహుమతి వచ్చింది. తృతీయ బహుమతిని ఎస్సీ కార్పొరేషన్ అందుకుంది. అధికారులకు మంత్రి యనమల రామకృష్ణుడు, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ, కలెక్టర్ లక్ష్మీకాంతం, ఎస్పీ త్రిపాఠి బహుమతులు అందజేశారు.



శకటాలలో మొదటి బహుమతి అందుకుంటున్న డీఆర్‌డీఏ పీడీ చంద్రశేఖరరాజు . రెండో బహుమతి అందుకుంటున్న డీఎంహెచ్‌వో శాస్త్రి, వ్యవసాయశాఖ జేడీ నరసింహారావు, మూడో బహుమతి అందుకున్న ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యనారాయణ

వైభవంగా అష్టోత్తర శతకలశాభిషేకం


స్వామికి అభిషేకం చేస్తున్న ఆలయ పర్యవేక్షకులు మధుసూదనరావు

మోపిదేవి : మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామి జన్మనక్షత్రం కృత్తిక నక్షత్రాన్ని పురస్కరించుకుని అష్టోత్తర శతకలశాభిషేకం వైభవంగా నిర్వహించారు. స్వామి కృత్తిక నక్షత్రం, అష్టోత్తర శతకలశాభిషేకం ప్రారంభించి సంవత్సరం పూర్తికావటంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 202 మంది భక్తులు రుద్రాభిషేకం, వారాభి షేకానికి 632, స్వామి కళ్యాణానికి 70 మంది, సర్పదోషానికి 192 టిక్కెట్లను ఆలయంలో విక్రయించగా, ఇంతవరకు ఇలాంటి విక్రయం ఏనాడూ జరగలేదని అధికారులు పేర్కొన్నారు. మంగళవారం దాదాపు 30 వేల మంది భక్తులు స్వామివార్లను దర్శించుకున్నట్లు ఆలయ అధికారుల అంచనా. ప్రధాన అర్చకుడు బుద్దు పవన్‌కుమారశర్మ, వేదపండితులు నౌఢూరి విశ్వనాథ సుబ్రహ్మణ్యశర్మల ఆధ్వర్యంలో అర్చక బృందం శాస్త్రోక్తంగా స్వామివారికి రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఆలయ పర్యవేక్షకులు మధుసూదనరావు, నాగమల్లేశ్వరరావు, చెన్నకేశవులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.


ఆలయంలో భక్తుల కిటకిట

ముగిసిన సుబ్రహ్మణ్యేశ్వరుడి పవిత్రోత్సవాలు



ముదినేపల్లి : సింగరాయపాలెం - చేవూరుపాలెంలో సెంటర్‌లో వేంచేసి ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న స్వామి పవిత్రోత్సవాలు మంగళవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా దేవస్థానం వద్ద గోపూజ, హోమకార్యక్రమాలు, మహాపూర్ణాహుతి, మహాకుంబాభిషేకం, పవిత్రజల సంప్రోక్షణ తదితర పూజా కార్యక్రమాలను దేవస్థానం ధర్మకర్తల మండలి అధికారులు, అర్చకులు నిర్వహించారు. దేవస్థానం ఎసి ఎం శారదా కుమారి, చైర్మన్ పరసా విశ్వేశ్వరరావు తదితరులు పవిత్రోత్సవ హోమ కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం స్వామివారికి పట్టు పవిత్రాలను అందచేశారు. పవిత్ర జల సంప్రోక్షణతో స్వామివారికి అభిషేకాలు, పూజలు జరిపారు. ప్రముఖ యాజ్ఞీకుడు గూడూరు రామకృష్ణశర్మ, ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్రశర్మ ఆధ్వర్యంలో వేదపారాయణదారు తోట శివశంకరశర్మ, అర్చకుడు రుద్రపాక బాలగంగాధర్ తిలక్ హోమ, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వరుడి మాసకళ్యాణం కన్నుల పండువగా జరిగింది. పలువురు దంపతులు స్వామి కళ్యాణాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పవిత్రోత్సవ పూజల్లో పాల్గొని అభిషేకాలను జరిపారు. ధర్మకర్తల మండలి సభ్యులు పసుపులేటి ప్రభావతి, మీగడ నాగశ్రీనివాసరావు, రెడ్డినాగరాజు, వెంకటనారాయణ, కమ్మిలి విశ్వేశ్వరావు, కాకరాడ బాయమ్మ, చేబోయిన సత్యనారాయణ, దేవస్థానం పసుపులేటి నరసింహారావు పట్టు పవిత్రాలతో స్వామికి పూజలు నిర్వహించారు.


పూర్ణాహుతి నిర్వహిస్తున్న ఏసీ, చైర్మన్, అర్చకులు

బందరును అభివృద్ధి పథంలో నడుపుదాం

కోనేరు సెంటర్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి కొల్లు రవీంద్ర ● పట్టణంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

మచిలీపట్నం-టౌన్: బందరు పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కోనేరుసెంటర్‌లో మంగళవారం మంత్రి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సహకారంతో పోర్టును నిర్మిస్తామన్నారు. అమృత నిధులతో పట్టణంలో తాగునీటి రిజర్వాయర్లను అభివృద్ధి పరుస్తున్నామన్నారు. ఎంపీ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ, ఈ స్వాతంత్ర్య దినోత్సవం నాడు స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ మాట్లాడుతూ, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం, మునిసిపల్ కమిషనర్ ఎం. జస్వంతరావు, కౌన్సిలర్లు, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

విద్యాసంస్థలు, కార్యాలయాల్లో పతాకావిష్కరణలు

మచిలీపట్నం - రూరల్: పట్టణంలోని రామానాయుడుపేట జనసేన కార్యాలయంలో పార్టీ నాయకుడు వాలిశెట్టి మల్లి జాతీయ జెండాను ఎగురవేశారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకున్నారు. జిల్లాకు చెందిన పింగళి వెంకయ్య జాతీయ జెండాకు



రుస్తుంబాదలో గాంధీ విగ్రహానికి పూల మాలలు వేస్తున్న బాబాప్రసాద్

రూప కల్పన చేయడం మనందరికీ గర్వకారణమన్నారు. నేటి యువత దేశ భక్తి భావంతో అలనాటి మహనీయుల అడుగుజాడలలో నడవాలన్నారు. పార్టీ నాయకులు సాయిబాబు, శరత్, నిస్సార్, మౌలాలి, బాలు, సురేష్, శ్రీను,, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

14వ వార్డులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ దత్తత తీసుకున్న మునిసిపల్ స్కూల్‌లో త్రివర్ణ పతాకం ఎగుర వేశారు. రాష్ట్రపతి ప్రసంగాల స్ఫూర్తితో లయన్స్ క్లబ్ విద్యార్థులకు పుస్తకాలు, డైరీలు పంపిణీ చేస్తుందని బాలాజీ అన్నారు. కార్యక్రమంలో పంచపర్వాల సత్యనారాయణమూర్తి, కార్యదర్శి పుప్పాల శివరామకృష్ణ ప్రసాద్, గడ్డంరాజు, మాగంటి శ్రీనివాసరావు, ఎహెచ్‌ఎం అంజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

కృష్ణా విశ్వ విద్యాలయంలో..

కృష్ణా విశ్వవిద్యాలయంలో జాతీయ పతాకాన్ని ఉపకులపతి ఆచార్య సుంకర రామకృష్ణారావు ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పదన్నారు. దేశంలో అవినీతి, తీవ్రవాదాన్ని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. రిజిస్ట్రార్ వై.కె.సుందరకృష్ణ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో..

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా



కోనేరు సెంటర్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి రవీంద్ర. చిత్రంలో ఎంపీ కొనకళ్ల నారాయణరావు, చైర్మన్ బాబాప్రసాద్



పింగళి వెంకయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న లంకిశెట్టి బాలాజీ తదితరులు



ఎమ్డీవో కార్యాలయంలో పతాకావిష్కరణలో పాల్గొన్న ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, ఎమ్డీవో సూర్యనారాయణ, సిబ్బంది

నిర్వహించారు. బందరు అసెంబ్లీ ఇన్‌చార్జి రామిశెట్టి ప్రసాద్ త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. ప్రసాద్ మాట్లాడుతూ, ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే నేటి స్వాతంత్ర్యమన్నారు. 26వ వార్డులో స్వాతంత్ర్య సమరయోధుడు బాసం కోట మల్లయ్య స్మారక స్థూపం వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బుల్లెట్ ధర్మారావు, ఎండి.దాదా సాహెబ్, జాన్‌విక్టర్‌బాబు, పెయ్యలమధు, ఎన్.కుమారి, ఈవన మణిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆమ్‌ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో..

మల్కాపట్నంలోని ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకుడు ఆరిఫ్ జాతీయ జెండా ఎగుర వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. లెక్చరర్ రవిబాబు, గంగాధరరావు, తాజుద్దీన్, షాకత్, సూరి, బాజీ, నసీమా, తదితరులు పాల్గొన్నారు.

సర్కిల్ పేటలో..

సర్కిల్ పేటలోని సరస్వతీ ఏయూపీ పాఠశాలలో సాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ బి.శ్రీనివాస్, ప్రముఖ వ్యాపారవేత్త జంగాల హరనాథ్‌బాబు, బీజేపీ నాయకుడు పంతం గజేంద్ర పాల్గొన్నారు.

నోబుల్ కళాశాలలో...

నోబుల్ కళాశాలలో స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ పి.వి.వినీలా, జార్జీ స్టీవెన్, తదితరులు స్వాతంత్ర్య ఉద్యమంలో మహనీయులు చేసిన త్యాగాలను విద్యార్థులకు వివరించారు.

వెంకటేశ్వర కాలేజీలో..

వెంకటేశ్వర కాలేజిలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సిహెచ్.వెంకటస్వామి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

స్టార్ కాలేజిలో..

స్టార్ కాలేజిలో స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా జరిగాయి. జయహో



ఎల్ఐసీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కొర్ల ప్రభాకర్‌ను సత్కరిస్తున్న ఎల్ఐసీ అధికారులు

కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు 117 మొక్కలు పంపిణీ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.బి. సతీష్‌కుమార్, హుస్సేన్, పి.శ్రీరాం, అయ్యప్పస్వామి తదితరులు పాల్గొన్నారు.

చల్లరాస్తా సెంటర్‌లో..

చల్లరాస్తా సెంటర్ వద్ద సామాజిక కార్యకర్త మైనంపూడి సాయిబాబు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గున్నయ్యశెట్టి జాతీయ పతాకాన్ని ఎగుర వేసి స్వాతంత్ర్య దిన విశిష్టతను తెలిపారు. ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి, వై.వి.ఆర్. రంగారావు, యుగంధర్, కొడాలి వెంకటేశ్వరరావు, చిలంకుర్తి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

టౌన్ హాలులో..

పట్టణంలోని టౌన్‌హాల్‌లో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో టీడీపీ నాయకుడు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో టౌన్‌హాల్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ చిన్నం శివనాగేశ్వరరావు, మాణిక్యాలరావు, బొర్రా విఠల్, లంకిశెట్టి నీరజ, ఇలియాస్‌పాషా, మునిసిపల్ వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీ విశ్వనాథం, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కుంచే నాని తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ కార్యాలయం వద్ద..

బందరు ఎల్ఐసీ కార్యాలయం వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో కొర్ల ప్రభాకర్‌ను ఎల్ఐసీ మేనేజర్ శ్రీనివాస్ తదితరులు బంగారు పతకంతో సన్మానించారు.

మునిసిపల్ ఉద్యోగులకు అవార్డులు

మచిలీపట్నం-టౌన్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన వేడుకలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు అవార్డులు ఇచ్చి సత్కరించారు.

మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, కమిషనర్ జశ్వంత్‌రావు ఈ అవార్డులు అందజేశారు. ఎల్.స్వామి అయ్యప్ప, బి.ఎన్.వి.లక్ష్మీ, వి.వి.రాజేంద్రప్రసాద్, ఎం.శ్రీనివాస్‌కుమార్, కె.ఆశా, ఉదయ భాస్కర్, రామశేఖర్, శేషుకుమార్, సుబ్రమణ్యం, ఏడుకొండలు, ప్రసాద్, సత్యనారాయణ, సుబాన్, కిరణ్‌బాబు, హనీఫ్, మెహబూబ్ బేగ్, నాంచారయ్య, నాగమల్లిఖార్జునరావు, నాగశ్రీనివాసరావు, కోటేశ్వరరావుకు అవార్డులు అందజేశారు.

నేడు గంగానమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట

నవీన్ మిట్టల్ కాలనీలో నూతనంగా నిర్మించిన గంగాన్మతల్లి ఆలయంలో బుధవారం ఉదయం గంగానమ్మతల్లి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం నిర్వహించనున్నట్టు మేకావాని పాలెం గ్రామ సర్పంచ్ జొన్నల పాండురంగారావు తెలిపారు. 16 నుంచి 20వ తేది వరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. చద్దినైవేద్యాలు, వేడి నైవేదాలు సమర్పిస్తారన్నారు - **మచిలీపట్నం-టౌన్**



పరిశుద్దబాబు జన్మదిన వేడుకలు

మచిలీపట్నం-టౌన్: బిషప్ గాడెల్లి పరిశుద్దబాబు జన్మదిన వేడుకలు మంగళవారం బందరులో జరిగాయి. 250 మంది సేవకులు, పాస్టర్లకు దుస్తులు, 200 మంది పిల్లలకు నోట్ పుస్తకాలు, మహిళలకు చీరలు పంపిణి చేశారు. అన్నదానం చేశారు. బీయూఐఎల్‌డీ సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.


టీటీడీ కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో బాలకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు


చిట్టిపాలెం గ్రామసభలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం. చిత్రంలో ఎమ్డీవో సూర్యనారాయణ, ఆర్డీవో సాయిబాబు, జిల్లాపరిషత్ సీఈవో సత్యనారాయణ తదితరులు

ఆరోగ్యకర సమాజాన్ని స్థాపించాలి

కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

మచిలీపట్నం-రూరల్: గ్రామాల్లో పరిశుభ్రత, శాంతియుత వాతావరణం నెలకొల్పితే అభివృద్ధి కనిపిస్తుందని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. మండల పరిధిలోని అరిశేపల్లి గ్రామ పంచాయతీ చిట్టిపాలెంలో మంగళవారం జరిగిన గ్రామ సభలో కలెక్టర్ మాట్లాడారు. సంక్షేమ పథకాలను వినియోగించుకుని కుటుంబ సంక్షేమం, వ్యక్తి సంక్షేమం పెంపొందించుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన సమాజ స్థాపనలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. 70 శాతం వ్యాధులు అపరిశుభ్రత నీటి వల్లనే వస్తాయన్నారు.

ఎమ్డీవోకు మొక్కలు నాటే బాధ్యత

చిట్టిపాలెంలో రెండు వేల మొక్కలు నాటాల్సిన అవసరముందని, ఈ బాధ్యత ఎమ్డీవో జి.వి.సూర్యనారాయణకు అప్పగిస్తున్నట్టు కలెక్టర్ పేర్కొన్నారు. రోజు రోజుకు వాతావరణంలో నైట్రోజన్ శాతం పెరగడం వల్ల ఆక్సిజన్ శాతం తగ్గిపోతోందని, ఇది మానవ ఆరోగ్య జీవనానికి ప్రమాదకరమని, అందువల్ల మొక్కలు జనాభా సంఖ్యను బట్టి నాటాలన్నారు. గ్రామంలో పంటకుంటలు తక్కువగా ఉండటంతో ఇంకా పది పంటకుంటలను పీఏసీఎస్ అధ్యక్షుడు కోటప్రోలు శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ పులి బసవయ్య, మాజీ సర్పంచ్ చండిక పాండురంగారావుకు అప్పగించారు. నూరుశాతం మరుగుదొడ్ల నిర్మించిన అంశాన్ని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రోడ్ల విషయమై ఏఈని అడిగి తెలుసుకున్నారు.

గృహాలు లేని 8మందికి ఎన్టీఆర్ గృహాలతో పాటు, ఇళ్ల స్థలాలను ఇవ్వాలని తహసీల్దారు నారదమునిని ఆదేశించారు. క్రిస్టియన్లకు శ్మశానవాటిక ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో సత్యనారాయణ, ఆర్డీవో సాయిబాబు, గ్రామసర్పంచ్ నరిశెట్టి నాగసునీత, ఎంపీటీసీ రాజా రమేష్, డీఎల్‌పీవో సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


ఇంగ్లీషు పాలెంలో గోపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పేర్ని నాని తదితరులు

ఇంగ్లీషు పాలెంలో వైభవంగా గోపూజలు

మచిలీపట్నం - టౌన్: కృష్ణాష్టమి సందర్భంగా యాదవ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంగ్లీషు పాలెంలో వైభవంగా గోపూజలు జరిగాయి. మాజీ ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య(నాని), వేమూరి నాగార్జున, బొర్రా విఠల్, లంకా సూరిబాబు, చిటికిన నాగేశ్వరరావు, నాయుడు కాశీ, మోటమర్రి నారాయణ, గాజుల భగవాన్, రఫీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాల సాయి ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.

గ్రామాల్లో మువ్వన్నెల పతాక రెపరెపలు

మచిలీపట్నం - రూరల్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఎమ్డీవో కార్యాలయంలో ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఎమ్డీవో జి.వి.సూర్యనారాయణ, సూపరింటెండెంట్ హేమాద్రి శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నెలకుర్రు పీఏసీఎస్‌లో...

మండల పరిధిలోని నెలకుర్రులో పీఏసీఎస్ అధ్యక్షుడు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ తలారి సోమశేఖరరావు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. స్వాతంత్ర్యం రావడానికి ప్రాణ త్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. పీఏసీఎస్ ఉపాధ్యక్షురాలు రాంబాయమ్మ, సొసైటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.


నెలకుర్రు పీఏసీఎస్ కార్యాలయంలో పతాక వందనం చేస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు తలారి సోమశేఖరావు, సభ్యులు



కానూరులో స్వాతంత్ర్య వేడుకల సభలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ, సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, తదితరులు

చిన్నాపురంలో...

మండల పరిధిలోని చిన్నాపురంలో అవేర్ హాస్టల్ ఆధ్వర్యంలో సాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచి తాడికొండ ధనమణి, డాక్టర్లు ఉడత్తు శ్రీనివాసరావు, సంజయ్ కుమార్, మాణిక్యం, కృష్ణ, నాయకులు పరంజ్యోతి, సాయన గోపాలరావు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఆధ్వర్యంలో...

మండల పరిధిలోని చిన్నాపురం పీఏసీఎస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు చలమలశెట్టి వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పీఏసీఎస్ కార్యదర్శి రాజులపాటి శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యులు విట్టంశెట్టి వెంకయ్య, దోవారి వెంకటేశ్వరరావు, చలమలశెట్టి వీరయ్య, కాగిత రాంబాబు, దాసి రోజానమ్మ, పలగాని వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, కాట్రా సత్యవతి, బొర్రా వెంకటదుర్గ, అద్దూరి శ్రీనివాసరావు, పడమట అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.ఎన్.గొల్లపాలెంలో...

మండల పరిధిలోని ఎస్.ఎన్.గొల్లపాలెంలో పంచాయతీ కార్యాలయం, యంపీయూపీ పాఠశాలలో జాతీయ పతాకాన్ని గ్రామ సర్పంచ్ మట్టా మోహననాంచారయ్య ఎగుర వేశారు. విద్యార్థులకు చెప్పులు, బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొల్లూరి సురేష్, ఉపాధ్యాయుడు మక్కే వెంకటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి కోదండరామయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్ పాల్గొన్నారు.


ఎస్.ఎన్.గొల్లపాలెం యంపీయూపీ పాఠశాలలో పతాకావిష్కరణ చేసిన సర్పంచ్ మోహననాంచారయ్య, ఎంపీటీసీ సురేష్ తదితరులు

చిట్టిపాలెంలో...

మండల పరిధిలోని అరిశేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం, చిట్టిపాలెం జిల్లా ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ లంకె నారాయణ ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయుల నుంచి స్ఫూర్తి పొందాలన్నారు. గ్రామ సర్పంచ్ నరిశెట్టి నాగసునీత, ఉపాధ్యాయులు, గ్రామ కార్యదర్శి నరసింహారావు, నరిశెట్టి రత్తయ్య, ఉప సర్పంచ్ పులి బసవయ్య, పీఏసీఎస్ అధ్యక్షులు కోటప్రోలు శ్రీనివాసరావు, చండిక పాండురంగారావు, ఎంపీటీసీ రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గోకవరం రెడ్డిపాలెంలో...

మండల పరిధిలోని గోకవరం రెడ్డిపాలెం వద్ద గల బాబా దర్బారులో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దర్బార్ అధ్యక్షుడు సయ్యద్ పీర్ జాతీయ పతాకాన్ని ఎగుర వేసి, దేశం కోసం మహనీయులు చేసిన ఉద్యమాలను వివరించారు. ఆనాటి ఐక్యమత్యంతోనే ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. డాక్టర్ నాగేశ్వరరావు, ఎస్.కె.కాలేషా, మాజీ సర్పంచ్ శ్రీరాముల రెడ్డి, సయ్యద్‌బాజీ, షేరాలి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కానూరులో...

అసమానతలు లేని సమాజం కోసం కృషి చేద్దామని ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ అన్నారు. కానూరులో గ్రామ సర్పంచ్ గోపు వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో చైర్మన్ జాతీయ పతాకాన్ని ఎగురు వేశారు. ఈ సందర్భంగా జరిగిన సంకల్ప పర్వ సంకల్ప సిద్ధి గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో సోదరభావం, శాంతియుత విలువలతో నడుచుకోవాలన్నారు. కొక్కిలిగడ్డ ప్రభుదాసు, పీతరాము, మోపిదేవి రాంబాబు, గోపు వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి జె.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణుని రాజనీతిజ్ఞత స్ఫూర్తిదాయకం

మచిలీపట్నం - టౌన్: శ్రీకృష్ణుని రాజనీతిజ్ఞత అందరికి స్ఫూర్తిదాయకమని జిల్లా ఇన్‌చార్జి మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. టీటీడీ కల్యాణ మండపంలో ఫ్లోర్‌లీడర్ పల్లపాటి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. మంత్రి యనమల మాట్లాడుతూ, ధర్మపక్షపాతి అయిన శ్రీకృష్ణుడు తన భక్తులకు రక్షణగా నిలిచారన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, ఎంపీ కొనకళ్ల నారాయణరావు, మాజీ మంత్రి నడకుదిటి నరసింహారావు, మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న మంత్రులు యనమల రామకృష్ణుడు, కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ల, ఎమ్మెల్సీ అర్జునుడు తదితరులు

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమవేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65

12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం

16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8



కొమ్ము సుందర్‌రాజు

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) అర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు రేపటి నుంచి

పెడన రూరల్: వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 17, 18 తేదీల్లో మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కేవీ రామకృష్ణ తెలిపారు. 17న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కార్పొరేషన్లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు, 18న కాపు కార్పొరేషన్ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మండల స్థాయి కమిటీ సభ్యులు, బ్యాంకు అధికారులు పాల్గొంటారన్నారు. అభ్యర్థులు ఉదయం 10 గంటలకు ఒరిజనల్ సర్టిఫికెట్లతో హాజరవ్వాలని సూచించారు.

అంబరాన్నంటిన సంబరాలు


పెడన మునిసిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న చైర్మన్ ఆనందప్రసాద్

పెడన: నియోజకవర్గంలో స్వాతంత్ర్య దిన వేడుకలు అంబరాన్నంటాయి. పట్టణంలో మంగళవారం పలు చోట్ల మువ్వెన్నల జెండాను ఎగురవేశారు. పురపాలక సంఘ కార్యాలయంలో చైర్మన్ బండారు ఆనందప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పలుచోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో ఇన్‌చార్జి కమిషనర్ జి.సుబ్బారావు, కౌన్సిలర్లు బెజవాడ నాగరాజు, పిచ్చుక సతీష్, గరికముక్కు చంద్రబాబు, శానాపతి భిక్షం, అమీనాబీ, మెహరున్నీసా, వైసీపీ సమన్వయకర్త ఉప్పాల రామ్‌ప్రసాద్, ఎంపీపీ రాజులపాటి అచ్యుతరావు, బండారు మల్లికార్జునరావు, దావు భైరవలింగం, కాంగ్రెస్ నాయకులు యక్కల నాగేశ్వరరావు, షేక్ మస్తాన్, కాలెపు సూరిబాబు, ఆకురాతి జనార్దన్, నాగభూషణం, నందం శ్రీనివాసరావు, విశ్వభారతి ప్రిన్సిపాల్ గౌరీప్రసాద్, డైరెక్టర్ ఏ.ఫణికుమార్, ఉపాధ్యాయులు శ్రీధర్, ధనలక్ష్మి, లక్ష్మి, జాతీయ భాషా పండిత్ కొసనం, సహాయ ఫౌండేషన్ ప్రతినిధులు ఉస్మాన్‌బాషా, కొత్తపల్లి విజయభాస్కర్, రౌతుల ప్రసాద్, కాగిత సాంబశివరావు, రిబ్బా పవన్‌కుమార్, ఎస్సై గణేష్‌కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దుర్గారమేష్, జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం గోపీ, సబ్ రిజిస్ట్రార్ జగన్ పాల్గొన్నారు.

బంటుమిల్లిలో స్వాతంత్ర్య ఉద్యమం లో ప్రాణాలు అర్పించిన త్యాగమూర్తుల ను ఆదర్శవంతంగా తీసుకోవాలని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు పేర్కొన్నారు. బంటుమిల్లిలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో డివి శేఖర్‌రావు, ఎంపీపీ వణాలమ్మ, బొల్లా వెంకన్న, మట్టా నాగబాబు, యిల్లూరి లీలాకృష్ణ, పుల్లారావు పాల్గొన్నారు.

గత విద్యాసంవత్సరంలో పదోతరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించిన వారికి ట్యాబ్‌లు అందించారు. కార్యక్రమంలో పాలడుగుల వెంకటేశ్వరరావు, ఎమ్‌డివో కళావతి, ఎమ్‌ఈవో ప్రసాధ్, కరుణజ్యోతి పాల్గొన్నారు.

పెడన రూరల్‌లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ రాజులపాటి అచ్యుతరావు, మండల ఉపాధ్యక్షురాలు ముచ్చు నాగేశ్వరమ్మ, ఎంపీడీవో రామకృష్ణ, ఈవోఆర్డీ హరనాధ్‌బాబు, ఎఈ ప్రసాద్, శివ, సీతారామయ్య, శ్రీనివాస్, ఎంవీ సత్యనారాయణ, మేకా ఆంజనేయులు, చెన్నూరు సర్పంచ్ లక్ష్మీరాణి, కాగిత శివపార్వతి, రుక్మిణి, మద్దంశెట్టి వాకాలరావు, సర్పంచ్ రాంబాబు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమణమ్మ, శ్రీవాసవి ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కుమార్‌బాబు పాల్గొన్నారు.

గూడూరు మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, ఎంపీడీవో పద్మ, ఎంపీటీసీ సభ్యుడు రవికుమార్, బత్తిన నాగలక్ష్మి, పోతన పురుషోత్తం, రత్తయ్య, బ్రహ్మం, త్రినాధ్, బొల్లా ప్రసాద్, చక్రవర్తి, సర్పంచ్ పెదపూడి ఈశ్వరరావు, డీసీ చైర్మన్ పోతనస్వామి, మాజీ సర్పంచ్ అన్నం హరిరామకృష్ణ, సుబ్రహ్మణ్యేశ్వరరావు, రత్తయ్య, వైసీపీ మండల అధ్యక్షుడు బొమ్ము బాబు, పెడన మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ అర్జునభాస్కరరావు, ఎంపీటీసీ సభ్యుడు రవికుమార్, మధుసూద నరావు, నాగూర్, ప్రసాద్ పాల్గొన్నారు.

కృత్తివెన్ను మండలంలో వాడవాడలా జాతీయ జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భరత్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సత్యనారాయణ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై లోవరాజు, హాస్పటల్‌లో అభివృద్ధి కమిటీ చైర్మన్ చిలుకూరి చంద్రశేఖర్, శీతనపల్లి, కొమాళ్లపూడి, యండపల్లి పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు కూనసాని వరలక్ష్మి, కూనసాని అరుణకుమారి, పుప్పాల నర్సింహారావులు, కొమాళ్లపూడి సొసైటీ బ్యాంక్ వద్ద అధ్యక్షుడు రాధాకృష్ణ, కృత్తివెన్ను సెంటర్‌లో బీజేపీ నాయకులు జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. పంచాయితీ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలాలు, ఇతర కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఎగురవేశారు. పెన్నమదిబ్బ ఎంపీపీ పాఠశాలకు గ్రామపెద్దలు దేశనాయకుల చిత్రపటాలను బహుకరించారు. లక్ష్మీపురం హైస్కూల్లో పదో తరగతి పరీక్షల్లో మొదటి, రెండు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు పులగం ప్రసాద్ నగదు బహుమతి అందించారు. కొమాళ్లపూడి హైస్కూల్లో పదోతరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు, ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన విద్యార్థులకు సర్పంచ్ అరుణకుమారి నగదు బహుమతులతో పాటు, షీల్డ్‌లను అందించారు. గుడిదిబ్బ పల్లిపాలెంలో బస్వాని నీలాజలం విద్యార్థులకు పుస్తకాలు అందించారు.


జెండాను అవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు


జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కాసగాని తదితరులు


కొమాళ్లపూడి హైస్కూల్లో.. చిన్నారులు

ఇద్దరికి ఉత్తమ సేవా అవార్డులు

కృత్తివెన్ను: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం అందించిన ఉత్తమ సేవా అవార్డులను మండలంలో ఇద్దరు అధికారులు అందుకున్నారు. ఉత్తమ తహసీల్దార్‌గా భరత్‌రెడ్డి అవార్డు అందుకున్నారు. తోటి ఉద్యోగులతో పాటు కార్యాలయ సిబ్బంది ఆయనను అభినందించారు. ఏఎస్సై రంగనాథరావు సేవా అవార్డును అందుకోగా ఆయనను ఎస్సై లోవరాజు, సిబ్బంది అభినందించారు.

కోలాహలంగా కృష్ణాష్టమి


పురవీధుల్లో ఊరేగుతున్న శ్రీకృష్ణుడు


ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా కోలాటం

గూడూరు: మండల పరిధిలోని పలు గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు కోలా హలంగా నిర్వహించారు. గూడూరులోని ద్వారకానగర్‌లో యాదవ సంఘం పర్య వేక్షణలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిం చారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో శ్రీకృష్ణుని విగ్రహాన్ని పురవీధుల్లో ఊరే గించారు. కార్యక్రమంలో భక్తులు శ్రీకృష్ణుడికి హారతులు, కానుకలు సమర్పించారు.

పెడన రూరల్‌లో కృష్ణాష్టమి సంద ర్భంగా మంగళవారం మండలంలోని వైష్ణవ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెన్నూరులోని లక్ష్మీనర సింహస్వామి దేవాలయం, చేవేంద్రలోని మదన గోపాలస్వామి దేవాలయం, కొప్పల్లిలోని రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

'ప్రొటోకాల్' రగడ.. డీఈవోకు ఫిర్యాదు

గూడూరు: గూడూరులోని ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జెండాలు ఆవిష్కరించాల్సి ఉండగా, నిబంధలకు నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ కమిటీ చైర్మన్లతో జెండాలను ఎగురవేయించడం వివాదాస్పదంగా మారింది. నగరం దళితవాడలోని ఉర్దూ పాఠశాల హెచ్‌ఎం రిజియా సుల్తానా, పఠాన్‌పేట ఉర్దూ పాఠశాల హెచ్‌ఎం హివైసున్నీసాలు స్థానిక ఎంపీటీసీ సభ్యులకు ముందస్తు సమాచారం ఇవ్వలేదు. వేడుకలు నిర్వహించే మంగళవారం అదరాబాదరగా ఫోన్లో జెండావిష్కరణకు హాజరుకావాలని ఎంపీటీసీ సభ్యులు గొరిపర్తి రవికుమార్, బత్తిన నాగలక్ష్మిలను కోరారు. గూడూరు మండలపరిషత్, పంచాయతీ కార్యాలయాలు, పఠాన్‌పేట హిందూ పాఠశాల జెండావేడుకల్లో పాల్గొని ఉర్దూ పాఠశాలకు వచ్చిన ఎంపీటీసీ సభ్యులు అప్పటికే జెండావిష్కరణ చేసి ఉండటాన్ని చూసి అవాక్కయ్యారు. దీనిపై వివరణ కోరగా మీరు రారు అనుకొని స్కూల్ కమిటీ సభ్యులతో జెండావిష్కరణ చేయించామంటే సమాధానం చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా జెండావిష్కరణ చేస్తారా అంటూ ఎంపీటీసీ సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. దీనిపై స్కూల్ అసిస్టెంట్ ఆలీహుస్సేన్ స్పందిస్తూ మీరు ఆలస్యంగా వస్తే ఎంతసేపు వేచిచూస్తాం, పార్టీ మండల అధ్యక్షుడు పోతనస్వామి మమ్మల్ని జెండావిష్కరణ చేసుకోమన్నారని, అందుకే జెండావిష్కరణ చేశామని సమాధానం చెప్పారు. దీనిపై ఎంపీటీసీ సభ్యులు డీఈవో దేవానందరెడ్డి, ఎంపీపీ, ఎంఈవోలకు ఫిర్యాదు చేశారు. విచారణ చేసి చర్యలు తీసుకుంటామని డీఈవో తెలిపారు.

లజ్జబండ డ్రెయిన్ వద్ద ఎత్తిపోతలు ప్రారంభం

● ప్రారంభించిన ఎమ్మెల్యే కాగిత

బంటుమిల్లి: మండలంలోని లజ్జబండ డ్రెయిన్ వద్ద ఎత్తిపోతల పథకాన్ని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు మంగళవారం ప్రారంభించారు. ముంజులూరు ఆయకట్టు పరిధిలోని సుమారు 400 ఎకరాలకు సాగునీరు అందకపోవటంతో లజ్జబండ డ్రెయిన్ నుంచి ట్రాక్టర్ల ద్వారా మోటర్ల సహాయంతో ఎత్తిపోతలను ప్రారంభించారు. భవిష్యత్‌లో 24 గంటల పాటు 10హెచ్‌పీ మోటర్లను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గుడిశేవ శ్రీరామూర్తి, యిల్లూరి లీలాకృష్ణ, కూనపరెడ్డి వీరబాబు, గౌరిశంకర్, మట్టా నాగబాబు, బడుగు వెంకటేశ్వరరావు, శరణం సూర్యప్రకాష్, ఏఈ సూర్యభరత్ తదితరులు పాల్గొన్నారు

దాతల సాయం అభినందనీయం

గూడూరు: పాఠశాల విద్యాభివృద్ధికి దాతల సేవలు అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. గూడూరు ప్రాథమిక పాఠశాల మెయిన్‌లో విద్యార్థులకు ప్రముఖ ధన్వంతరీ ఆచార్య టైలు, బెల్టులు, స్వీట్లు అందజేశారు. గూడూరు ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి హైదరాబాద్‌లో స్థిరపడిన గూడూరుకు చెందిన సన్నాల నాగేంద్రం రూ.10500 హైస్కూల్‌కు అందజేశారు. తల్లిదండ్రులు పోతురాజు, రత్నాబాయి ల జ్ఞాపకార్థం 6 నుంచి 10వ తరగతి వరకు వార్షిక పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వారికి ఈ నగదు అందజేశారు. కాంట్రాక్టరు మోటేపల్లి రత్నారావు విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెదపూడి ఈశ్వరరావు, బత్తిన నాగలక్ష్మి, రవికుమార్, డీసీ చైర్మన్ పోతనస్వామి, మోటేపల్లి రత్నారావు, మాజీ సర్పంచ్ అన్నం హరిరామకృష్ణ, హెచ్‌ఎంలు అనురాధ, లక్ష్మీనాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

గుడివాడ రూరల్: పేదలకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో లయన్స్ క్లబ్ ప్రగతి అధ్యక్షుడు ఉపద్రష్ట రాంబాబు అన్నారు. మంగళవారం బిళ్ళపాడులో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని బిళ్లపాడు ప్రాథమిక వైద్యశాలలో ఆర్ఆర్ఐ హోమియో వారు రోగులకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. విజయవాడ రమేష్ హాస్పిటల్ వారు ఈసీజీ పరీక్షలు 200 మందికి జరిపి ఉచిత మందులు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ సెక్రెటరీ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు క్లబ్ సేవా కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు శేఖర్, పి. నాంచారయ్య, కె.వి. రమణ, మహావీర్‌జైన్, ఆర్. మురళి, చంద్రశేఖర్, బి. సుధాకర్ పాల్గొన్నారు.

చెత్త తొలగించాలని టెలిఫోన్‌నగర్ వాసుల ఆందోళన

స్పందించిన కమిషనర్... చెత్త తొలగింపు



ఆందోళనకారులతో చర్చిస్తున్న కమిషనర్ ప్రమోద్‌కుమార్

నందివాడ: మండలంలోని టెలిఫోన్‌నగర్‌లో ఉన్న డంపింగ్ యార్డు వద్ద మంగళవారం నగరవాసులు ఆందోళన చేపట్టారు. గుడివాడ నుంచి తీసుకు వచ్చే చెత్తాచెదారాలను లోపల కాకుండా ఎం.ఎన్.కె. రహదారి పక్కన, ఆవాసాల మధ్య వేసి వెళ్ళిపోతున్నారని గ్రామ పీఏసీఎస్ అధ్యక్షుడు కొండపల్లి కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు చెత్త వేయడానికి గుడివాడ నుంచి వచ్చిన ట్రాక్టర్‌లను అడ్డుకొని గేట్లను మూసివేసి డంపింగ్‌యార్డు లోపలికి వెళ్ళకుండా నిలుపుదల చేశారు. ఎన్ని విడతలు కమిషనర్‌కు చెత్త గురించి చెప్పినా పట్టించుకోవడంలేదని, సమస్యకు పరిష్కారం దొరికే వరకు కదిలేది లేదని బురదలో దిగి ఆందోళన చేశారు. పోలీసుల సమచారంతో అక్కడకు చేరుకున్న కమిషనర్ ప్రమోద్‌కుమార్ కాలనీవాసులతో చర్చించారు. బయట చెత్తా చెదారాలు పడేయడంపై ట్రాక్టర్ డ్రైవర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాచ్‌మెన్‌ను పెట్టి బయట నుంచి వచ్చే చెత్తా చెదారాలను పడేయకుండా చూస్తానని హామీ ఇచ్చారు. చెత్తను ఇప్పుడే తొలగించాలని కాలనీవాసులు పట్టుపట్టగా వెంటనే ఎక్స్‌కవేటర్‌లను తెప్పించి తొలగించాలని అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. వెంటనే అధికారులు చెత్తను తొలగించడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో బోనం నాగేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి, గోపాలకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు నాగేశ్వరరావు, సుబ్బారెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పేదల విద్యాభివృద్ధికి దాతల సహాయం

నందివాడ: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చదువుల్లో ప్రోత్సాహించేందుకు దాతలు చేస్తున్న సేవలు ఆదర్శనీయమని గ్రామ కో ఆపరేటివ్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు మలిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక జడ్పీ పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కృష్ణారెడ్డి పాల్గొన్నారు. పాఠశాల నుంచి ట్రిపుల్ ఐటీకి ఎంపికైన సయ్యద్ రెహమాన్, ఎరికపాటి గీతికలకు ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున గ్రామ పూర్వ విద్యార్థి, సాఫ్ట్‌వేర్ సంస్థల అధినేత కోటిరెడ్డి అందించిన ఇచ్చిన ప్రోత్సాహకాలను కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు డేవిడ్‌రాజులు విద్యార్థులకు అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు డేవిడ్‌రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలి

గుడివాడ రూరల్: ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్ళడానికి అధికారులు, పంచాయతీ కార్యవర్గం కృషి చేయాలని డీఎల్‌పీవో విక్టర్ అన్నారు. మంగళవారం లింగవరం పంచాయతీ కార్యాలయంలో డీఎల్‌పీవో గ్రామసభ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ మలిరెడ్డి నరసారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు కళ్ళేపల్లి శంకరరావు, లింగవరం గ్రామస్తులు, కార్యదర్శి, కోటయ్య పంచాయతీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు

గుడివాడ టౌన్: స్థానిక కాకర్ల వీధిలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో కృష్ణాష్టమి సందర్భంగా మంగళవారం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు ఉట్టికొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



ఉట్టికొడుతున్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు

తూర్పుకృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ(చంటి), దేవస్థానం చైర్మన్ జోగా బాలకృష్ణ, ఈవో యార్లగడ్డ వాసు, అల్లాడ శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

త్యాగాల ఫలితం స్వాతంత్ర్యం



ఆర్డీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న ఆర్డీవో

గుడివాడ టౌన్: స్వాతంత్ర్య సముపార్జనకు ఎందరో జాతినేతలు చేసిన త్యాగ ఫలితం వలనే స్వాతంత్ర్యం సిద్ధించిందని ఆర్డీవో ఎం. చక్రపాణి అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం జాతీయజెండాను ఆవిష్కరించారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ మహేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. వన్‌టౌన్, టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లలో వన్‌టౌన్ సీఐ ఎం.వి. దుర్గారావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఎస్సైలు సోమేశ్వరరావు, చంటిబాబు, శ్రీహరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ప్రసంగించారు. తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి), అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జి), టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, పలువురు కౌన్సిలర్లు, మహిళా నేతలు పాల్గొన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామినేని వెంకటకృష్ణ ఆవిష్కరించారు. గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు. స్థానిక జగన్నాథపురంలోని బీజేపీ పట్టణ కార్యాలయంలో జాతీయ జెండాను పట్టణ శాఖ అధ్యక్షుడు వలపర్ల వెంకటేశ్వరరావు, కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ హితేంద్ర (నాని)లు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...

అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించారు. జలవనరుల శాఖ కార్యాలయంలో గుత్తా చంటి, స్థానిక రాజబాపయ్యచౌక్‌లో జనసేన సేవాదళ్ ఆధ్వర్యంలో బూరగడ్డ శ్రీకాంత్ , శొంఠి ధర్మారావు చౌక్‌లో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మరీదు విజయలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రణవాశ్రమంలో పంద్రాగస్టు దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పి.ఎల్.వి. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించారు. తొలుత బాపూజి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.ప్రమోద్‌కుమార్ మహనీయుల త్యాగాలను కొనియాడారు. పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. ది గుడివాడ అర్బన్ బ్యాంక్‌లో చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జి) జాతీయ జెండాను ఆవిష్కరించారు. బ్యాంక్ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ రావి హరిగోపాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో చౌదరి, డైరెక్టర్లు పాల్గొన్నారు. డివిజనల్ పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో పౌర సంబంధాల అధికారిణి కె. సుభాషిణి జెండా ఆవిష్కరించారు. రైల్వే ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ వద్ద గల యూనియన్ కార్యాలయంలో ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షులు పొంగులేటి జయరాజు, సీనియర్ సెక్షన్ ఇంజినీర్ నరసింహమూర్తిలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు చౌక్‌ల వద్ద జాతీయజెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శిష్ట దత్తాత్రేయులు, గానుగల వీరనేతాజి, వడ్డాది రాజేష్, భాగవతుల కోదండపాణి, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఎన్జీఓ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఫరీద్‌బాషా, రాజేంద్రప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎజికె హైస్కూల్ వద్ద ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు అంగడాల సతీష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బస్టాండ్ సెంటర్‌లో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ గోర్జి సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



అర్బన్ బ్యాంక్ కార్యాలయంలో చైర్మన్ బాబ్జి



మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ యలవర్తి



స్వాతంత్ర్య సమరయోధులను సత్కరిస్తున్న బీజేపీ పట్టణ శాఖ నేతలు

మరువలేము జాతి నేతల త్యాగాలు



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న విశ్వభారతి విద్యా సంస్థల చైర్మన్ శ్రీమన్నారాయణ

గుడివాడ (రాజేంద్రనగర్): స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన జాతి నాయకుల త్యాగాలు మరువలేనివని విశ్వభారతి విద్యా సంస్థల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ అన్నారు. స్థానిక స్వాతంత్ర్య దిన వేడుకల సందర్భంగా పాఠశాలలో జాతీయ పతాకాన్ని మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. రాధ, వైస్ ప్రిన్సిపాల్ కె. శివలక్ష్మి, సీఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు అవార్డుల ప్రదానం

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు ఏఏఎన్ఎం అండ్ వివిఆర్ఎస్ఆర్ హైస్కూల్‌లో మంగళవారం 2016-17 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులు అవార్డు ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 11వ అదనపు జిల్లా జడ్జి గంటా వల్లభనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలైన విద్యార్థులకు స్వర్ణ, రజిత పతకాలను అందజేశారు. ఈ హైస్కూల్‌లో గత సంవత్సరం 10వ తరగతిలో ఓవరాల్ టాపర్‌గా నిలిచిన ఎం బ్యూలాకు ప్రథమ ర్యాంక్‌కు బంగారుపతకం, ద్వితీయ ర్యాంక్ సాధించిన ఎం కోకిల, రవికాంత్‌లకు రజిత పతకాలు అందచేశారు. అలానే బెస్ట్ అవుట్‌గోయింగ్ బాలికగా పుల్లేటి సాయిఆశ్రిత, బెస్ట్ అవుట్ గోయింగ్ బాలుడి రేవంత్‌పవన్‌కుమార్‌లకు అవార్డులను ప్రదానం చేశారు. అలానే 9.8 జిపిఎతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఈ ఐదుగురు విద్యార్థిని విద్యార్థులకు హైస్కూల్ మేనేజ్‌మెంట్ క్యాష్ అవార్డులను ప్రదానం చేశారు. విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు సాధించేందుకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులకు కూడా క్యాష్ అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 2015-16 సంవత్సరంలో పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభా అవార్డు పొందిన ఎస్. వినీల, ఎం. దివ్య, కె. నవీన్‌లకు ప్రభుత్వం నుంచి ఇచ్చిన ట్యాబ్‌లను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎన్ శ్రీనివాస్‌మూర్తి, సొసైటీ ఉపాధ్యక్షులు కృష్ణారావు, సొసైటీ సభ్యులు వెంకటరామారావు, ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఏఎన్ఎం హైస్కూల్ బెస్ట్ ఔట్‌గోయింగ్ బాలిక అవార్డును ఆశ్రితకు అందజేస్తున్న జడ్జిలు వల్లభనాయుడు, సిహెచ్.శ్రీనివాస్‌బాబులు

సినిమాలు

భాస్కర్ 70ఎంఎం :	లై
భాస్కర్ 35 ఎంఎం :	జయ జానకి నాయక
శ్రీరామ్ :	శమంతకమణి
శ్రీలక్ష్మి :	బాహుబలి -2
శ్రీ బ్రహ్మ :	గ్రీన్‌కార్డు
శ్రీ బాలాజీ :	నిన్ను కోరి
ఆనంద్ (ఏసీ) :	డిజె
సింధూర(జీ3) :	ఫిదా
బొమ్మరిల్లు 70 ఎంఎం :	నేనే రాజు నేనే మంత్రి
మినీ బొమ్మరిల్లు :	జయ జానకి నాయక


మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బోయిన కనకదుర్గ


నందివాడ మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా వందనంలో ఎంపీపీ పుట్టి శ్రీరావమ్మ, ఎంపీడీవో సువర్ణరాజు, ఎంఈవో సుభాష్‌చంద్రబోస్


గౌతమ్ విద్యార్థుల నృత్యాలు


ఎఎన్ఆర్ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

వాడవాడలా జెండా వందనం

గుడివాడ రూరల్: ఎందరో త్యాగధనుల పోరాటాల వలనే స్వాతంత్ర్యం సిద్ధించి వాటి ఫలాలు అనుభవిస్తున్నామని ఎంపీపీ బోయిన కనకదుర్గ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ జాతీయజెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె. జ్యోతి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఎ.వెంకటేశ్వరరావు, ఎంఈవో గంటా చిన వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు సుబ్బారావు, చుక్కా నాగలక్ష్మి, కో ఆప్షన్ సభ్యుడు కారే జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

●తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు మదన్‌మోహన్‌రావు, ప్రసాద్‌బాబు, ఎన్. వెంకటేశ్వరరావు, వీఆర్‌వోలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● గుడివాడ పంచాయతీ డివిజన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డీఎల్‌పీవో విక్టర్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

● గుడివాడ రూరల్ మండలం బొమ్ములూరు లారీ స్టాండ్‌లో జరిగిన వేడుకల్లో తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ జాతీయజెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు డొక్కు రాంబాబు, రామకృష్ణ, లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

●పంచాయతీ కార్యాలయాల్లో....

గుడివాడ రూరల్ మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో ఆయా సర్పంచ్‌లు జాతీయ జెండాలు ఎగురవేశారు. మోటూరులో సర్పంచ్ చీకటి పుణ్యశ్రీ, మోటూరు ప్రాథమిక, ఉన్నత, గురుకుల పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. చౌటపల్లిలో సర్పంచ్ ఇంటి లక్ష్మి, వలివర్తిపాడు పంచాయతీ కార్యాయలంలో సర్పంచ్ శాయన అనసూయమ్మ, బొమ్ములూరులో సర్పంచ్ వాసే లక్ష్మి, మల్లాయిపాలెం గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సాబెరుల్లాబేగ్, బిళ్లపాడులో సర్పంచ్ అవ్వారు రేణుకాదేవి జాతీయ జెండా ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. దొండపాడులో పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గద్దె వెంకట రామాంజనేయులు, లింగవరంలో సర్పంచ్ మలిరెడ్డి నర్సారెడ్డి జాతీయజెండా ఎగరవేసి మిఠాయిలు పంచారు.

● వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో....

బొమ్ములూరు యూపీ పాఠశాలలో ఎంపీపీ బోయిన కనకదుర్గ జెండా ఎగురవేయగా, సర్పంచ్ వి.లక్ష్మి పాల్గొన్నారు. దొండపాడు, చిలకమూడి ప్రాథమిక పాఠశాలల్లో లింగమనేని స్రవంతి, వలివర్తిపాడు, లింగవరం యూపీ పాఠశాలల్లో ఎంపీటీసీ సభ్యులు కళ్ళేపల్లి శంకరరావు, బిళ్లపాడు ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఎంపీటీసీ సభ్యురాలు చుక్కా నాగలక్ష్మి, కో ఆప్షన్ సభ్యుడు కారే జోసఫ్, సర్పంచ్ ఎ. రేణుకాదేవిలు జెండా ఎగురవేశారు.

క్వాలిటి ఫీడ్స్‌లో...

గుడివాడ రూరల్ : పామర్రు రోడ్డులోని రామనపూడి వద్ద క్వాలిటి ఫీడ్స్ కార్యాలయంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. క్వాలిటి ఫీడ్స్ అధినేత కోగంటి ఆంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గోపాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.


తహశీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన

నందివాడలో...

నందివాడ: నందివాడ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ పుట్టి శ్రీరావమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎందరో మహానుభావుల త్యాగ ఫలాల వలన స్వాతంత్ర్యం వచ్చిందని ఎంపీపీ అన్నారు. ఎంపీడీవో సువర్ణరాజు, ఎంఈవో గొరిపర్తి సుభాష్‌చంద్రబోస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు. మండల పోలీస్‌స్టేషన్ వద్ద గుడివాడ రూరల్ సీఐ శ్రీనివాస్, తహసీల్దార్ కార్యాలయం వద్ద శ్రీనివాస్‌నాయక్, నందివాడ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ తాడికొండ సుబ్బలక్ష్మి, పోలుకొండ జడ్పీ పాఠశాలలో సర్పంచ్ బోయిన నాగశ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు దాతలు ఇచ్చిన ప్రోత్సాహకాలను మండల టీడీపీ అధ్యక్షులు ఆరేకపూడి రామశాస్త్రి, ఎంపీటీసీ ఉప్పల వెంకటేశ్వరరావులు విద్యార్థులకు అందచేశారు. కుదరవల్లిలో సర్పంచ్ మునిముక్కు దుర్గ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మసిముక్కు వేణుగోపాల్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అన్ని పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

గుడ్లవల్లేరులో...

స్వాతంత్ర్య దిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె.వి. రమణ జాతీయ జెండా ఆవిష్కరించారు. గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వల్లభనేని వెంకటసుబ్బారావుచౌదరి, రెడ్డిపాలెం ఎంపీపీఎస్ పాఠశాలలో ఎంపీపీ కొసరాజు విజయభారతి, వివిధ గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, ప్రభుత్వ రంగ సంస్థల్లో జాతీయజెండాలు ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

విశ్వభారతిలో...

గుడివాడ (రాజేంద్రనగర్): స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాడిన నేతల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని గౌతమ్ స్కూల్స్ అధినేత కొసరాజు అవినాష్ అన్నారు. స్థానిక పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా మంగళవారం జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ రకాల విన్యాసాలు, అందరిని విశేషంగా ఆకర్షించాయి. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ కెకెఆర్, డైరెక్టర్ శ్రీతేజ, ప్రిన్సిపాల్ సత్యారామ్, విజయశేఖర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఆర్ కళాశాలలో...

నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్రాలు ఆనాడు మన నేతల త్యాగ ఫలాలని ఆంధ్ర యూనివర్శిటి ప్రొఫెసర్ అడ్డాడ నరసింహారావు అన్నారు. స్థానిక ఏఎన్ఆర్ కళాశాలలో స్వాతంత్ర్య దిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పర్వతనేని నాగేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శంకర్, కోశాధికారి కెఎప్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాజశేఖర్, డైరెక్టర్ పి.జె.ఎస్. కుమార్, అదనపు డైరెక్టర్ ఎన్ శివనాథ్, తదితరులు పాల్గొన్నారు. కోర్టు ఆవరణలో 11వ అదనపు జిల్లా జడ్జి గంటా వల్లభనాయుడు జెండా అవ్కిరించి స్వాతంత్ర్య దిన ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సిహెచ్ మాధవరావు, జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ శ్రీనివాసబాబు, బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులు పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో డాక్టర్ పొట్లూరి గంగాధరరావు జెండా ఆవిష్కరించారు. స్టేడియం కమిటీ వైస్‌చైర్మన్ పిన్నమనేని సాంబశివరావు, కమిటీ సభ్యులు బొగ్గరపు తిరుపతయ్య, కిలారపు రంగ ప్రసాద్, అడుసుమిల్లి శ్రీనివాసరావు, కోచ్‌లు పాల్గొన్నారు. మాంటిస్సోరి తెలుగు మీడింయ పాఠశాలలో వాసవీ క్లబ్ వనితా విదర్భపురి ఆధ్వర్యంలో ప్రతిభగల విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను ప్రదానం చేశారు. మున్సిపల్‌చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మహాత్మగాంధి, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిజి శేగు బబిత, జెడ్‌సి గోళ్ల మధులత, జి పరిసివాణి, సంఘ అధ్యక్షురరాలు కొత్త జోజికుమారి, కార్యదర్శి సామి ఝాన్సీరాణి, కోశాధికారి రవ్వా శాంతి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాలు గల చిన్నారుల భవిత పాఠశాలలో వాసవీ కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దిన వేడుకలు నిర్వహించారు. ఎంఈవో గంటా చినవెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరించగా కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు రాజేష్‌కన్నా దివ్యాంగ విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, మిఠాయిలు పంపిణీ చేశారు. శ్రీ విద్య జూనియర్, డిగ్రీకళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్. రాంబాబు జెండా ఆవిష్కరణ చేశారు. కరస్పాండెంట్ ఎస్ భారతి రాంబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతి నేతల వేషధారణలో అందరిని అలరించారు. ఎస్‌పిఎస్ స్కూల్‌లో జరిగిన వేడుకల్లో మున్సిపల్ ప్రతిపక్ష నేత చోరగుడి రవికాంత్ జెండా ఆవిష్కరించి ప్రతిభగల విద్యార్థులకు నగదు బహుమతిని అందచేశారు. పాఠశాల హెచ్‌ఎం జానీసాహెబ్, వ్యాయామ ఉపాధ్యాయులు మడకా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. 17వ వార్డు ఉర్దూ పాఠశాలలో అర్బన్ బ్యాంక్‌చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జి) జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి చిన్ను జ్ఞాపకార్థం విద్యార్థులకు స్వీట్‌ప్యాకెట్‌లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కామినేని రాజేంద్రప్రసాద్, షేక్ తాజుద్దీన్, ఎండి ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి వృద్ధాశ్రమంలో చీరల పంపిణీ

స్వాతంత్ర్య దిన వేడుకల సందర్భంగా ఉషోదయ పాఠశాల విద్యార్థులు ప్రిన్సిపాల్ తుమ్మల రత్న ఆధ్వర్యంలో బేతవోలులోని శాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు చీరలు, పండ్లు, తినుబండారాలు పంపిణీ చేశారు. పాఠశాలలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని అలరించాయి.


గుడివాడ కోర్టు ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న అదనపు జిల్లా జడ్జి గంటా వల్లభనాయుడు

కూరగాయల ధరలు

టమోట	38					కంద	24
వంకాయ	24					బీట్‌రూట్	22
బీర	13					కీరదోస	18
బెండ	18	క్యారెట్	50	దోస	12	బీన్స్	56
దొండ	15	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	24	కాప్సికం	46
కాకర	13	ఉల్లిపాయలు	23	చేమదుంప	25		
మిర్చి	16	గోరుచిక్కుడు	20				

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
● విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
● అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
● సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
● పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?


ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్
3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు
4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్
5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో బ్రిటిష్ రిపబ్లిక్ కన్నకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమావేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు
7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్
8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949
11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65
12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని
13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్
14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్
15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం
16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు
17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8
18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం
19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం



కొమ్ము సుందర్‌రాజు

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం
21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)
22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)
23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ
25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)
26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) అర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ
28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు
29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ
30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24
32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002
33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)
34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ
35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ
36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)
37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)
38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ
39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)
40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ
41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ
42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)
43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ
44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ
45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ
46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ
47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు పరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్
49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్
50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ	
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి	
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ	
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి	
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి	
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి	
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి	
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ	
			33) సి	42) ఎ		

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌చార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సిబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సిబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సిబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సిబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సినిమాలు

కైకలూరు
వెంకటరమణ : లై
విజయలక్ష్మి : జయ జానకీ నాయక
మాగంటి : నేనే రాజు నేనే మంత్రి

ముదినేపల్లి
పూర్ణిమ : జయ జానకీ నాయక

18న శాకంబరి దేవిగా కన్యకాపరమేశ్వరి

కైకలూరు: శ్రావణమాస మహోత్సవాల సందర్భంగా కైకలూరు శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు ఈ నెల 18వ తేదీన శాకంబరీ ఆలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉదయం సామూహిక కుంకుమ పూజలు, అమ్మవారికి విశేష పూజలను నిర్వహించనున్నారు. అమ్మ వారి అలంకారం కొరకు కూరగాయలు, పండ్లు సమర్పించే భక్తులు 17వ తేదీ సాయంత్రం ఆలయం వద్ద అందజేయాలని కమిటీ సభ్యులు కొలిపాకుల వెంకటేశ్వరరావు, భాస్కర వెంకటేశ్వరరావు, జవ్వాజి కృష్ణ తెలిపారు.

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



కైకలూరు కోర్టులో జెండా ఎగురవేస్తున్న న్యాయమూర్తి సత్యకుమారి

కైకలూరు: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కైకలూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన జాతీయ జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆటోవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 71వ స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. కైకలూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి ఎం. సత్యకుమారి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి జెండాను ఎగురవేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురజాడ ఉదయశంకర్ జెండాను ఆవిష్కరించగా, మంత్రి కామినేని క్యాంప్ కార్యాలయంలో బీజేపీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బండి సత్యవతి జెండా ఆవిష్కరించారు. జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ ఎంఏ రహీం, ఎంఈవో డి. రామారావు పాల్గొన్నారు. కైకలూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నర్సిపల్లి అప్పారావు జెండాను ఆవిష్కరించి వేడుకలను జరిపి, గ్రామంలోని 17 అంగన్‌వాడీ కేంద్రాలకు రూ. 5 వేలు చొప్పున వంట సామగ్రిని అందజేశారు. వైస్ ఎంపీపీ ఎంఏ రహీం, ఎంపీటీసీ సభ్యుడు పైడిమర్రి రాధాకృష్ణ, సీడీపీవో సీహెచ్ హేమలత, పట్టణ టీడీపీ అధ్యక్షుడు వేగిరెడ్డి సురేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ సామర్ల శివకృష్ణ జెండా ఆవిష్కరించారు. యార్డు డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కైకలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు



కలిదిండి మార్కెట్‌యార్డులో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న యార్డుచైర్మన్ వల్లభనేని శ్రీనివాస్‌చౌదరి, పాలకవర్గ సభ్యులు

గురజాడ ఉదయశంకర్ బహుమతులను అందజేశారు శ్యామలాంబ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని జెండాను ఎగురవేశారు. కలిదిండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గత సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన 7 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 2 వేలు చొప్పున, షీల్డ్ యలకటూరి నారాయణరావు, హనుమాయమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు యలకటూరి రవీంద్రబాబు (ఐస్‌రవి), వారి కుమార్తె వర్షిత చేతుల మీదుగా అందజేశారు.

పాఠశాల విద్యార్థుల ర్యాలీ

కైకలూరు పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో మార్చ్ నిర్వహించారు. విద్యార్థులు స్వాతంత్ర్య ఉద్యమనాయకుల వేషధారణతో ఆకట్టుకున్నారు. మతా స్కూల్ ఆధ్వర్యంలో త్రివర్ణపతాకం వలే విద్యార్థులు డ్రస్సులను ధరించారు. పదో తరగతి విద్యార్థి బత్తిన నిఖిల్ ధరించిన అల్లూరి సీతారామరాజు వేషధారణ విశేషంగా ఆకట్టుకుంది. ఆయా పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే జాగృతి స్కూల్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి పాల్గొన్నారు. భాష్యం స్కూల్, విశ్వకవి డీఎడ్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకులను ఘనంగా నిర్వహించారు.

● **కలిదిండి :** మండలంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో యార్డుచైర్మన్ వల్లభనేని శ్రీనివాస్‌చౌదరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు రమాదేవి, టీడీపీ కార్యదర్శి రవీంద్ర, సర్పంచ్ నాజీమా, ఎస్సై గౌతమ్‌కుమార్, యార్డ్ డైరెక్టర్లు పాల్గొన్నారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బండి లక్ష్మి, జిల్లా



ముదినేపల్లిలో మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ పి. కుమారి

పరిషత్ హైస్కూల్‌లో జడ్పీటీసీ సభ్యురాలు రమాదేవి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెన్నెల శ్రీను, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై గౌతమ్‌కుమార్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో నరేష్‌కుమార్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

● **మండవల్లి:** మండవల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలు, కార్యాలయాల్లో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండవల్లి మండలం చింతపాడు హైస్కూల్‌లో మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు సయ్యంపురాజు గుర్రాజు, మండవల్లి మండల టీడీపీ అధ్యక్షుడు తలారి వెంకటస్వామి,మాజీ సర్పంచ్ బలే నాగరాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. మండవల్లి పోలీసు స్టేషన్‌లో ఎస్సై మణికుమార్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మధుసూదనరావు, గాంధీ ఆశ్రమంలో టీడీపీ అధ్యక్షుడు తలారి వెంకటస్వామి, ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో భ్రమరాంబసమేత మల్లేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ బండి రంగారావు, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పడమటి గణేష్, ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు జాతీయ జెండాను అవిష్కరించారు. గ్రామ



అల్లూరి సీతారామరాజు వేషధారణలో విద్యార్థి నిఖిల్

పంచాయతీ కార్యాలయంల్లో, సహకార సంఘాల కార్యాలయాల్లో ఆయా సంఘాల నాయకులు, కార్యదర్శులు జాతీయ జెండాలను అవిష్కరించారు.

ముదినేపల్లి : ముదినేపల్లి మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. వాడవాడలా జాతీయ జెండాలను ఎగురవేశారు. ముదినేపల్లిలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ పోశిన కుమారి జాతీయ జెండా ఎగురవేసి పలు పాఠశాలల వద్ద జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. మండలంలోని అన్ని జిల్లా పరిషత్ హైస్కూళ్ల వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జడ్పీటీసీ సభ్యురాలు



చింతపాడు హైస్కూల్‌లో మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ

భూపతి నాగకళ్యాణి పాల్గొని ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ముదినేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ విన్నకోట శ్రీహరిరావు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై రాజేంద్రప్రసాద్, ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవో శ్రీనివాస్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సూర్యారావు జాతీయ జెండాలను ఎగురవేశారు. అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు, ఎంపీటీసీలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. జలవనరుల శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డీసీ చైర్మన్లు డా.యర్నేని లక్ష్మణప్రసాద్, లింగమనేని భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు భారతీయ జనతా పార్టీ నాయకులు మంగళవారం నిర్వహించారు. బీజేపీ నాయకుడు, జిల్లా కాపునాడు అధ్యక్షుడు కోటప్రోలు పూర్ణచంద్రారావు, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు మూకల నాగమల్లేశ్వరరావు, నీటిసంఘం అధ్యక్షుడు మేలిమి చిట్టిబాబు, పార్టీనాయకులు పసుపులేటి నరసింహారావు, సింగరాయపాలెం లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ లక్ష్మీనాంచారయ్య, మీసాల రామకృష్ణ, సత్య నారాయణ తదితరులు జాతినేతల విగ్రహాలకు పూమాలలువేసి జాతీయ జెండాను ఎగురవేశారు.



జాతీయజెండాను ఎగురవేస్తున్న బీజేపీ నాయకులు

అంకమ్మతల్లి ప్రతిష్ఠోత్సవాలు...

ముదినేపల్లి : ముదినేపల్లి మండలం చేవూరుపాలెంలో మంగళవారం పరసా వంశీయుల అంకమ్మతల్లి ప్రతిష్ఠోత్సవ కార్యక్రమంలో భాగంగా అమ్మ వారికి విశేష పూజలను, అభి షేకాలను నిర్వహించారు. ఆ వంశీయుల తరపున పరసా నాగ రాజు, వడ్డికాసులు దంపతులు హోమ కార్యక్రమాలను నిర్వ హించారు. విఘ్నేశ్వరపూజ, ఘటంకుండ ఊరేగింపు తదితర పూజా కార్యక్రమాలతోపాటు అమ్మవారికి పంచామృతాలతో అభిషేక కార్యక్రమాలను జరి పారు. పరసా వంశీయుల ప్రతినిధి పరసా విశ్వేశ్వరరావు పర్య వేక్షణలో భక్తులు అమ్మవారికి అభిషేకాలు, హోమ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రముఖ పండితుడు కూరాడ వెంకట రామ లింగేశ్వరశర్మ, ఆధ్వర్యంలో అర్చకులు అమ్మవారి ప్రతిష్ఠోత్సవ కార్య క్రమాలను నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠోత్సవం జరుగుతుంది. అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నేటి నుంచి

కైకలూరు: పేదలకు ప్రభుత్వ అందించే కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో దివాకర్ తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీ, కాపుకార్పొరేషన్ రుణ దరఖాస్తుదారులకు ఈ నెల 16, 18వ తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, 16వ తేదీన కాపు, ముస్లిం మైనార్టీ దరఖాస్తుదారులకు, 18వ తేదీన బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు చేస్తామన్నారు. జన్మభూమి కమిటీ సభ్యులు, బ్యాంకర్ల సమక్షంలో నిర్వహించబడుతాయని అభ్యర్థులు దరఖాస్తుతో పాటు కుల, ఆదాయ, రేషన్‌కార్డు, ఆధార్, విద్యార్హత ధ్రువపత్రాలు, మూడు సెట్లతో హాజరు కావాలన్నారు.

సేవా దృక్పథంతో పనిచేయండి

మండవల్లి: రాజకీయ నాయకులైనా... సీనిమాస్టార్ అయినప్పటికీ, సేవదృక్పదంతో పనిచేస్తూ, తన అభిమానులను ఆదర్శప్రాయమార్గంలో నడిపించినప్పడే ప్రజాదరణ లభిస్తుందని, మెగాకుటుంబం ఆందుకు నిదర్శనమని మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు పేర్కొన్నారు. మండవల్లి సెంటర్‌లోని మండల ప్రాథమిక పాఠశాల ఆవరణలో మెగా యూత్ ఆధ్వర్వంలో మంగళవారం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని, భీమవరం విష్ణు దంతవైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని కమ్మిలి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండవల్లి ఎస్సై మణికుమార్, మెగా యూత్ నాయకులు బలరామ్, చలపతి, సుహాసిని, తోటలక్ష్మి,నందకిశోర్,సుగుణరావు,కె రాంబాబు, గుడివాడ శ్యామ్,చలమలశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహ్మద్ అస్లాంకు శుభాకాంక్షలు

కైకలూరు: ముస్లింలు అత్యంత పవిత్రంగా కొలిచే హాజ్ యాత్రకు కైకలూరు నుంచి మహ్మద్ అస్లాం కుటుంబసభ్యులు వెళ్లారు. మంగళవారం కైకలూరు రైల్వే స్టేషన్‌లో అస్లాం కుటుంబ సభ్యులకు ముస్లిం మత పెద్దలు, వైస్ ఎంపీపీ ఎంఏ రహీం తదితరులు శుభాకాంక్షలను తెలిపారు. హాజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ రహీం మాట్లాడుతూ హాజ్ యాత్రకు వెళ్లే పేద ముస్లింలకు ప్రభుత్వం ఆర్థిక వనరులను చేకూరుస్తుందని, అవగాహనతో ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మత పెద్దలు ఎండి. జిలానీపాషా, ఎండీ జహీర్, మౌలాలి, అమీర్, రఫీబాషా, షేక్ సికిందర్, షేక్ రఫీ, ఎండీ బాబు, షేక్ ముసా, ఎండీ జానీ, ఎండీ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కైకలూరు: రాచపట్నం గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని పూజ, కోలాటం, ముగ్గుల పోటీలు, ఉట్టి కార్యక్రమాలను చేపట్టారు. ఈ వేడుకలకు జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి పూజా కార్యక్రమాల్లో పాల్గొని మహిళలు వేసిన రంగవల్లులను పరిశీలించారు. పోటీల్లో మొదటి మూడు స్థానాలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బోడావుల రామలక్ష్మి, మాజీ సర్పంచ్ బోడావుల మంగారావు, పెద్దలు, యువకులు పాల్గొన్నారు. కైకలూరు బంగారపుకొట్ల సందులో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.





ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ, గాంధీజీకి నివాళి



సమావేశంలో తీర్మానాలను ప్రవేశపెడుతున్న కొల్లూరి బాబ్జి

రానున్న ఏడాదికి అందరికీ పక్కా ఇల్లు

● **టీడీపీ మండల సమావేశంలో తీర్మానం**

పమిడిముక్కల: మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరు పక్కా గృహం కలిగి ఉండాలని మండల తెలుగుదేశం పార్టీ తీర్మానించింది. మంగళవారం వీరంకిలాకులో టీడీపీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మూడు తీర్మానాలను ఆమోదించారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద మండలంలో అందరికీ పక్కా గృహం ఉండాలని, 2018-19 సంవత్సరంలో దరఖాస్తులు పెట్టించాలని తీర్మానించారు. మండల కేంద్రంలో ఆధునాతనంగా నిర్మితమవుతున్న వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పంచాయతీ కార్యాలయ భవనాలను ప్రారంభించేందుకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేషను ఆహ్వానించాలని తీర్మానించారు. దీనికి ఎమ్మెల్యే కల్పన చొరవ చూపాలని మండల పార్టీ కోరింది. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మైనేని వెంకట నరేంద్ర, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రామాలయంలో సామూహిక వ్రతాలు



పామర్రు : స్థానిక వెలమపేట రామాలయంలో మంగళవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. విజయవాడ రాధామాధవ్ సౌజన్యంతో రామాలయం ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక వ్రతంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు బార్జి మల్లేష్, ఏఎంసీ మాజీ చైర్మన్ మూడెడ్ల వెంకటేశ్వరరావు, యోగా శిక్షకుడు చొక్కాపు తాతారావు, గుడిపూడి రామారావు, పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు, దత్తి పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

● **ఉండ్రపూడి పోలవరంలో..**

శ్రావణమాసం చివరి మంగళవారం సందర్భంగా ఉండ్రపూడి పోలవరం క్రాస్ రోడ్‌లోని వీరాంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనగా మొవ్వ, శ్రీ వెంకటకృష్ణ మహిళా మురళీ భజన బృందం కోలాట ప్రదర్శన చేసింది. కార్యక్రమంలో పాలకవర్గ చైర్మన్ వెన్నా కేశవరావు, ఈవో సలాది వెంకటసుబ్బారావు, సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

తోట్లవల్లూరు : తోట్లవల్లూరులో పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం 36 మంది పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. బొడ్డపాడుకు చెందిన ఒకరికి కట్టుమిషన్ అందజేశారు. కార్యక్రమంలో అసోషియోషన్ కార్యదర్శి ముట్టే రామచంద్రరావు, కోదాటి పాండురంగారావు, కన్వీనర్‌లు మసనం శ్రీనివాసరావు, మసనం వెంకటేశ్వరరావు, తాటి వీరాస్వామి, గోలి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీరంగపురం (పమిడిముక్కల) : మండలంలోని శ్రీరంగపురం మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం పంచాంగం విజయసారథి, మానసవెన్న దంపతులు నోట్‌పుస్తకాలు, బ్యాగులను పంపిణీ చేశారు.

సీఎం చంద్రబాబుపై విమర్శలు తిప్పికొట్టండి

తోట్లవల్లూరు : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై వైసీపీ అధినేత జగన్, ఎమ్మెల్యే రోజా చేస్తున్న అనుచిత విమర్శలను టీడీపీ నేతలు సమర్థవంతంగా తిప్పకొట్టాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు. తోట్లవల్లూరు గ్రామ టీడీపీ సమావేశం సోమవారం రాత్రి స్థానిక గౌడ కమ్యూనిటిహాలులో అధ్యక్షుడు చింతా శ్రీనివాసరావు(రాజా) అధ్యక్షతన జరిగింది. చంద్రబాబుపై విమర్శలను మండలంలో నాయకులు ఖండించటం లేదని కనీసం నిరసన కార్యక్రమాలను చేయలేక పోవటం బాధాకరమన్నారు. తటుకూరి రమణ, తోట సాయి, వల్లూరు రత్నకోటయ్య. ఎండీ జాని తదితరులు పాల్గొన్నారు.

ఊరూ వాడా..
జెండా పండుగ



పెదపారుపూడి పంచాయతీ కార్యాలయం వద్ద..

పెదపారుపూడి : మండలంలోని పలుగ్రామాల్లో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్‌కార్యాలయం వద్ద ఎంపీపీ కాజ విజయలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎండీ ఎంఎ ఆదిల్ జెండా ఆవిష్కరించి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రెవెన్యూ సిబ్బందికి, విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గారపాటి లక్ష్మి, ఐదు జడ్పీ హైస్కూల్స్‌లో జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీష జెండాలను ఆవిష్కరించి విద్యార్థులకు స్వాతంత్ర్య సమర యోధుల గురించి వివరించారు. వెంట్రప్రగడ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ బళ్ళా శశికుమారి, వానపాముల పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఎలిసి డేవిడ్‌రాజు, మహేశ్వరపురం పంచాయతీ కార్యాలయం వద్ద కలుగూరి వెంకటేశ్వరరావు, దోసపాడు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మాయా సత్యనారాయణ, అప్పికట్ల పంచాయతీకార్యాలయం వద్ద సర్పంచ్ శాయల ప్రమీళారాణి, చినపారుపూడి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ చోరగుడి అనిత, ఈదులమద్దాలి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఆచంట శ్రీదేవి, జువ్వనపూడి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ చిలకా శ్రీదేవి, ప్రాథమిక పాఠశాల వద్ద వైస్ ఎంపీపీ పాగోలు నాగలక్ష్మి, వెంట్రప్రగడ రీచ్ ఆల్ నేషన్స్ చర్చివద్ద వైద్యులు మాగంటి శ్రీనివాసరావు, భూషణగుళ్ల పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గోగం వరలక్ష్మి, వింజరంపాడు పచాయతీకార్యాలయం వద్ద జ్ఞానసుందరి, మోపర్రు పంచాయతీ కార్యాలయం వద్ద జూపల్లి శేఖర్ జెండా వందనం నిర్వహించారు. వానపాముల జడ్పీ హైస్కూల్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు దాతల సహకారంతో గోల్డ్‌మెడల్‌ను డివైఈవో కమలకుమారి అందచేశారు. స్థానిక మండల పరిషత్‌కార్యాలయం వద్ద 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఎంపీపీ కాజ విజయలక్ష్మి ట్యాబ్‌లను అందజేశారు. కార్యక్రమాల్లో ఎంపిడివో యద్దనపూడి రామకృష్ణ, ఈవోపిఆర్‌డీ బొజ్జగాని శ్రీనివాసరావు, ఎంఈవో నిమ్మగడ్డ సింహాద్రి, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీ విగ్రహావిష్కరణ

పెదపారుపూడి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్‌లో భాగంగా గ్రామాలు స్వచ్ఛత దిశగా పయనించేలా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. పెదపారుపూడిలో చెత్తనుండి సంపద తయారీకేంద్రంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గాంధీజీ విగ్రహాన్ని ఆమె ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోనే చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఆదర్శ పెదపారుపూడిగా ఎంపిక కావడం జరిగిందన్నారు. పెదపారుపూడి సంపద తయారీకేంద్రం రాష్ట్రంలోనే ద్వితీయస్థానంలో ఉందని, అధికారులు మరింత శ్రద్ధ పెట్టి మొదటి స్థానం రావడానికి కృషి చేయాలన్నారు. ఎన్‌ఆర్‌ఐల సహాయంతో గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం సర్పంచ్ గారపాటి శ్రీలక్ష్మి మాట్లాడుతూ చెత్త నుంచి సంపద తయారీకేంద్రం ఏర్పాటు వల్ల ప్రధానమంత్రి మోదీ చేతులమీదుగా బెస్ట్ పంచాయతీ అవార్డును అందుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కాజ విజయలక్ష్మి, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు : మండలంలో మంగళవారం స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కళ్ళం వెంకటేశ్వరరెడ్డి జెండా ఎగురవేయగా వైస్ ఎంపీపీ పిఎస్ కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు తోట రత్నకుమారి, ఎంపీడీవో ఎస్‌ఈ పద్మసుధ, సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి.భద్రు, తోట్లవల్లూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చిరుమామిళ్ళ ఉమాదేవి, దేవరపల్లి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జొన్నల ఉషాజ్యోతి జెండాలను ఆవిష్కరించారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

తోట్లవల్లూరు : తోట్లవల్లూరు జడ్పీ హైస్కూల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బహుమతులు, పతకాలను ఎంపీపీ కళ్ళం వెంకటేశ్వరరెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు తాతినేని పద్మావతి చేతుల మీదుగా అందచేశారు. అలాగే గతేడాది ప్రతిభా అవార్డులు పొందిన షేక్ జాని, బిజానికి ట్యాబ్‌లను అందిచారు. ఎనిమిదిమంది విద్యార్థులకు రూ 558 చొప్పున రిటైర్డ్ తెలుగు పండిట్ డిఎస్ రాజేశ్వరి అందచేశారు. సైన్స్ ఎగ్జిబిషన్‌లో మొదటి, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు సైన్స్ ఉపాధ్యాయుడు బివిడి ప్రసాద్ రూ 10వేలు హెచ్‌ఎం ధనలక్ష్మికి అందచేశారు.



గురజాడలో

గురజాడ (పమిడిముక్కల) : మండలంలోని గురజాడలో గతంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తొలగించిన జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని మంగళవారం పునఃప్రతిష్ఠించారు. గుడివాడకు చెందిన పాలేటి శివసుబ్రహ్మాణ్యం రూ. 50వేలు, దాతల విరాళాలు రూ. 1.50 లక్షలతో నూతన ప్రతిష్ఠ చేశారు. సర్పంచి రాజులపాటి వెంకటరమణ, గ్రామ పెద్దలు తదితరులు మహాత్మునికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

బాపూ మన్నించు..!



తోట్లవల్లూరు : దేశానికి స్వాతంత్ర్యం సాధించటంలో ముఖ్యపాత్ర పోషించిన బాపూజీనే స్థానిక నేతలు మరచిపోయారు. స్వాతంత్ర దినోత్సవం రోజున దేశం యావత్తు సంబరాలు చేసుకుంటుంటే తోట్లవల్లూరు జడ్పీ హైస్కూల్ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహానికి కనీసం పూలమాల వేయడమే మరిచారు. దగ్గర్లోనే మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాలకు నేతలు ఈ విగ్రహం ముందుగానే వెళ్ళారు. జెండాలను ఎగురవేయటంపై దృష్టి పెట్టిన నాయకులు గాంధీ విగ్రహాలకు పూలమాల వేయటం మరిచారని పలువురు విమర్శించారు.





తోట్లవల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో, దేవరపల్లి పంచాయతీ కార్యాలయంలో..

పామర్రులో సినిమాలు

శివరామ: లై
గగన్‌మహల్: నేనే రాజు నేనే రాజు

గ్యాస్ సమాచారం

శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు
ఏరోజుకారోజు, ఫోన్:254333
సెల్ నెం. 98488 24365

పామర్రు రైతుబజారు ధరలు

టమాట 41.00, వంగ 24.00, బెండ 16.00, పచ్చిమిర్చి 26.00, కాకర 15.00, బీర 13.00, కాలిఫ్లవర్ 10/12.00, క్యాబేజి 14.00, క్యారెట్ 54.00, దొండ 13.00, బంగాళాదుంప 14.00, ఉల్లిపాయలు 22.00, గోరుచిక్కుళ్ళు 24.00, దోస 13.00, సొర 6/5.00, పొట్ల 12/10.00, అరటి 8/7.00, చిక్కుళ్లు హైబ్రిడ్ 26.00, చామదుంప 26.00, మునగ 6/5, కంద 27.00, బీట్‌రూట్ 23.00, కీర దోస 20.00, బీన్స్ 48.00, కాప్సికం 48.00, నిమ్మకాయలు (12)14/12.00, కొత్తి మీర 10/5, పొదీన 8/4, ముల్లంగి 6.00, చిలకడదుంప 17.00.

ఉప్పొంగిన దేశభక్తి..

● వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ● రెపరెపలాడిన జాతీయ జెండా



జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కల్పన

పామర్రు : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా జాతీయ జెండా రెపరెపలు, దేశభక్తి గీతాలు, దేశ ఐక్యతను చాటుతూ సాగిన ప్రసంగాలతో దేశభక్తి పులకించింది. స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

● టీడీపీ కార్యాలయంలో..

టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన జెండా ఎగురవేయగా, ఎంపీపీ ఉష, జడ్పీటీసీ సభ్యురాలు పొట్లూరు శశి, టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, పెదపూడి నాగేశ్వరరావు, యార్లగడ్డ వెంకట్రావు, టౌన్ ఉపాధ్యక్షుడు వల్లూరుపల్లి గణేష్, బీసీ సెల్ అధ్యక్షుడు పొనిపిరెడ్డి శ్రీహరి, కార్యదర్శి వీరంకి వెంకటేశ్వరరావు, తెలుగుయువత అధ్యక్షుడు మంతెన రామాంజనేయులు, పరసా సుబ్రహ్మణ్యం, వీరంకి వెంకటేశ్వరరావు, అనగాని మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. మండల కార్యాలయంలో ఎంపీపీ దగ్గుపాటి ఉష, ఎంపీడీవో జానకిదేవి, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రోహిణి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ పద్మాకుమారిలు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. పామర్రు పాల సేకరణ కేంద్రంలో అధ్యక్షుడు దేవిరెడ్డి నాగిరెడ్డి, పాలశీతల కేంద్రం మేనేజర్ జి.సూర్యారావు, సూపర్‌వైజర్ షేక్ యాసిన్ విద్యార్థులకు నగదు బహుమతులు అందచేశారు. బీజేపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి శనగవరపు పద్మానాగేశ్వరరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు. పామర్రు లాకులో నిడుమోలు సెక్షన్ ఎఇ కెఎకెవి. నారాయణరావు, లాకు సూపరింటెండెంట్స్ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వివిఎల్‌వి. ప్రసాద్, పామర్రు, నిడుమోలు ఎల్‌ఎస్‌లు సిహెచ్.ఎన్.వి. రామారావు, ఫణికుమార్, మత్తే శ్రీనివాసరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో సంఘాధ్యక్షుడు సంగం సుబ్బారెడ్డి, జొన్నా జనార్ధనరావు, సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో అధ్యక్షుడు చిమటా సూర్యనారాయణ, డాక్టర్ బివి. అప్పారావు పాల్గొన్నారు.



రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ పద్మకుమారి

● శాఖా గ్రంథాలయంలో..

స్థానిక శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ పామర్తి విజయశేఖర్ జెండా ఎగురవేశారు. వ్యాసరచన, దేశభక్తి గీతాల పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందచేశారు. గ్రంథాలయాధికారి పరసా సంపత్‌కుమార్, సర్పంచ్ రోహిణి, తాడిశెట్టి సాంబశివరావు, రత్నారావు, జమీగొల్వేపల్లి గ్రంథాలయాధికారి ఎంవిఎస్. లక్ష్మి, ఎంపిటిసి వల్లభనేని మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.



● చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో..

చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొగ్గరపు జాలయ్య జెండా ఎగురవేయగా, వ్యాపారవేత్త బొగ్గరపు శ్రీనివాస్, సాయిబాబు, పిఎంఎస్. ప్రసాద్, తాడిశెట్టి సాంబశివరావు, ఘంటసాల సాయిరామ్, చిన్నం ఉదయభాస్కరరావు పాల్గొన్నారు. వాసవీ, వనిత క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు మానేపల్లి రఘురాంబాబు, పర్వతవర్ధని, చిన్నం ఆదినారాయణ, శ్రీరాం శ్రీనివాసరావు, మానేపల్లి సత్యసాయి పాల్గొన్నారు.

● వివిధ పాఠశాలల్లో..

అరండల్‌పేట 2 పాఠశాలకు పరిశ దిలీప్‌కుమార్ ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో 5 కుర్చీలను అందచేసిన కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు పరిశ నాంచారయ్య, హెచ్‌ఎం ఎం. విశాలాక్షి పాల్గొన్నారు. పామర్రు హైస్కూల్‌లో జడ్పీటీసీ సభ్యురాలు పొట్లూరి శశి, ఏఎన్ఎం ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎ.పూర్ణచంద్రారెడ్డి, డీఎస్‌ఆర్ పబ్లిక్ స్కూల్‌లో డైరెక్టర్ దండమూడి శ్రీనివాస్, కురుమద్దాలి ఎస్వీఎస్ పబ్లిక్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ లంకపల్లి శ్రీనివాసరావు, నిభానుపూడి ఉర్దూ పాఠశాలలో మహమ్మద్ బేగ్, జుఝవరం ఉషోదయ పాఠశాలలో ఎంఇఒ పి.విజయలక్ష్మి, సర్పంచ్ జన్ను నాగమురళి, ప్రిన్సిపాల్ ఎండి.రఫీ పాల్గొని ప్రవాసభారతీయుడు చింతమనేని నేతాజీ సౌజన్యంతో గ్రంథాలయానికి పుస్తకాలు అందచేశారు. అడ్డాడ శ్రీ అరవింద ఇంటెగ్రల్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పదులపర్తి సూర్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

● కనుమూరులో..

సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్ట్స్‌లో ఏజీఎం పీఎస్. అజిత్‌కుమార్ జెండా ఎగురవేయగా, అడ్మిన్ ఇన్‌చార్జి కూనం గోపీకృష్ణ, ఇడి కూనం రామకృష్ణ, ఈదర హరీష్, హెచ్ ఆర్ ఎగ్జిక్యూటివ్ ఆర్.కమల్‌కుమార్ పాల్గొన్నారు.

● ఉండ్రపూడిలో..

సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు జెండా ఎగురవేశారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలనుంచి బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయుడు ధనరాజును సన్మానించారు.

● పెదమద్దాలిలో...

పెదమద్దాలి పాలసంఘంలో ఎంపీటీసీ బందెల జయరాజు జెండా ఎగురవేయగా, అధ్యక్షుడు మిక్కిలినేని అర్జునరావు, కార్యదర్శి తాతినేని సుబ్బారావు, సూపర్‌వైజర్ షేక్‌యాసిన్ పాల్గొన్నారు.

పమిడిముక్కలలో..

వీరంకిలాకులో మండల రెవెన్యూ కేంద్రంలో తహసీల్దార్ గుడిసె విక్టర్‌బాబు, మండల పరిషత్, మండల వ్యవసాయ శాఖ కార్యాలయాల్లో ఎంపీపీ మెరసనమెట్ల దుర్గమ్మ, పోలీసు స్టేషన్‌లో ఎస్సై రమేష్‌కుమార్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. మంటాడలో ఆర్ ఎంపీ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ జరిగింది. హనుమంతపురం గ్రామంలో జైగౌడ్ ఆధ్వర్యంలో జిల్లా నేత రామకృష్ణగౌడ్ స్థానిక నేతలు అంగన్‌వాడీలో చిన్నారులకు స్వీట్లు పంచారు. హనుమంతపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైస్ ఎంపీపీ లింగమనేని రామారావు జాతీయ పతాకాన్ని ఎగువేసారు. జడ్పీటీసీ మోటూరు వెంకటసుబ్బయ్య మేడేరు, చోరగుడి, అగినపర్రు గ్రామాల్లోని హైస్కూల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వీరంకిలాకు ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు యెండూరి పిచ్చేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీట్లు పంచారు. కృష్ణాపురంలో సర్పంచి మంటాడ వీరరాఘవలు సెంటర్‌లో టీడీపీ ఆధ్వర్యంలో, అలీనఖీపాలెంలో ఎంపీటీసీ గులాం హుస్సేన్ జాతీయ పతాకావిష్కరించారు. చోరగుడిలో మాజీ ఏఎంసి చైర్మన్ మర్రి దుర్గారావు, ఎంపీటిసి లక్ష్మీకుమారి, జడ్పీటిసి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



కూచిపూడిలో

తహసీల్దార్ కార్యాలయంలో రామానాయక్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కిలారపు మంగమ్మ, శ్రీ సిద్దేంద్ర ఓరియంటల్ పాఠశాలలో జడ్పీటీసీ సభ్యురాలు చిమటా విజయశాంతి, కూచిపూడి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై అనిల్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, ఎండివో ఆనందరావు, సూపరింటెండెంట్ భాస్కరరావు, సీనియర్ అసి





చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కల్పన

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

పెదపారుపూడి : నాగాపురం, లక్ష్మీపురం గ్రామాలకు చెందిన చెందిన నాగదేశి భరత్‌కుమార్‌కు లక్షా 600 రూపాయలు వెంట్రప్రగడ గ్రామ శివారు లక్ష్మీపురానికి చెందిన ఏకమూరి సునీతకు రూ.60వేల చెక్కులను పామర్రు ఎమ్మెల్యే కల్పన అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీష, నీటి సంఘం డైరెక్టర్ గుండపనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో యువతే కీలకం



కృష్ణాపురం (పమిడిముక్కల): సమాజాభివృద్ధిలో యువత కీలకపాత్ర వహించాలని స్థానిక సర్పంచి మంటాడ వీరరాఘవులు అన్నారు. మంగళవారం కృష్ణాపురం పంచాయతీ కార్యాలయ ఆవరణలో కాగిత రవితేజ రక్తదాన శిబిరం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ రక్తదానంతో ఆపదలో ఉన్న అనేక మందికి ప్రాణదానం చేయవచ్చన్నారు. రక్తదానం చేసిన యువకులను సర్పంచి అభినందించారు. జడ్పీటిసి మోటూరు వెంకటసుబ్బయ్య, కాగిత వెంకటేశ్వరరావు (బుజ్జి), తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం



కూచిపూడి : దాతల సహకారం అభినందనీయమని ఎంఈవో వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అయ్యంకి ఎంపీ ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులు 67 మందికి శ్రీనివాసరావు - విజయలక్ష్మీలు బహూకరించిన స్కూల్ బ్యాగులను మంగళవారం పాఠశాలలో అతిథులు విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజులపాటి అంకమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతీ, పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ రాంబాబు, హెచ్‌ఎం పద్మ, రవిశంకర్, జ్యోతి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యు.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమం కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమావేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65

12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం


16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) ఆర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకున్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?



కొమ్ము సుందర్‌రాజు

ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కర్లేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌చార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండీ/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సిబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సిబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సిబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సిబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

ఉచిత వైద్య శిబిరం

గుడివాడ రూరల్: పేదలకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో లయన్స్ క్లబ్ ప్రగతి అధ్యక్షుడు ఉపద్రష్ట రాంబాబు అన్నారు. మంగళవారం బిళ్లపాడులో 71వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని బిళ్లపాడు ప్రాథమిక వైద్యశాలలో ఆర్ఆర్ఐ హోమియో వారు రోగులకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. విజయవాడ రమేష్ హాస్పిటల్ వారు ఈసీజీ పరీక్షలు 200 మందికి జరిపి ఉచిత మందులు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ సెక్రెటరీ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు క్లబ్ సేవా కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు శేఖర్, పి. నాంచారయ్య, కె.వి. రమణ, మహవీర్‌జైన్, ఆర్. మురళి, చంద్రశేఖర్, బి. సుధాకర్ పాల్గొన్నారు.

చెత్త తొలగించాలని టెలిఫోన్‌నగర్ వాసుల ఆందోళన

స్పందించిన కమిషనర్... చెత్త తొలగింపు


ఆందోళనకారులతో చర్చిస్తున్న కమిషనర్ ప్రమోద్‌కుమార్

నందివాడ: మండలంలోని టెలిఫోన్‌నగర్‌లో ఉన్న డంపింగ్ యార్డు వద్ద మంగళవారం నగరవాసులు ఆందోళన చేపట్టారు. గుడివాడ నుంచి తీసుకు వచ్చే చెత్తాచెదారాలను లోపల కాకుండా ఎం.ఎన్.కె. రహదారి పక్కన, ఆవాసాల మధ్య వేసి వెళ్ళిపోతున్నారని గ్రామ పీఏసీఎస్ అధ్యక్షుడు కొండపల్లి కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు చెత్త వేయడానికి గుడివాడ నుంచి వచ్చిన ట్రాక్టర్లను అడ్డుకొని గేట్లను మూసివేసి డంపింగ్‌యార్డు లోపలికి వెళ్ళకుండా నిలుపుదల చేశారు. ఎన్ని విడతలు కమిషనర్‌కు చెత్త గురించి చెప్పినా పట్టించుకోవడంలేదని, సమస్యకు పరిష్కారం దొరికే వరకు కదిలేది లేదని బురదలో దిగి ఆందోళన చేశారు. పోలీసుల సమాచారంతో అక్కడకు చేరుకున్న కమిషనర్ ప్రమోద్‌కుమార్ కాలనీవాసులతో చర్చించారు. బయట చెత్తా చెదారాలు పడేయడంపై ట్రాక్టర్ డ్రైవర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాచ్‌మెన్‌ను పెట్టి బయట నుంచి వచ్చే చెత్తా చెదారాలను పడేయకుండా చూస్తానని హామీ ఇచ్చారు. చెత్తను ఇప్పుడే తొలగించాలని కాలనీవాసులు పట్టుపట్టగా వెంటనే ఎక్స్‌కవేటర్‌లను తెప్పించి తొలగించాలని అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. వెంటనే అధికారులు చెత్తను తొలగించడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో బోనం నాగేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి, గోపాలకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు నాగేశ్వరరావు, సుబ్బారెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పేదల విద్యాభివృద్ధికి దాతల సహాయం

నందివాడ: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చదువుల్లో ప్రోత్సహించేందుకు దాతలు చేస్తున్న సేవలు ఆదర్శనీయమని గ్రామ కో ఆపరేటివ్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు మలిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక జడ్పీ పాఠశాలలో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో కృష్ణారెడ్డి పాల్గొన్నారు. పాఠశాల నుంచి ట్రిపుల్ ఐటీకి ఎంపికైన సయ్యద్ రెహమాన్, ఎరికపాటి గీతికలకు ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున గ్రామ పూర్వ విద్యార్థి, సాఫ్ట్‌వేర్ సంస్థల అధినేత కోటిరెడ్డి అందించిన ఇచ్చిన ప్రోత్సాహకాలను కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు డేవిడ్‌రాజులు విద్యార్థులకు అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు డేవిడ్‌రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలి

గుడివాడ రూరల్: ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్ళడానికి అధికారులు, పంచాయతీ కార్యవర్గం కృషి చేయాలని డీఎల్‌పీవో విక్టర్ అన్నారు. మంగళవారం లింగవరం పంచాయతీ కార్యాలయంలో డీఎల్‌పీవో గ్రామసభ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ మలిరెడ్డి నరసారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు కొల్లిపల్లి శంకరరావు, లింగవరం గ్రామస్తులు, కార్యదర్శి, కోటయ్య పంచాయతీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు

గుడివాడ టౌన్: స్థానిక కాకర్ల వీధిలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో కృష్ణాష్టమి సందర్భంగా మంగళవారం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు ఉట్టికొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తూర్పుకృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ(చంటి), దేవస్థానం చైర్మన్ జోగా బాలకృష్ణ, ఈవో యార్లగడ్డ వాసు, అల్లాడ శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.


ఉట్టికొడుతున్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు

త్యాగాల ఫలితం స్వాతంత్య్రం


ఆర్డీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న ఆర్డీవో

గుడివాడ టౌన్: స్వాతంత్య్ర సముపార్జనకు ఎందరో జాతినేతలు చేసిన త్యాగ ఫలితం వలనే స్వాతంత్య్రం సిద్ధించిందని ఆర్డీవో ఎం. చక్రపాణి అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం జాతీయజెండాను ఆవిష్కరించారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ మహేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. వన్‌టౌన్, టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లలో వన్‌టౌన్ సీఐ ఎం.వి. దుర్గారావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఎస్సైలు సోమేశ్వరరావు, చంటిబాబు, శ్రీహరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ప్రసంగించారు. తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి), అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జి), టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, పలువురు కౌన్సిలర్లు, మహిళా నేతలు పాల్గొన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామినేని వెంకటకృష్ణ ఆవిష్కరించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు. స్థానిక జగన్నాధపురంలోని బీజేపీ పట్టణ కార్యాలయంలో జాతీయ జెండాను పట్టణ శాఖ అధ్యక్షుడు వలపర్ల వెంకటేశ్వరరావు, కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ హితేంద్ర (నాని)లు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

అనంతరం స్వాతంత్య్ర సమరయోధులను సత్కరించారు. జలవనరుల శాఖ కార్యాలయంలో గుత్తా చంటి, స్థానిక రాజబాపయ్యచౌక్‌లో జనసేన సేవాదళ్ ఆధ్వర్యంలో బూరగడ్డ శ్రీకాంత్ , శౌరి ధర్మారావు చౌక్‌లో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మరీదు విజయలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రణవాశ్రమంలో పంద్రాగస్టు దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పి.ఎల్.వి. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించారు. తొలుత బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.ప్రమోద్‌కుమార్ మహనీయుల త్యాగాలను కొనియాడారు. పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. ది గుడివాడ అర్బన్ బ్యాంక్‌లో చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జి) జాతీయ జెండాను ఆవిష్కరించారు. బ్యాంక్ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ రావి హరిగోపాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో చౌదరి, డైరెక్టర్లు పాల్గొన్నారు. డివిజనల్ పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో పౌర సంబంధాల అధికారిణి కె. సుభాషిణి జెండా ఆవిష్కరించారు. రైల్వే ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ వద్ద గల యూనియన్ కార్యాలయంలో ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షులు పొంగులేటి జయరాజు, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ నరసింహమూర్తిలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు చౌక్‌ల వద్ద జాతీయజెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శిష్ట దత్తాత్రేయులు, గానుగుల వీరనేతాజి, వడ్డాది రాజేష్, భాగవతుల కోదండపాణి, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఎన్జీఓ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఫరీద్‌బాషా, రాజేంద్రప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎజికె హైస్కూల్ వద్ద ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు అంగడాల సతీష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బస్టాండ్ సెంటర్‌లో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ గోర్జి సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.


మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ యలవర్తి


అర్బన్ బ్యాంక్ కార్యాలయంలో చైర్మన్ బాబ్జి


కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...


స్వాతంత్య్ర సమరయోధులను సత్కరిస్తున్న బీజేపీ పట్టణ శాఖ నేతలు

మరువలేము జాతి నేతల త్యాగాలు


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న విశ్వభారతి విద్యా సంస్థల చైర్మన్ శ్రీమన్నారాయణ

గుడివాడ (రాజేంద్రనగర్): స్వాతంత్య్ర పోరాటంలో అసువులు బాసిన జాతి నాయకుల త్యాగాలు మరువలేనివని విశ్వభారతి విద్యా సంస్థల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ అన్నారు. స్థానిక స్వాతంత్య్ర దిన వేడుకల సందర్భంగా పాఠశాలలో జాతీయ పతాకాన్ని మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. రాధ, వైస్ ప్రిన్సిపాల్ కె. శివలక్ష్మి, సీఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు అవార్డుల ప్రదానం

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు ఏఏఎన్ఎం అండ్ వివిఆర్ఎస్ఆర్ హైస్కూల్‌లో మంగళవారం 2016-17 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులు అవార్డు ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 11వ అదనపు జిల్లా జడ్జి గంటా వల్లభనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలైన విద్యార్థులకు స్వర్ణ, రజిత పతకాలను అందజేశారు. ఈ హైస్కూల్‌లో గత సంవత్సరం 10వ తరగతిలో ఓవరాల్ టాపర్‌గా నిలిచిన ఎం బ్యూలాకు ప్రథమ ర్యాంక్‌కు బంగారుపతకం, ద్వితీయ ర్యాంక్ సాధించిన ఎం కోకిల, రవికాంత్‌లకు రజిత పతకాలు అందచేశారు. అలానే బెస్ట్ అవుట్‌గోయింగ్ బాలికగా పుల్లేటి సాయిఆశ్రిత, బెస్ట్ అవుట్ గోయింగ్ బాలుడి రేవంత్‌పవన్‌కుమార్‌లకు అవార్డులను ప్రదానం చేశారు. అలానే 9.8 జిపిఏతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఈ ఐదుగురు విద్యార్థిని విద్యార్థులకు హైస్కూల్ మేనేజ్‌మెంట్ క్యాష్ అవార్డులను ప్రదానం చేశారు. విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు సాధించేందుకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులకు కూడా క్యాష్ అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 2015-16 సంవత్సరంలో పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభా అవార్డు పొందిన ఎస్. వినీల, ఎం. దివ్య, కె. నవీన్‌లకు ప్రభుత్వం నుంచి ఇచ్చిన ట్యాబ్‌లను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్ శ్రీనివాస్‌మూర్తి, సొసైటి ఉపాధ్యక్షులు కృష్ణారావు, సొసైటి సభ్యులు వెంకటరామారావు, ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఏఎన్ఎం హైస్కూల్ బెస్ట్ ఔట్‌గోయింగ్ బాలిక అవార్డును ఆశ్రితకు అందజేస్తున్న జడ్జి వల్లభనాయుడు, సిహెచ్.శ్రీనివాస్‌బాబులు

సినిమాలు

కమల : లై
నటరాజ్ ఏసీ :జయ జానకీ నాయక
సాయికృప : నేనే రాజు నేనే మంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 29,920 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,526 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.40,250 (కేజీ)

కాడవాడలు మువ్వన్నెల జెండా రెపరెపలు



గురుకుల పాఠశాలలో జాతీయపతాకానికి వందనం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



విద్యార్థులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న మాజీచైర్మన్ శ్రీరాం సుబ్బారావు



ఎస్జీఎస్‌లో ఎన్‌సీసీ కేడట్ల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఉదయభాను



పురపాలకసంఘ కార్యాలయంలో జెండా గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి చైర్మన్ అక్బర్

జగ్గయ్యపేట: స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో నవ్యాంధ్ర నిర్మాణంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యులు కావాలని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పిలుపు నిచ్చారు. పట్టణంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ కూడళ్లలో మంగళవారం వర్తకసంఘాలు, కార్మికసంఘాలు, వివిధ ప్రాంతాల ఆటోస్టాండ్‌ల వద్ద నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ పతా కాలను ఆవిష్కరించారు. బాలుర, బాలికల, గురుకుల పాఠశాలలు, సమీకృత వసతిగృహాల వద్ద జాతీయ పతకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడ్డగోలుగా రాష్ట్రాన్ని విభజించి, రాజధాని లేకుండా చేసిన నవ్యాంధ్రను అభివృద్ధిపథంలో నడుపుతున్న చంద్రబాబుకు మద్దతు ఇవ్వాలని కోరారు. పై కార్యక్రమాల్లో యువనేత, టీడీపీ సమన్వయ కమిటీ సభ్యుడు శ్రీరాం చినబాబు నేతృత్వంలో మాజీచైర్మన్ శ్రీరాం సుబ్బారావు, యార్డు చైర్మన్ గాంధీ, డైరెక్టర్ నూకల బాలకృష్ణ, టీడీపీ నేతలు, తదితరులు పాల్గొన్నారు. ఎస్జీఎస్ కళాశాలలో కళాశాల చైర్మన్, రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయ భాను ఎన్‌సీసీ కేడట్ల గౌరవ వందనం స్వీక రించి, జాతీయజెండాను ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వరయ్యశెట్టి, లతా మంగతాయారు తదితరులు పాల్గొన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో ఇన్‌చార్జి చైర్మన్ అక్బర్ జాతీయజెండా ఎగరవేశారు. ఏఎంసీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ మల్లెల గాంధీ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. విజ్ఞాన్ హైస్కూల్‌లో మాజీచైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు జాతీయజెండా ఎగరవేశారు. వివిధ పాఠశాలల్లో, కళాశాలల్లో ఆయా చైర్మన్లు, డైరెక్టర్లు, హెచ్‌ఎంలు, ప్రిన్సిపాల్స్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. వేర్‌హౌస్ గోడౌన్ల వద్ద మేనేజర్, ముక్త్యాల బస్టాండ్ వద్ద యువ నేత శ్రీరాం చినబాబులు జాతీయ పతాకాలు ఎగర వేశారు. ప్రభుత్వాసుపత్రి వద్ద సొసైటీ చైర్మన్ వై.వెంకటలక్ష్మి, కృష్ణా ఫార్మర్స్ వద్ద సొసైటీ అధ్యక్షుడు కనపర్తి వెంకటేశ్వర రావులు జెండా ఎగురవేశారు.

● **జగ్గయ్యపేటరూరల్:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జగ్గయ్యపేటరూరల్ మండలి పరిధిలోని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు ఇదే చివరి కార్యక్రమం కావడంతో ఆయా గ్రామాల్లో అందరూ ఉత్సాహంగా జెండా పండుగను ఉత్సాహంగా నిర్వహించారు. గరికపాడు కేవీకే, వ్యవసాయ పరిశోధన స్థానాల్లో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రాజేశ్వరి, సుధారాణి, జెండా వందనం చేశారు. చిల్లకల్లు పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై షణ్ముఖసాయి, ఎక్సైజ్ స్టేషన్, కొఠారు బీఈడీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రాధాకృష్ణ పాల్గొని జండావందన కార్యక్రమం నిర్వహించారు. కేవీపీ, రాంకో, హేమాద్రి సిమెంట్ కార్మాగారాలలో ప్రెసిడెంట్ డాక్టర్ జీవీకే ప్రసాద్, పీబీ గోపాలకృష్ణ, జెండా ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జెండా వందన కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంఈవో, ఈవో ఆర్‌డీ, నీటి సంఘం అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, రావూరి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు. గౌరవరంలో భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి నోముల రఘు, నెట్టెం రామకృష్ణబాబుల ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. గండ్రాయి జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన జెండా వందన కార్య క్రమంలో టీడీపీ జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు కనపర్తి వంశీ పాల్గొన్నారు.

● **వత్సవాయి :** మండలంలోని పలు గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ జొన్నలగడ్డ సుచరిత, పోలీస్ స్టేషన్ వద్ద ఏఎస్సై ప్రభాకరరావు, పీహెచ్‌సీ సెంటర్ వద్ద వైద్యాధికారిణి సుష్మా, జిల్లా పరిషత్ పాఠశాల వద్ద జడ్పీటీసీ సభ్యురాలు కమల, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా సర్పంచ్‌లు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖాధిపతులు జెండాలు ఎగురవేశారు.

● **పెనుగంచిప్రోలు:** మండలంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో తిరుపతమ్మ ఆలయంవద్ద చైర్మన్ కర్ల వెంకట నారాయణ, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ చింతల శ్రీలక్ష్మి, సొసైటీ వద్ద అధ్యక్షుడు నల్లపునేని వెంకట నారాయణ, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ వెల్ది జ్యోతి, తహసీల్దార్ కార్యాలయంవద్ద తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంఈవో కార్యాలయం వద్ద జడ్పీటీసీ సభ్యురాలు గింజుపల్లి శ్రీదేవి, మండల సమాఖ్య కార్యాల యంవద్ద అధ్యక్షురాలు సుజాత, జెండాలను ఆవిష్కరించారు.



ప్రభుత్వాసుపత్రిలో జెండా పండుగలో పాల్గొన్న ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ చైర్మన్ వెంకటలక్ష్మీ



కేసీపీలో జెండాను ఆవిష్కరిస్తున్న ప్రెసిడెంట్ జీవీకే ప్రసాద్



హేమాద్రిలో...
ప్రెసిడెంట్ రామకృష్ణ



రామ్‌కో సిమెంట్స్‌లో ...
పీబీ గోపాలకృష్ణ



వత్సవాయిలో మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ సుచరిత



పెనుగంచిప్రోలులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వెల్ది జ్యోతి



వేడుకలలో పాల్గొన్న జడ్పీటీసీ సభ్యురాలు గింజుపల్లి శ్రీదేవి

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం
● జయసంతోషిమాత (ఇండేన్)	10.8.17వరకు	08654 - 222359 223492	9848824365
● అన్నపూర్ణ (హెచ్‌పీ)	11.8.17 వరకు	225500, 225400	9666023456
● శ్రీరామసత్య (ఇండేన్)	12.8.17 వరకు	08654 - 225666	9848824365

ఉత్తమ ప్రతిభకు ప్రశంసా పురస్కారం

జగ్గయ్యపేట: స్థానిక గురుకుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ జి.జాన్సన్ దేవరాజ్‌కు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రశంసాపత్రం అందుకున్నారు. మంగళవారం మచిలీపట్నంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రులు కొల్లు రవీంద్ర, యనమల రామకృష్ణుడు, మండలి బుద్ధప్రసాద్, జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతంల చేతుల మీదుగా దేవరాజ్ మెడల్, ప్రశంసాపత్రం పొందారు. ఈ ఏడాది జిల్లా కలెక్టర్ ప్రవేశపెట్టిన స్వీకారం కార్యక్రమంలో రూ.60వేలును తన కుటుంబ సభ్యుల ద్వారా సేకరించి హాస్టల్‌లో సర్వ సౌకర్యాలు కల్పించారు.

ఈ ఏడాది నూరు శాతం ఆడ్మిషన్లు, హాజరుతో పాఠశాలను నిర్వహిస్తుండటంతో ప్రశంసా పత్రం దక్కింది. జాన్సన్‌ను సహాపాధ్యాయులు, పలువురు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు.



మంత్రి కొల్లు, జడ్పీ చైర్మన్ అనూరాధల చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దేవరాజ్



● మండల పరిధిలో ఉపాధిహామీ పనులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏపీవో జనార్ధన్, టెక్నికల్ అసిస్టెంట్ సంతోష్‌లకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

ప్రశంసా పత్రం పొందిన ఏపీవో జనార్ధన్‌ను ఎంపీడీవో ప్రసాద్, ఈవోఆర్‌డీ ప్రభాకర్ తదితరులు అభినందించారు.

- జగ్గయ్యపేటరూరల్

అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు







స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రామ్ కో సిమెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేతు రామమ్మాళ్ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. విద్యార్థులను కంపెనీ ప్రెసిడెంట్ పీబీ గోపాలకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు. **- జగ్గయ్యపేటరూరల్**

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

జగ్గయ్యపేటరూరల్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని గౌరవరం గ్రామంలో ఎమ్మెల్సీ టీడీ జనార్దన్ వితరణతో అందజేసిన 2250 నోట్ పుస్తకాలను టీడీపీ మండల అధ్యక్షుడు కట్టా వెంకట నరసింహారావుల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ మండల పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గంగూరు సాంబశివరావు, సర్పంచ్ గోవా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. తిరుమలగిరి వెంకటేశ్వర స్వామివారి దేవాలయం వద్ద ఆలయ సహాయ కమిషనర్ ప్రసాద్, పాలకమండలి చైర్మన్ దర్శి విజయనరసింహారావుల ఆధ్వర్యంలో 400 మంది విద్యార్థులకు పలకలు, నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ముక్త్యాల పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలకు వంట పాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యంత్రాతి కుసుమకుమారి, ఎంపీటీసీ షాబుద్దీన్, పంచాయతీ కార్యదర్శి రామచంద్రమూర్తి, విశ్వనాథ వర్మ పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ టీడీ దశరథ జనార్దన్ వితరణతో అందజేసిన పుస్తకాలను పంపిణీ చేస్తున్న కట్టా నరసింహారావు

రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 39, వంగ 25, వంగ (గుండ్రం)23, బెండ 16, పచ్చిమిర్చి 17, బజ్జిమిర్చి 25, కాకర 15, బీర 22, క్యాబేజి 20, క్యారెట్ 50, దొండ 14, బంగాళాదుంప 14, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుళ్లు, 20, దోస 12, సొర 7/6, పొట్ల 20, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్లు 26, చామదుంప 26, మునగ 5/4, ఆకుకూరలు 2.50, కంద 24, బీట్‌రూట్ 22, కీర దోస 18 ఫ్రెంచ్ బీన్స్ 56, కాప్సికం 46, బఠాణి కాయలు--, ఆకాకర --, కూర గుమ్మడి 16, బూడిద గుమ్మడి 16, చిలకడదుంప 26, విడి గోంగూర --, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి) 14/12, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) 10/5, పొదీన (పెద్దది/చిన్నది) 7/3, స్వీట్‌కార్న్ 24, ముల్లంగిదుంప 8, పచ్చిమామిడి (పెద్దది/చిన్నది) 8/6, కోడిగుడ్డు -1 రూ.3.85

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీస్ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల రవికుమార్ మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక తుపాన్ కాలనీలో వేల్పుల రవికుమార్ జెండాను ఎగుర వేసి గ్రామంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వంచారు. ఫ్రంట్ నాయకులు అంగజాల కాశిరాజ్, చేని రాంబాబు, బత్తుల రామారావు, చలిగంటి కొండలు పాల్గొన్నారు. **- పెనుగంచిప్రోలు**

విజేతలకు బహుమతులు

జగ్గయ్యపేట: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన న్యాయవాదులు, న్యాయ శాఖ, పోలీసు ఉద్యోగుల ఆటల పోటీల విజేతలకు బహుమతులను న్యాయమూర్తులు ఇందిరా ప్రియదర్శిని, జాకబ్‌లు అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అర్బన్ నైట్ షెల్టర్ ఏర్పాటుకు సర్వే



సర్వేలో పాల్గొన్న మెప్మా పీడీ సత్యనారాయణ, కర్లపాటి తదితరులు

జగ్గయ్యపేట పట్టణంలో గత కొద్ది రోజులగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్‌ల సంయుక్తంగా నిరాశ్రయులను గుర్తించేందుకు సర్వే నిర్వహిస్తున్నారు. కోర్టు ఆదేశాల మేరకు ఇళ్లులేని నిరుపేదలకు, దూర ప్రాంతాల నుంచి వివిధ పనుల కోసం పట్టణాలకు వచ్చి గూడులేని వారికి పట్టణ రాత్రి వసతిగృహాలను ఏర్పాటు చేస్తుంది. అందులో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలో ఏర్పాటుకు నిరాశ్రయులు, ఇళ్లులేని వారిని గురింపు చేపట్టారు. సర్వేను మెప్మా పీడీ సత్యనారాయణను ప్రత్యక్షంగా పరిశీలించారు.

సీపీఎస్ ఉద్యోగుల మిలినియం మార్చ్

జగ్గయ్యపేట: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సీపీఎస్ ఉద్యోగుల సంఘం సెప్టెంబర్ 1 విజయవాడలో చేయతలపెట్టిన మిలీనియం మార్చ్ ప్రదర్శన వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఆవిష్కరించారు. ఉద్యోగులు చేస్తున్న న్యాయ పోరాటం విజయవంతం కావాలని తాతయ్య అభిలాషించారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా కౌన్సిలర్ నరసింహారావు మాట్లాడుతూ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి బిషప్ హజరయ్య స్కూల్ వరకు ప్రదర్శన ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రసాదరావు, నరసింహారావు, ఎల్లారావు, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న తాతయ్య, నరసింహారావు

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?


కొమ్ము సుందర్‌రాజు

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్
3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు
4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్
5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లిక్‌కు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమవేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు
7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్
8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949
11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65
12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని
13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్
14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్
15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం
16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు
17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8
18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం
19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం
20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం
21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)
22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)
23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ
25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)
26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) ఆర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ
28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు
29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ
30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24
32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002
33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)
34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ
35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ
36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)
37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)
38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ
39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)
40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ
41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ
42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)
43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ
44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ
45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ
46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ
47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్
49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్
50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in


మునిసిపల్ కార్యాలయంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సౌమ్య


నందిగామ జిల్లా పరిషత్ పాఠశాలలో జడ్పీటీసీ సభ్యురాలు ప్రమీలారాణి


కంచికచర్లలో విద్యార్థినుల నృత్యం


చింతలపాడులో జడ్పీటీసీ సభ్యుడు ప్రసాద్

మహనీయుల త్యాగఫలం

స్వాతంత్ర్యదిన వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు

నందిగామ: మహనీయుల త్యాగాల ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్యం లభించిందని, వారివల్లే ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నారని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. మునిసిపల్ కార్యాలయంలోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చేసే పనిలో చిత్తశుద్ధిని కనపరిచి అభివృద్ధి వైపు అడుగులు వేయాలన్నారు. మార్కెట్ యార్డులో చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మునిసిపల్ చైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి, వైస్ చైర్‌పర్సన్ వడ్డెల్లి అశోకకుమారి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండూరు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

● **చందర్లపాడు:** ముప్పాళ్ల గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తుర్లపాడు, తోటరావులపాడు, చింతలపాడు, కోనాయపాలెం గ్రామాల్లోని జిల్లా పరిషత్ పాఠశాలలో జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్, మండలంలోని పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కస్తాల రవిబాబు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పాటిరంగారావు, తుర్లపాడులో సర్పంచ్ దాసరి నరసమ్మ, చింతలపాడులో సర్పంచ్ తుంగం శ్రీనివాసరావు, సొసైటీ కార్యాలయంలో బొందలపాటి రామలింగేశ్వరరావు, కోనాయపాలెంలో సర్పంచ్ వాసిరెడ్డి విజయలక్ష్మి, ముప్పాళ్లలో సర్పంచ్ పంది సత్యవతి జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు.

● **నందిగామరూరల్:** ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో లక్ష్మీభార్గవి, అడవిరావులపాడులో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జాతీయ జండాను ఎగురవేశారు. పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఐతవరంలో మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావు, మాగల్లులో కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, సర్పంచ్ కొమ్మినేని లక్ష్మీ నరసమ్మ, తక్కెళ్లపాడులో సర్పంచ్ మార్కపూడి వీరాస్వామి, కేతవీరునిపాడు, అంబారుపేటల్లో సర్పంచ్ నెలకుదిటి శిరీషా జాతీయ జండాను ఎగురవేశారు. జొన్నలగడ్డ, రామిరెడ్డిపల్లి, తొర్రగుడిపాడు, కొండూరు. సోమవరం, పల్లగిరి, రుద్రవరంలో సర్పంచ్‌లు లగడపాటి సువర్చల, అబ్బూరి నాగమణి, చెరుకూరి హైమారావు, తోటనాగమల్లేశ్వరరావు, బెల్లం శివరాజేశ్వరి, వేల్పుల భిక్షాలు బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● **కంచికచర్ల:** విజయరాణి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థినుల సాంస్కృతిక కార్య క్రమాలు అలరించాయి. తొలుత జాతీయ జెండాను ఎగుర వేసి, పంద్రాగస్టు ప్రాముఖ్యత గురించి వక్తలు వివరిం చారు. కార్యక్రమంలో ఎంఈవో ఎల్. చిట్టిబాబు, ఎస్సై కె. ఈశ్వరరావు, హెచ్ఎం సంపూర్ణమేరీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగానమ్మ జాతర

లక్ష్మీపురంలో గంగానమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. భక్తులు మేళతాళాలతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి మంగళవారం బోనాలు సమర్పించారు. ఎమ్మెల్యే సౌమ్య ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

- చందర్లపాడు



ఘనంగా పంద్రాగస్టు

కంచికచర్ల: అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాలకవర్గ చైర్మన్ వై వెంకట్రామయ్య జాతీయ జెండా ఎగురవేయగా, సీఈవో డాక్టర్ కె. సాయి మనోజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ చిరంజీవి పాల్గొన్నారు.


'అమ్రితసాయి'లో జాతీయ జెండా ఎగురవేస్తున్న వెంకట్రామయ్య

కంచికచర్లలో..

కంచికచర్లరూరల్: కంచికచర్లలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ విజయకుమార్, వ్యవసాయ మార్కెట్ యార్డు, రైతు బజారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గద్దె ప్రసాద్, సొసైటీ వద్ద అధ్యక్షుడు దమ్మాలపాటి కోటిబాబు, పోలీస్‌స్టేషన్, సీఐ కార్యాలయం వద్ద ఎస్సై కె.ఈశ్వరరావు, పరిటాలలో సర్పంచ్ తంగిరాల పద్మావతి, గొట్టుముక్కలలో సర్పంచ్ గుదే రంగారావు, చెవిటికల్లులో సర్పంచ్ బొమ్మిన శ్రీనివాసరావు, కీసరలో సర్పంచ్ పరిటాల దివ్య, ఎంపీపీ స్కూల్ ఎంపీపీ ప్రశాంతి, ఎస్. అమరవరంలో సర్పంచ్ తేలప్రోలు రమాదేవి జాతీయ జెండాలను ఎగురవేశారు.


పోలీసుల గౌరవ వందనం

జాతీయ నాయకులకు ఘన నివాళి

నందిగామరూరల్ : లయన్స్‌క్లబ్, భవ్యక్లబ్, వాసవిక్లబ్, వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో బాపూజీ, భరతమాత, పొట్టి శ్రీరాముల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్లబ్ సభ్యులు జాతీయ జండాను ఎగురవేశారు. గోళ్లమూడి, కొణతమాత్మకూరు, కంచల, మాగల్లు సొసైటీల్లో చైర్మన్‌లు గాదెల బాబు, గాదెల వెంకట రామారావు, ముక్కపాటి నాగయ్య, కె రవిశంకర్‌లు జాతీయ జండాలను ఎగురవేశారు. క్లబ్ సభ్యులు తొర్లికొండ సీతారామయ్య, ఆర్ లక్ష్మీనారాయణ, జల్లా రవి పాల్గొన్నారు.

● **వీరులపాడు :** మండలంలో స్వాతంత్ర్యదిన వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. వీరులపాడు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై పరిమి కిషోర్, రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ రాజకుమారి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ జయపాల్, పంచాయతీ కార్యాలయం వద్ద గడ్డం కోటేశ్వరరావు, పొన్నవరంలో కోయ సాయిరాజా, బోడవాడలో మద్దినేని ఉమామహేశ్వరి, గోకరాజుపల్లిలో పంచుమార్తి రామకోటేశ్వరరావు, జుజ్జూరులో బాణావత్ భిక్షాలి, ఆవుల మాధవి, జయంతిలో గువ్వల సత్యనారాయణ, దొడ్డదేవరపాడులో బోజడ్ల డూండి సంగమేశ్వరరావు, గూడెంమాధవరంలో బండిమురళి జాతీయ జండాలను ఆవిష్కరించారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ఎమ్మెల్యే సౌమ్య

చందర్లపాడు: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణనాన్ని పరిరక్షించాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ముప్పాళ్ల లో పెద్దయెత్తున మొక్కలు నాటారు. సర్పంచ్ పంది సత్యవతి, ఉపసర్పంచ్ రాయిడి పోలయ్య, తెలుగు మహిళా అధ్యక్షురాలు రాయిడి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.


ముప్పాళ్లలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే

కొండూరులో..

నందిగామరూరల్: కొండూరులో వనం మనంలో భాగంగా మంగళవారం 400 మొక్కలను సర్పంచ్ తోటనాగమల్లేశ్వరరావు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ శివారులో రోడ్లకు ఇరువైపులా జామ, మామిడి, కొబ్బరితోపాటు పలు ఔషధ మొక్కలను నాటారు.

చిరుమామిళ్లకు అభినందనల వెల్లువ

నందిగామ: నందిగామ ఏఎంసీ చైర్మన్‌గా నియమితుడైన చిరుమామిళ్ల శ్రీనివాసరావును మునగచర్ల ప్రజలు అభినందించారు. యార్డులో మంగళవారం ఆయన్ను కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త గంటా శేషు, సర్పంచ్ చిరుమామిళ్ల పద్మావతి, అర్జునరావు, మీరయ్య, ప్రవీణ్ సత్కరించారు.


శ్రీనివాసరావుకు అభినందిస్తున్న మునగచర్ల గ్రామస్థులు

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కంచికచర్ల : శ్రీసాయి సిద్ధార్థ విద్యా సంస్థల్లో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. .

మోగులూరు గోశాలలో మంగళవారం గోకులాష్టమి వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. విపర్తి భాస్కరరావు ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ, లక్ష్మి గోమాత పూజలు నిర్వహించారు. వందలాది మంది మహిళలు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు

వీరులపాడు : వీర్లుపాడు మండలం జయంతి గ్రామంలో బాలిక అదృశ్యమైన సంఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సతీష్ అనే యువకుడు బాలికను ప్రేమపేరుతో మాయమాటలు చెప్పి తీసుకెళ్లినట్లు బంధువులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిషోర్ తెలిపారు.

మంత్రి దేవినేని ఉమా పర్యటన నేడు

కంచికచర్ల: మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు బుధవారం కంచికచర్ల మండలంలో పర్యటించనున్నారని జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్నలూరు, వేములపల్లి, ఎస్. అమరవరం గ్రామాల్లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయనున్నారు. మునేటిపై నిర్మించిన మోగులూరు సాగునీటి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించనున్నారు

పాఠశాలకు కంప్యూటర్ వితరణ

కంచికచర్ల రూరల్: పేరకలపాడు ఎంపీయూపీ పాఠశాలకు మంగళవారం దాములూరి చుండూరు ట్రస్టు ఆధ్వర్యంలో కంప్యూటర్, ప్రింటర్ అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు అధినేత దాములూరి నరసింహారావు, సర్పంచ్ మధు, మిక్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. రాజేష్, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాలీబాల్ విజేతలకు బహుమతుల ప్రదానం

నూజివీడు రూరల్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దిగవల్లి గ్రామంలో జరిగిన యలమంచలి వీరభద్రరావు మెమోరియల్ ప్రథమవాలీబాల్ టోర్నమెంట్‌లో విజేతలకు ఎంపీటీసీసభ్యుడు యలమంచలి నాగేంద్రప్రసాద్ బహుమతులను ప్రదానం చేశారు. మొదటిమూడుస్థానాల్లో నిలిచిన జట్లకు అట్లూరి రమేష్ చారిటబుల్‌ట్రస్ట్ ద్వారా రూ.3,116లు, ఎంపీటీసీ యలమంచలి ప్రసాద్ రూ.2,116లు, ఉపసర్పంచ్ బి.సత్యవేదం రూ.1,116లు నగదు బహుమతులను అందజేశారు.

ఆంధ్రజ్యోతి
4
నందిగామ
కృష్ణా ● బుధవారం 16 ఆగస్టు 2017
నందిగామ । కంచికచర్ల । చందర్లపాడు । వీరులపాడు

ఘనంగా గంగానమ్మ జాతర

లక్ష్మీపురంలో గంగానమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. భక్తులు మేళతాళాలతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి మంగళవారం బోనాలు సమర్పించారు. ఎమ్మెల్యే సౌమ్య ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

- చందర్లపాడు




శుభాకాంక్షలు..
స్నేహ శీలి, రైతుబిడ్డ
నిరంతరం రైతు సంక్షేమం
కోసం పాటుపడుతున్న
శ్రీ చిరుమామిళ్ల
శ్రీనివాసరావు (బుజ్జి) గారు
నేడు నందిగామ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా
పదవీ ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా
ఆయనకు ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు...
భవిష్యత్‌లో ఆయన మరిన్ని
ఉన్నత పదవులు
అధిరోహించాలని మనసారా
కోరుకుంటూ...
చిరుమామిళ్ల శ్రీనివాసరావు
ఏఎంసీ చైర్మన్, నందిగామ
శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు
జలవనరుల శాఖా మంత్రివర్యులు
పారామౌంట్ కోల్డ్ స్టోరేజ్
జాతీయరహదారి పక్కన
నవాబుపేట
హరిత కోల్డ్ స్టోరేజ్
నవాబుపేట, (గ్రామంలో)
రాఘవేంద్ర కోల్డ్‌స్టోరేజ్
జాతీయరహదారి పక్కన
తోటచర్ల
బుడ్డికోల్డ్ స్టోరేజ్
జాతీయరహదారి పక్కన
తోటచర్ల
దుర్గాకోల్డ్ స్టోరేజ్
జాతీయరహదారి పక్కన
మునగచర్ల
కాకర్ల కోల్డ్ స్టోరేజ్
జాతీయరహదారి పక్కన
అనాసాగరం
సాయిసాగర్ కోల్డ్ స్టోరేజ్
నందిగామ
వసంత కోల్డ్ స్టోరేజ్
నందిగామ
సాయిభార్గవి కోల్డ్ స్టోరేజ్
నందిగామ
గాయత్రి కోల్డ్ స్టోరేజ్
నందిగామ

పాఠశాలకు కంప్యూటర్ వితరణ

కంచికచర్ల రూరల్: పేరకలపాడు ఎంపీయూపీ పాఠశాలకు మంగళవారం దాములూరి చుండూరు ట్రస్టు ఆధ్వర్యంలో కంప్యూటర్, ప్రింటర్ అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు అధినేత దాములూరి నరసింహారావు, సర్పంచ్ మధు, మిక్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. రాజేష్, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా పంద్రాగస్టు

కంచికచర్ల: అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాలకవర్గ చైర్మన్ వై వెంకట్రామయ్య జాతీయ జెండా ఎగురవేయగా, సీఈవో డాక్టర్ కె. సాయి మనోజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ చిరంజీవి పాల్గొన్నారు.


'అమ్రితసాయి'లో జాతీయ జెండా ఎగురవేస్తున్న వెంకట్రామయ్య


పోలీసుల గౌరవ వందనం

కంచికచర్లలో..

కంచికచర్లరూరల్: కంచికచర్లలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ విజయకుమార్, వ్యవసాయ మార్కెట్ యార్డు, రైతు బజారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గద్దె ప్రసాద్, సొసైటీ వద్ద అధ్యక్షుడు దమ్మాలపాటి కోటిబాబు, పోలీస్‌స్టేషన్, సీఐ కార్యాలయం వద్ద ఎస్సై కె.ఈశ్వరరావు, పరిటాలలో సర్పంచ్ తంగిరాల పద్మావతి, గొట్టుముక్కలలో సర్పంచ్ గుదే రంగారావు, చెవిటికల్లులో సర్పంచ్ బొమ్మిన శ్రీనివాసరావు, కీసరలో సర్పంచ్ పరిటాల దివ్య, ఎంపీపీ స్కూల్ ఎంపీపీ ప్రశాంతి, ఎస్. అమరవరంలో సర్పంచ్ తేలప్రోలు రమాదేవి జాతీయ జెండాలను ఎగురవేశారు.

జాతీయ నాయకులకు ఘన నివాళి

నందిగామరూరల్ : లయన్స్‌క్లబ్, భవ్యక్లబ్, వాసవిక్లబ్, వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో బాపూజీ, భరతమాత, పొట్టి శ్రీరాముల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్లబ్ సభ్యులు జాతీయ జండాను ఎగురవేశారు. గోళ్లమూడి, కొణతమాత్మకూరు, కంచల, మాగల్లు సొసైటీల్లో చైర్మన్‌లు గాదెల బాబు, గాదెల వెంకట రామారావు, ముక్కపాటి నాగయ్య, కె రవిశంకర్‌లు జాతీయ జండాలను ఎగురవేశారు. క్లబ్ సభ్యులు తొర్లికొండ సీతారామయ్య, ఆర్ లక్ష్మీనారాయణ, జల్లా రవి పాల్గొన్నారు.

● **వీరులపాడు :** మండలంలో స్వాతంత్ర్యదిన వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. వీరులపాడు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై పరిమి కిషోర్, రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ రాజకుమారి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ జయపాల్, పంచాయతీ కార్యాలయం వద్ద గడ్డం కోటేశ్వరరావు, పొన్నవరంలో కోయ సాయిరాజా, బోడవాడలో మద్దినేని ఉమామహేశ్వరి, గోకరాజుపల్లిలో పంచుమార్తి రామకోటేశ్వరరావు, జుజ్జూరులో బాణావత్ భిక్షాలి, ఆవుల మాధవి, జయంతిలో గువ్వల సత్యనారాయణ, దొడ్డదేవరపాడులో బోజడ్ల డూండి సంగమేశ్వరరావు, గూడెంమాధవరంలో బండిమురళి జాతీయ జండాలను ఆవిష్కరించారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : ఎమ్మెల్యే సౌమ్య

చందర్లపాడు: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ముప్పాళ్ల లో పెద్దయెత్తున మొక్కలు నాటారు. సర్పంచ్ పంది సత్యవతి, ఉపసర్పంచ్ రాయిడి పోలయ్య, తెలుగు మహిళా అధ్యక్షురాలు రాయిడి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.


ముప్పాళ్లలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే

కొండూరులో..

నందిగామరూరల్: కొండూరులో వనం మనంలో భాగంగా మంగళవారం 400 మొక్కలను సర్పంచ్ తోటనాగమల్లేశ్వరరావు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ శివారులో రోడ్లకు ఇరువైపులా జామ, మామిడి, కొబ్బరితోపాటు పలు ఔషధ మొక్కలను నాటారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కంచికచర్ల : శ్రీసాయి సిద్ధార్థ విద్యా సంస్థల్లో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉట్టే కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. .

మోగులూరు గోశాలలో మంగళవారం గోకులాష్టమి వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. విపర్తి భాస్కరరావు ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ, లక్ష్మి గోమాత పూజలు నిర్వహించారు. వందలాది మంది మహిళలు పాల్గొన్నారు.

మంత్రి దేవినేని ఉమా పర్యటన నేడు

కంచికచర్ల: మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు బుధవారం కంచికచర్ల మండలంలో పర్యటించనున్నారని జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్నలూరు, వేములపల్లి, ఎస్. అమరవరం గ్రామాల్లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయనున్నారు. మునేటిపై నిర్మించిన మోగులూరు సాగునీటి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించనున్నారు

బాలిక అదృశ్యంపై కేసు

వీర్లుపాడు : వీర్లుపాడు మండలం జయంతి గ్రామంలో బాలిక అదృశ్యమైన సంఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సతీష్ అనే యువకుడు బాలికను ప్రేమపేరుతో మాయమాటలు చెప్పి తీసుకెళ్లినట్లు బంధువులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిషోర్ తెలిపారు.

చిరుమామిళ్లకు అభినందనల వెల్లువ

నందిగామ: నందిగామ ఏఎంసీ చైర్మన్‌గా నియమితుడైన చిరుమామిళ్ల శ్రీనివాసరావును మునగచర్ల ప్రజలు అభినందించారు. యార్డులో మంగళవారం ఆయన్ను కలసి పుష్పగుచ్చం అందజేశారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త గంటా శేషు, సర్పంచ్ చిరుమామిళ్ల పద్మావతి, అర్జునరావు, మీరయ్య, ప్రవీణ్ సత్కరించారు.


శ్రీనివాసరావుకు అభినందిస్తున్న మునగచర్ల గ్రామస్థులు


మునిసిపల్ కార్యాలయంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సౌమ్య


నందిగామ జిల్లా పరిషత్ పాఠశాలలో జడ్పీటీసీ సభ్యురాలు ప్రమీలారాణి


కంచికచర్లలో విద్యార్థినుల నృత్యం


చింతలపాడులో జడ్పీటీసీ సభ్యుడు ప్రసాద్

మహనీయుల త్యాగఫలం

స్వాతంత్ర్యదిన వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు

నందిగామ: మహనీయుల త్యాగాల ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్యం లభించిందని, వారివల్లే ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నారని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. మునిసిపల్ కార్యాలయంలోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చేసే పనిలో చిత్తశుద్ధిని కనపరిచి అభివృద్ధి వైపు అడుగులు వేయాలన్నారు. మార్కెట్ యార్డులో చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మునిసిపల్ చైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి, వైస్ చైర్‌పర్సన్ వడ్డెల్లి అశోకకుమారి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండూరు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

● **చందర్లపాడు:** ముప్పాళ్ల గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తుర్లపాడు, తోటరావులపాడు, చింతలపాడు, కోనాయపాలెం గ్రామాల్లోని జిల్లా పరిషత్ పాఠశాలలో జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్, మండలంలోని పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కస్తాల రవిబాబు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పాటిరంగారావు, తుర్లపాడులో సర్పంచ్ దాసరి నరసమ్మ, చింతలపాడులో సర్పంచ్ తుంగం శ్రీనివాసరావు, సొసైటీ కార్యాలయంలో బొందలపాటి రామలింగేశ్వరరావు, కోనాయపాలెంలో సర్పంచ్ వాసిరెడ్డి విజయలక్ష్మి, ముప్పాళ్లలో సర్పంచ్ పంది సత్యవతి జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు.

● **నందిగామరూరల్:** ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో లక్ష్మీభార్గవి, అడవిరావులపాడులో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జాతీయ జండాను ఎగురవేశారు. పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఐతవరంలో మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావు, మాగల్లులో కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, సర్పంచ్ కొమ్మినేని లక్ష్మీ నరసమ్మ, తక్కెళ్లపాడులో సర్పంచ్ మార్కపూడి వీరాస్వామి, కేతవీరునిపాడు, అంబారుపేటల్లో సర్పంచ్ నెలకుదిటి శిరీషా జాతీయ జండాను ఎగురవేశారు. జొన్నలగడ్డ, రామిరెడ్డిపల్లి, తొర్రగుడిపాడు, కొండూరు. సోమవరం, పల్లగిరి, రుద్రవరంలో సర్పంచ్‌లు లగడపాటి సువర్చల, అబ్బూరి నాగమణి, చెరుకూరి హైమారావు, తోటనాగమల్లేశ్వరరావు, బెల్లం శివరాజేశ్వరి, వేల్పుల భిక్షాలు బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● **కంచికచర్ల:** విజయరాణి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తొలుత జాతీయ జెండాను ఎగురవేసి, పంద్రాగస్టు ప్రాముఖ్యత గురించి వక్తలు వివరించారు. కార్యక్రమంలో ఎంఈవో ఎల్. చిట్టిబాబు, ఎస్సై కె. ఈశ్వరరావు, హెచ్‌ఎం సంపూర్ణమేరీ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 15వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 15వ తేదీవరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా - నేనేరాజు-నేనేమంత్రి
తిరుమల -లై
సత్యనారాయణ - జైజానకినాయక
మినీసత్యనారాయణ - ఫిదా

బోరుబావుల నిలయం చాట్రాయి

- మండలంలోని 18 పంచాయతీల్లో 7,112 విద్యుత్ బోరుబావులు
- ఉచిత విద్యుత్ వినియోగంలో జిల్లాలో ప్రథమ స్థానం

(చాట్రాయి)

చాట్రాయి మండలంలో 18గ్రామపంచాయతీల పరిధిలోని 24 గ్రామాల్లో 7,112 విద్యుత్‌బోరుబావులు పనిచేస్తున్నాయి. ఉచిత విద్యుత్ పథకం అమల్లోకి వచ్చిన తరువాత మండలంలో బోరుబావుల సంఖ్య బాగా పెరిగింది. ఉచితవిద్యుత్ వినియోగంలో చాట్రాయి మండలం జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచింది. మండలంలోని వ్యవసాయం మొత్తం బోరుబావుల పైనే ఆధారపడి జరుగుతున్నది. విద్యుత్‌లేకపోతే ఇక్కడ వ్యవసాయం మొత్తం కుప్పకూలిపోతుంది. చాట్రాయి, చనుబండ, కోటపాడు, పోలవరం, సోమవరం, తుమ్మగూడెం, జనార్థనవరంలలో విద్యుత్ సబ్‌స్టేషన్‌లు పనిచేస్తుండగా చీపురుగూడెంలో కొత్తగా సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తికావచ్చింది. బూరగ్గూడెంలో మరో విద్యుత్‌సబ్‌స్టేషన్ నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం చాట్రాయిలో 877, చీపురుగూడెంలో 331, బూరగ్గూడెంలో 543, ఆరుగొలనుపేటలో 529, చిన్నంపేటలో 291, చిత్తపూరులో 417, టిగుడిపాడులో 130, జనార్థనవరంలో 303, జయపురంలో 77, కోటపాడులో 421, కొత్తగూడెంలో 197, కృష్ణారావుపాలెంలో 137, మంకొల్లులో 126 బోరుబావులు పనిచేస్తున్నాయి. మర్లపాలెంలో 320, పర్వతాపురంలో 216, పోలవరంలో 202, పోతనపల్లిలో 284, సోమవరంలో 237, చనుబండలో 250, తుమ్మగూడెంలో 536, ఎర్రవారిగూడెంలో 521, నరసింహారావుపాలెంలో 305, సిగుడిపాడులో 220, సూరంపాలెంలో 121 బోరుబావులు పనిచేస్తున్నాయి. ఏడాదికి ఏడాది చాట్రాయి మండలంలో బోరుబావుల సంఖ్య గణనీయంగా పెరుగుతుండటం గమనార్హం.



చాట్రాయిలో పనిచేస్తున్న విద్యుత్ బోరుబావి



బహుమతులు ప్రదానం చేస్తున్న ఎంపీటీసీ సభ్యుడు యలమంచలి

వాలీబాల్ విజేతలకు బహుమతుల ప్రదానం

నూజివీడు రూరల్: స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని దిగవల్లి గ్రామంలో జరిగిన యలమంచలి వీరభద్రరావు మెమోరియల్ ప్రథమవాలీబాల్ టోర్నమెంట్‌లో విజేతలకు ఎంపీటీసీసభ్యుడు యలమంచలినాగేంద్రప్రసాద్ బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మొదటిమూడుస్థానాల్లో నిలిచిన జట్లకు అట్లూరిరమేష్‌ఛారిటబుల్‌ట్రస్ట్ ద్వారా రూ.3,116లు, ఎంపీటీసీ యలమంచలి ప్రసాద్ రూ.2,116లు, ఉపసర్పంచ్ బి.సత్యవేదం రూ.1,116లు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అట్లూరి శ్రీనివాసరావు, టీడీపీ గ్రామపార్టీ అధ్యక్షుడు కోపూరిజయరాజు, ట్రస్ట్ కార్యదర్శి మోరంపూడి జయరామ్ పాల్గొన్నారు.

కబడ్డీ విజేతలకు...



ముసునూరు: ముసునూరు యాదవయూత్‌ఫోరమ్ ఆధ్వర్యంలో కృష్ణాష్ఠమి సందర్భంగా నిర్వహించిన కబడ్డీపోటీల్లో జగదీష్‌జట్టు విన్నర్‌గానిలిచింది. సోమవారం రాత్రి జూనియర్‌విభాగంలో విజయం సాధించిన మహేష్‌జట్టుకు, సీనియర్‌విభాగంలో విన్నర్‌గా నిలిచిన జగదీష్‌జట్టులతో పాటు రన్నర్‌జట్టులకు గ్రామపెద్దలు, యాదవ్‌యూత్ ఫోరమ్‌సభ్యులు బహుమతులను అందజేశారు.

వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

నూజివీడు టౌన్: స్థానిక రాజగోపాలస్వామి దేవస్థానంలో కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. కల్యాణమహోత్సవం, నీరాజనమంత్రపుష్పం తదితర కార్యక్రమాల ను నిర్వహించగా, భక్తులు విశేషసంఖ్యలో హాజరు అయ్యారు. ఈ సందర్భంగా రాత్రి7 గంటలకు సాంప్రదాయ ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.

ముసునూరులో: శ్రీకృష్ణజన్మదిన వేడుకలను ముసునూరు పడమట రామాలయంలో యాదవయూత్ ఫోరమ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. శ్రీవేదాంతం సత్యనారాయణచార్యుల వేదమంత్రోచ్ఛరణల మధ్య కల్యాణమహోత్సవాన్ని కన్నులపండుగ్గా నిర్వహించారు. అనంతరంఆలయప్రాంగణంలో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు.

స్కూల్‌భవనం ప్రారంభం



చాట్రాయి: పోలవరం తూర్పుద ళితవాడలో రూ.5 లక్షలతో నిర్మించిన పాఠశాల నూతన భవనాన్ని మంగళవారం ఎమ్డీవో లలితకుమారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు మరిడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ సత్యనారాయణరాజు, ఎంపీటీసీ సభ్యుడు పరసా నాంచారమ్మ, గ్రామప్రముఖులు చల్లగుళ్ళ గోపాలకృష్ణయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలు

ఆగిరిపల్లి:విద్యలోఉత్తమప్రతిభకనబర్చిన ఆగిరిపల్లి జడ్పీపాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం పాఠశాలలో నగదుపురస్కారాలు అందజేశారు. ఆగిరిపల్లిజడ్పీటీసీ సభ్యుడు కాజారాంబాబు, ఎంపీపీ లింగవరపురామకోటమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు చౌటపల్లి సుధారాణి ఈ బహుమతులను విద్యార్థులకు పంపిణీ చేశారు.విశ్రాంత స్కూల్‌ఎడ్యుకేషన్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ పి.వి రమణారావు వితరణతో రూ.15వేలు నగదు పురస్కారాన్ని అందించగా చిన్నాగిరిపల్లి గ్రామానికి చెందిన సూరెడ్డిరంగారావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సూరెడ్డి చలపతిరావు రూ.10వేల నగదు బహుమతులు అందించారు.ఆగిరిపల్లికి చెందిన రాణిమేకలప్రసాద్ రూ.5వేలు విలువచేసే క్రీడాబహుమతులను అందించారు. వట్టిగుడిపాడు ఎస్సీకాలనీలో పాఠశాలకు గ్రామానికి చెందిన పరిమిశోభనాద్రి రూ.10వేలు విలువ చేసే ఇనుపబీరువాను వితరణగా



విద్యార్థినిలకు రిస్ట్‌వాచ్‌లను బహుకరిస్తున్న ఎంఈవో రత్నకుమార్ తదితరులు

ఇచ్చారు. నరసింగపాలెం, చిన్నాగిరిపల్లి, ఆగిరిపల్లి మెయిన్‌ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు సాంఘికభాగ్యలక్ష్మి ఇండియన్‌గ్యాస్ యజమాని పాలడుగువెంకటశ్రీనివాసరావు పరీక్షప్యాడ్‌లు, స్వీట్లు, టోపీలు పంపిణీ చేశారు.

కనసానపల్లిలో

కనసానపల్లి సీఎస్ఐ చర్చిలో మంగళవారం విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. హైదరాబాద్ కు చెందిన రెవరెండ్ బొడ్డుభగవాన్‌దాసు వితరణగా అందజేసిన వీటిని ఆగిరిపల్లి ఎంఈవో పి.రత్నకుమారి 40మంది విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా టెన్త్‌పరీక్షల్లో ప్రతిభకనబర్చిన ఇద్దరు విద్యార్థినిలకు రిస్ట్‌వాచ్‌లను బహుకరించారు. గ్రామంలో



ఆగిరిపల్లిలో విద్యార్థులకు ప్యాడ్‌లు పంపిణీ చేస్తున్న శ్రీనివాసరావు

35సంవత్సరాల పాటు పోస్ట్‌మాస్టర్‌గా పనిచేసి పదవివిరమణ చేసిన నల్లమోతు చిట్టెయ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ కొల్లూరిమార్క్, ఉపాధ్యాయులు ఐ.వి రవికుమార్, టి.నరసింహారావు, ఫాస్టర్ భూషణం, కమలాకర్‌రాజబాబు పాల్గొన్నారు.

వేల్పుచర్ల జడ్పీ పాఠశాలలో

ముసునూరు:మానంశ్రీరాములు, ఘంటమ్మఛారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో వేల్పుచర్ల జడ్పీ పాఠశాలలో గత ఏడాది పదోతర గతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. 9.5 గ్రేడ్‌మార్కులు సాధించిన కె.ఈ.యు ఉమామహేశ్వరరావుకు వెయ్యిరూపాయలు, 9.3 గ్రేడ్‌మార్కులు సాధించిన టి.ఎమ్ గంగాధర్‌రావుకు రూ.500ల ప్రోత్సాహక నగదుబహుమతులను డీసీ ఛైర్మన్ తుమ్మల నాగేశ్వరరావు, సర్పంచ్ మేరుగుతేరేజమ్మ, ఎంపీటీసీ సభ్యుడు శ్రీరామచంద్ర, టీడీపీ నాయకులు జయకుమార్‌లతో కలిసి బలివే ఆలయఛైర్మన్ మానం గంటేశ్వరరావు అందజేశారు. అలాగే స్నేహదీపం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30మంది పేద విద్యార్థినీ విద్యార్థులకు నోటుపుస్తకాలను పౌండేషన్ ఛైర్మన్ డి.జయరాజు, ఉపాధ్యాయులు దేవరపల్లి బెనర్జీ అందజేశారు.



ఇంటర్వ్యూ

వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు

పీహెచ్‌సీ వైద్యులు జగన్‌మోహన్‌రావు



(ముసునూరు)

ప్రశ్న: సీజనల్‌వ్యాధులు వ్యాప్తిచెందకుండా గ్రామాల్లో ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

జ: సీజన్‌లోవచ్చే అంటువ్యాధులు, విషజ్వరాలు వ్యాప్తిచెందకుండా వైద్యఆరోగ్య శాఖ, పంచాయతీల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. గ్రామంలో దోమలనివారణకు మలాథిన్, ఎబిట్ చేయడంతోపాటు రాత్రిసమయాల్లో ఫాగింగ్ చేస్తున్నాం. ఎప్పటికప్పుడు మంచినీటి సరఫరా ట్యాంకులను క్లోరినేషన్ చేయడంతో పాటు నీటిని సేకరించి ల్యాబ్‌టెస్టింగ్‌కు పంపిస్తున్నాం.

ప్రశ్న: ప్రభుత్వపథకాలు ఏ మేరకు సద్వినియోగం చేసుకుంటున్నారు?

జ: వైద్యశాఖ అమలుచేస్తున్న పలుపథకాలు గర్భిణిలు, బాలింతలు సద్వినియోగం చేసుకుంటున్నారు. 2016-17 సంవత్సరంలో 43మంది గర్భిణిలకు డెలివరీలు చేయగా, 41మంది తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వినియోగించుకున్నారు. వీరికి ఎన్టీఆర్ బేబికిట్స్ అందించాం. ఎమర్జెన్సీ కేసులు వెంటనే నూజివీడు ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేస్తున్నాం.

ప్రశ్న: మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ వేసేప్రక్రియ ఎంతవరకు వచ్చింది?

జ:ముసునూరు, రమణక్కపేట పీహెచ్‌సీ పరిధిలో 10,250మంది పిల్లలకు మిజిల్స్‌రుబెల్లావ్యాక్సిన్ (ఎం.ఆర్) ను ప్రణాళికబద్ధంగా వేస్తున్నాం. ఇప్పటివరకు 50 శాతం పిల్లలకు ఈ వ్యాక్సిన్‌వేశాం పాఠశాల విద్యార్థులతో పాటు బయటవున్న పిల్లలకు కూడా ఈ వ్యాక్సిన్‌ను వేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

రైతుబజార్ ధరలు

వంకాయ్ - రూ.20
బెండ - రూ.17
బీర - రూ.13
కాకర - రూ.17
టమాట - రూ.43
పచ్చిమిర్చి - రూ.29
బంగాళదుంప - రూ.16
చామదుంప - రూ.28
ఉల్లిపాయలు - రూ.32
దోస - రూ.15
కంద - రూ.29
క్యారెట్ - రూ.28
దొండ - రూ.17
ఆకుకూర కట్టలు - రూ.2
చిక్కుడు - రూ.26

శాంతి కల్యాణం

ఆగిరిపల్లి: స్థానిక శ్రీవేణు గోపాలకృష్ణస్వామి ఆలయంలో శ్రీకృష్ణకల్యాణాన్ని కన్నుల పండుగ్గా నిర్వహించారు. యాద వసం ఘం ఆధ్వర్యంలో శాంతి కల్యాణాన్ని వైభవంగా జరిపించారు.

నాటి ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలి



నూజివీడులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్

నూజివీడు: స్వాతంత్ర్యసమరస్ఫూర్తితో ప్రజాసంక్షేమానికి కట్టుబడి ఉండాలని ఎమ్మెల్యే మేకావెంకటప్రతాప్అప్పారావు అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా నూజివీడు ద్వారకాఎస్టేట్‌లో తొలుత జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనం తరం వై.సి.పి శ్రేణుల ఆధ్వర్యంలో ర్యాలీగా పట్టణంలోని వివిధ వార్డుల్లో జాతీయజెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ కన్వీనర్ పగడాల సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ రామిశెట్టిమురళీ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో

తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పార్టీ ఇన్‌చార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం పట్టణంలోని 30వార్డుల్లో బైక్‌ర్యాలీ నిర్వహించి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు చిట్నేని శివరామకృష్ణ, పార్టీ నాయకులు బాణావతు భద్రు, అబీద్ హుసేన్, లాయర్‌కుమార్, కృష్ణంరాజు, పొట్లూరిసత్యనారాయణ, మురళీకిషోర్, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో

కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీచిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం టౌన్ కాంగ్రెస్‌అధ్యక్షుడు పులిశ్రీకాంత్ జిల్లాకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పరిమి సాగర్‌కుమార్‌లు స్వాతంత్ర్యఉద్యమంలో కాంగ్రెస్‌నిర్వహించిన పాత్రను వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌కార్యకర్తలు పట్టణంలో భారీర్యాలీ నిర్వహించారు. పార్టీ నాయకులు పల్లెపాం ప్రసా ద్, దేశిబోయిన శ్రీనివాసరావు, జాదం రామ చంద్రరావు, పాలడుగు నాగభరత్, ఖుర్షీద్, గోళ్ళపవన్ పాల్గొన్నారు.

భారతీయజనతాపార్టీ ఆధ్వర్యంలో

బీజేపీ పట్టణపార్టీ అధ్యక్షుడు మడుపల్లి మధురవిశంకర్ ఆధ్వర్యంలో చిన్నగాంధీబొమ్మ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా మజ్దూర్‌మోర్చా అధ్యక్షుడు ఎం.రాజశేఖర్ జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా చాట్రాయి మండలం గుడిపాడుకు చెందిన మహేంద్రకుమార్‌కు పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో వీల్ ఛైర్‌ను వితరణగా



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్డీవో రంగయ్య

అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జ్ బోనుఅప్పా రావు, వసుంధరాదేవి, పేర్లప్రశాంత్, నక్కా శ్రీనివాసరావు, డి.రవికిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో

నూజివీడు టౌన్: మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ బసవారేవతి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ బసవాభాస్కర్‌రావు, మద్దిరాలకోటమ్మ, వైస్ ఛైర్మన్ అన్నే మమత, కమిషనర్ మల్లిఖార్జున్‌రావులు పాల్గొన్నారు. నూజివీడు కోర్టుహాలులో 15వ అదనపుజిల్లాజడ్జి ఎస్.వెంకటేశ్వరప్రసాద్ జెండా ఆవిష్కరించగా, న్యాయమూర్తులు చంద్రమౌళీశ్వరి, పద్మ, కె.వి. సత్యకాంత్, సాయికృష్ణలు పాల్గొన్నారు. ఆర్డీవో, డీఎస్పీ, సీఐ ప్రభుత్వ ఆసుపత్రి, ట్రిపుల్ఐటీ తదితర ప్రభుత్వ సంస్థలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సి.హెచ్. రంగయ్య, డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సీఐ రామ్‌కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ నరేంద్రసింగ్, ఆర్‌జీయూకేటీ వి.సి రామచంద్రరాజు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్‌లు వి.విదాసు, హరశ్రీరాములు పాల్గొన్నారు. కుమార్‌పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు దేశభక్తిగీతాలకు నృత్యాలు, యోగాతో కూడిన ప్రదర్శనలు, విన్యాసాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.వికుమార్, కరస్పాండెంట్ సంధ్యాలక్ష్మి, పాల్గొన్నారు.

నూజివీడు మండలంలో

నూజివీడు ఎంపీడీవో, తహసీల్దార్, ఐసీడీఎస్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో, పంచాయతీ కార్యాలయాల్లో జాతీయపతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ తొమ్మండ్రు శ్రీనివాసరావు, ఎంపీడీవో పి.అనురాధ, తహసీల్దార్ డి.వనజాక్షి, సీఐ జె.శ్రీనివాస్, సర్పంచ్‌లు కాపాశ్రీనివాసరావు, అక్కినేని శ్రీదేవి, టి.చంద్రశేఖర్, షేక్‌నాగూర్‌బీలతో పాటు ఆయాగ్రామాల సర్పంచ్‌లు, పాల్గొన్నారు. అన్నిప్రభుత్వ, ప్రైవేట్‌పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

ముసునూరు మండలంలో

ముసునూరుమండలంలో స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలపరిషత్, తహసీల్దార్, వెలుగు కార్యాలయం, పాథమిక ఆరోగ్యకేంద్రంలో వంటి ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఎంపీపీ మల్లిపెద్ది విజయ మధుసూదన్‌రావు, జడ్పీటీసీ సభ్యుడు చిలు కూరివెంకటేశ్వరరావు, తహసీల్దార్ కె.బిసీ తారామ్, ఎంపీడీవో కె.పార్థసారథి, మండల టీడీపీ అధ్యక్షులు దేవినేనిఢలరామ్, బలివే ఆలయ ఛైర్మన్ మానం గంటేశ్వరరావు, డాక్టర్ జగన్‌మోహన్‌రావు, ఎంఈవో శాంతభూ షణం తదితరులు పాల్గొన్నారు. గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్ రోజ్‌లక్ష్మి జాతీయజెండాను ఆవిష్కరించగా విద్యార్థినులు స్వాతంత్ర్యసమరయోదుల త్యాగాలపై ప్రదర్శనలు ఇచ్చారు.

ఆగిరిపల్లిలో

తహసీల్దార్, మండలపరిషత్, పంచాయతీ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో స్వాతంత్ర్య వేడుకలు



టీడీపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ముద్దరబోయిన



చాట్రాయిలో జరిగిన నవభారత నిర్మాణ ప్రతిజ్ఞ

ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సి.హెచ్.ఉమామహేశ్వరరావు, ఎంపీపీ లింగవరపు రామకోటమ్మ, జడ్పీటీసీ సభ్యుడు కాజారాంబాబు, ఎస్సై ఎం.లక్ష్మణ్, సర్పంచ్‌ఉలాసబుజ్జి, తదితరులు పాల్గొన్నారు. పొగడచెట్ల మండపం వద్ద లోక్‌సత్తాపార్టీ అధ్యక్షుడు ఐయ్యంకిసురేష్‌బాబు, ఈదరలో బీమ్‌రావ్‌దళితసంక్షేమసేవాసంఘం అధ్యక్షుడు మొగదాటి జోజిబాబు, ఫంద్రాఆగస్ట్ సందర్భంగా జాతీయపతాకాలను ఆవిష్కరించారు. ఆగిరిపల్లి వేదపాఠశాలలో కార్యదర్శి సూరిశర్మత్రివర్ణపతాకాన్ని ఎగురవేసి అనంతరం విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. తోటపల్లి హీల్‌ప్యారడైజ్‌లో టి.వి.ఎస్ లేబొరేటరీ ఛైర్మన్ పి.విశేషయ్య, జాతీయపతాకాన్ని ఆవిష్కరించగా స్వాతివీక్లి అధిపతి వేమూరిబలరామ్, హీల్ ఛైర్మన్ పిన్నమనేని ధనప్రకాష్ పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

చాట్రాయి మండలంలో

చాట్రాయిమండలంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. మండలపరిషత్, తహసీల్దార్ ప్రభుత్వ, విద్యా సంస్థల్లో, కార్యాలయాల్లో ఎంపీపీ పరసారమాదేవి, జడ్పీటీసీ సభ్యుడు దేశిరెడ్డిరాఘవరెడ్డి, కేడీసీసీ డైరెక్టర్‌పర్వతనేని సూర్యనారాయణ, తహసీల్దార్ షాకీర్‌ఉన్నీసాబేగం, సర్పంచ్ కోటజోషి, ఎస్‌బీఐ మేనేజరుప్రతాప్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు దామెరబుచ్చిబాబు, జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ముల్లంగికుటుంబ రావు, రాష్ట్రకార్యదర్శి కె.ఆంధ్రీయ, సర్పంచ్ మోరంపూడి అనసూర్య, టీడీపీ మండల ప్రచార కార్యదర్శి నక్కారాము తదితరులు తమ పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

చాట్రాయి పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఎమ్డీ వోలలితకుమారి ఆధ్వర్యంలో నవభారతని ర్మాణ ప్రతిజ్ఞ నిర్వహించారు.జిల్లాటీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మందపాటిబస వారెడ్డి, ఎంఈవో వెంకటేశ్వరరావు, సర్పంచ్ కోటజోషి, అంబటిసత్య నారాయణ పాల్గొన్నారు.



కుమార్‌పాఠశాలలో యోగాప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థినీ విద్యార్థులు



యోగాతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రిపుల్ఐటీ విద్యార్థులు





హీల్‌ప్యారడైజ్‌లో భారతమాత వేషధారణ, విద్యార్థుల విన్యాసాలు

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమావేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటీషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65

12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం

16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8


18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం



కొమ్ము సుందర్‌రాజు

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) ఆర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకున్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌చార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బీఇ/ బీటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబీబీఎస్/ ఎండీ/ ఎమ్మెస్/ డీఎం/ ఎంసీహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబీబీఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



తిరువూరులో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

తిరువూరు: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం స్వాతంత్ర్య వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక రెవెన్యూ, ఎన్‌జీవో, తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి జాతీయ జెండాను ఆవిష్కరించగా, కోర్టులో అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి ప్రసన్నలత, మండల పరిషత్‌లో ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ మరకాల కృష్ణకుమారి, ఏఎంసీలో చైర్మన్ తాత్సూరి రామారావు, శాంతినగర్‌లో మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు, పోలీస్‌స్టేషన్‌లో సీఐ సత్యనారాయణ, ఎస్సై సురేష్, జడ్పీ హైస్కూల్‌లో జడ్పీటీసీ సభ్యుడు కిలారు విజయబిందు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.వైద్యశాలలో చైర్మన్ కందిమళ్ళ శేషగిరిరావు, కాంగ్రెస్ కార్యాలయంలో పల్లెపాటి శ్రీనివాసరావు, బీజేపీ కార్యాలయంలో దారా మాధవరావు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో కంవృద్దీన్, ఆర్టీసీలో డీఎం సత్యనారాయణ, వివిధ ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు కాలేజీలు, కార్యాలయాల్లో ఆయా కార్యాలయాల అధికారులు జాతీయ జెండాలు ఆవిష్కరించారు.

విస్సన్నపేటలో



తహసీల్దార్, ఎంపీడీవో, ఐసీడీఎస్, పోలీస్‌స్టేషన్, వ్యవసాయశాఖ కార్యాలయం, ఆయా రాజకీయ పార్టీల కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపీపీ బుక్యారాణి, ఎంపీడీవో జి.రాణి, వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, ఎస్సై ఎం.చిరంజీవి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు జి. రాంబాబు, రెడ్డినటరాజ్, సర్పంచ్ పి.లక్ష్మయ్య టీడీపీ నాయకులు నెక్కళపు శ్రీనివాసరావు, ఆకులరాధాకృష్ణ, సీడీపీవో ఇందిరాకుమారి, ఏవోచాముండేశ్వరి, బీజేపీ నాయ కులు జనార్దన్‌రావు, అరవింద్, బాజీబాబా, మల్లయ్యస్వామి పాల్గొన్నారు.

ఎ.కొండూరు మండలంలో



భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎ.కొండూరు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వాసం మునియ్య జెండాను ఆవిష్కరించగా, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నాగపద్మ, తహసీల్దార్ కార్యాలయంలో ఎం. సురేష్‌కుమార్, కృష్ణారావుపాలెం గురుకుల పాఠశాలలో సర్పంచ్ పిన్నమనేని శ్రీనివాసరావు, చీమలపాడు పీఏసీఎస్ ఆవరణలో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు పుల్లారావు, కంభంపాడు సర్పంచ్ కోట పుల్లారావుతోపాటు ఇతర గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

గంపలగూడెంలో



మండల పరిషత్, తహసీల్దార్, ఎంఈఓ, స్త్రీశక్తి భవన్, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, కార్యాలయాలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎంపీపీ కోటగిరి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు దిరిశాల వెంకటకృష్ణారావు, టీడీపీ, కాంగ్రెస్, బీజేపీ నేతలు వీరారెడ్డి, కోటేశ్వరరావు, అన్నవరపు కాంతికుమార్, స్వతంత్ర్య సమరయోధుడు కృష్ణయ్య, ఎస్సై శివరామకృష్ణ, తహసీల్దార్ వై.వి ప్రసన్నలక్ష్మి, విశిష్ఠ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌కె జాన్‌మియా, పీఏసీఎస్ అధ్యక్షుడు ముత్యాలరావు పాల్గొన్నారు. కొణిజర్ల యూపీ పాఠశాలలోని ఉపాధ్యాయులకు రూ.25వేలు విలువ చేసే 10 టేబుల్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీటీసీ సభ్యుడు కరుణాకర్ హామీ ఇచ్చారు. గంపలగూడెం హైస్కూల్‌లో ఉటుకూరు సిద్దారావు పేరిట అందజేస్తున్న ప్రోత్సాహక నగదు బహుమతులను విద్యార్థులకు అందజేశారు.



రహదారికి శంకుస్థాపన చేస్తున్న స్వామిదాసు, తదితరులు

రూ.12కోట్లతో సీసీ రహదారులు

గంపలగూడెం: తిరువూరు నియోజకవర్గంలో రూ.12కోట్లు మంజూరు చేయించి ఆయా గ్రామాల్లో సీసీ రహదారులు నిర్మించినట్లు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. మంగళవారం ఉటుకూరు పంచాయతీ పరిధిలో గల రాజులపాలెంలో రూ.42లక్షలతో నిర్మిస్తున్న సీసీ రహదారులకు స్వామిదాసు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ చెరుకూరి రాజేశ్వరరావు, ఎంపీపీ కోటగిరి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు దిరిశాల వెంకటకృష్ణారావు, మండల టీడీపీ అధ్యక్షుడు రేగళ్ళ వీరారెడ్డి, ఎస్ఎస్సీ ఎడమకాలువ కమిటీ ఛైర్మన్ వై.పుల్లయ్యచౌదరి, సర్పంచ్ చావా నిర్మల, ఎంపీటీసీ సభ్యుడు నానయ్య, శ్రీనివాసరావు, పామర్తి కొండలరావు, కొత్తా రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు ట్యాబ్‌లు అందిస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరావు

విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేత

తిరువూరు: పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చి 10 పాయింట్లు సాధించిన విద్యార్థులకు ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు ఎమ్మార్సీ వద్ద మంగళవారం ట్యాబ్‌లు అందించారు. 2015-16 పదవ తరగతి పరీక్షల్లో పట్టణంలోని సిద్దార్థ, శ్రీనిధి, బాష్యం,నాగార్జున, చైతన్య స్కూల్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులు ప్రతిభ పురస్కారం సాధించారు. గతంలో ఒక్కొక్క విద్యార్థికి రూ.20వేలు నగదు పురస్కారం అందించగా ప్రస్తుతం వారికి అవసరం అయిన ట్యాబ్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రామకృష్ణ, ఆయా పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్యులు, అధికారులు



ఎక్స్‌కవేటర్‌తో కచ్చా డ్రెయిన్ నిర్మాణం

యుద్ధప్రాతిపదికన పారిశుధ్య చర్యలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

తిరువూరు: కోకిలంపాడులో మంగళవారం వివిధ శాఖల అధికారులు యుద్ధప్రాతిపదికన పారిశుధ్యం పనులు చేపట్టారు. గ్రామంలో నెలకొన్న అపరిశుభ్ర వాతావరణం, వ్యాధుల బారిన ప్రజలు తదితర అంశాలపై 'ముసురుగుతటా కంగా కోకిలంపాడు'అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి జిల్లా అధికారులతో పాటు మండలస్థాయి అధికారులు స్పందించారు. ఎమ్మీవో వీరమాచినేని వరప్రసాదు కార్యాలయంలో జాతీయపతాక ఆవిష్కరణ అనంతరం కోకిలంపాడులో పారిశుధ్యం చర్యలపై దృష్టి సారించారు. ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు, తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డిలు కోకిలంపాడు శివారు సంజీవపురం మండల పరిషత్ పాఠశాల ఆవరణలో మెడికల్ క్యాంప్ ఏర్పాటుచేశారు. రాజుగూడెం పీహెచ్‌సీ వైద్యురాలు యశస్విని శిబిరంలో వైద్యపరీక్షలు నిర్వహించి అవసరం అయిన వారికి మందులు అందించారు. గ్రామంలో రోడ్డుమార్జిన్‌లో ఉన్న పెంటకుప్పలు తొలగించడంతో పాటు రహదారికి ఇరువైపులా మురుగునీరు పారుదలకు కచ్చా డ్రెయిన్ తీయించారు. గ్రామ మాజీ సర్పంచ్ గొర్ల నర్సిరెడ్డి, గ్రామ పెద్దలు పనులు పర్యవేక్షించారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

తిరువూరు: స్థానిక మునుకుళ్ళ రోడ్డులోని యాదవ బజార్‌లో అఖిలభారత యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకల్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అఖిలభారతీయ యాదవ మహాసభ జెండా ఆవిష్కరణ అనంతరం శ్రీకృష్ణుడి పూజలు నిర్వహించారు. సాయంత్రం కోలాటనృత్యాల నడుమ ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో స్వామికి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవసంఘం నాయకులు రాచబంటి వెంకటాద్రి, వెంకటేశ్వరరావు, వాకదాని లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఉత్తమ గోపాలమిత్రగా శ్రీనివాస్

తిరువూరు: మండలంలోని ముష్టికుంట్ల సిగ్మెట్ గోపాలమిత్ర వై. శ్రీనివాసరావు ఉత్తమగోపాలమిత్రగా అవార్డు స్వీకరించారు. మంగళవారం గన్నవరంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ జి.అనిల్‌కుమార్,ఎగ్జిక్యూటివ్ అధికారి జి.ఎస్.ఆర్. ఠాగూర్ చేతుల మీదుగా శ్రీనివాసరావు ఈ అవార్డు అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్



చిన్నారుల మృతికి నివాళిగా కొవ్వొత్తుల ప్రదర్శన

తిరువూరు: ఉత్తరప్రదేశ్‌లో గోరక్‌పూర్ వైద్యశాలలో ఆక్సిజన్ అందక మృతిచెందిన 72 మంది చిన్నారులకు సోషల్‌మీడియా ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. స్థానిక జ్ఞానగౌతమ్ ట్యూషన్ సెంటర్‌లో విద్యార్థులు తొలుత చిన్నారుల మృతికి సంతాపం తెలిపి మౌనం పాటించారు. అనంతరం పట్టణంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా అధ్యక్షుడు ఎల్.గంగాధర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్ ఎం.ప్రాంప్రదీప్, యూటీఎఫ్ నాయకులు ఎ.సుందరయ్య, శోభన్‌బాబు, శీనయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.